ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 167 పేజీలు: 12 వెల: 6.50

నేపాల్ ప్రధానిగా నాలుగోసారి కెపి శర్మ ఓలి ప్రమాణం

మళ్లీ మరుగుతున్న 'కావేరి': నేడు అఖిలపక్షం

9లో

# కబ్జా భూములు ఇక స్వాధీనం



డాక్టర్ కెఎల్‌రావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామానాయుడు

## నదుల అనుసంధానానికి ఆద్యుడు కెఎల్ రావు

### 120వ జయంతి సభలో మంత్రి నిమ్మల

**విజయవాడ, జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానం ద్వారా దేశాన్ని సశ్యశ్యామలం చేయ వచ్చని చెప్పిన మహానీయుడు డాక్టర్ కెఎల్‌రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శ్లాఘించారు. ఆయన మన తెలుగువారు కావడం గర్వకారణ మన్నారు. విజయవాడలో కెఎల్‌రావు 120వ జయంతిని జలవనరులశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి నిమ్మల రామానాయుడు పూలదండను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల మాట్లాడుతూ కెఎల్‌రావు స్ఫూర్తితో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్ట లన్నింటిని వేగవంతంగా పూర్తి చేస్తామ న్నారు. ఉమ్మడి ఎపికి మంచినీరు, సాగు >>2



సోమవారం భూములు,సహజవనరుల దోపిడిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సిఎం చంద్రబాబు

## ఆ స్థలాలను సొంతదారులకు ఇప్పిస్తాం

### భూములు, సహజవనరుల దోపిడిపై శ్వేతపత్రం విడుదలచేసిన సిఎం చంద్రబాబు

### భూమిహక్కు సర్వేను రద్దుచేశాం

### గుజరాత్ తరహాలో లాండ్ గ్రాబింగ్ చట్టం తెస్తాం: ముఖ్యమంత్రి

**విజయవాడ, జులై15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని దోపిడి చేసిన పెత్తందారుల పనిపడతా మని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.గత ఐదేళ్లలో అవకాశం ఉన్నంతవరకు సహజ వనరులను దోచుకుని తిన్నారన్నారు. చెరువులు, స్మశానాలు ఏవీ వదిలిపెట్టలేదన్నారు.రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టమన్నారు. మేము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రం దుస్థితి ఎలా ఉందో తెలియడానికే శ్వేత పత్రాలను విడు దల చేస్తున్నామన్నారు.జరిగిన అంశాలను జనంలోకి తీసుకుని వెళ్తున్నాం,వారి అభిప్రాయా లను పరిగణనలోకి తీసుకుని దొంగలపైన, అక్ర మార్కులపైన చర్యలుంటాయన్నారు.ఏ ఒక్కరిని వదిలిపెట్టమన్నారు.తప్పు చేసిన వారిపై కఠిన చర్యలుటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.అడవులను కూడా గత ప్రభుత్వం ధ్వంసం చేసిందని అన్నారు. భూముల పరిరక్షణ కోసం గుజరాత్ గ్రాబింగ్ చట్టం-2020 తరహా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను అమలులోకి తీసుకుని వస్తా మన్నారు.
గత ప్రభుత్వంలో సహజవనరుల దోపిడీపై సచివాలయంలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. గనులు, ఇసుక, కొండలు, ఇతర అంశాల్లో గత అయిదేళ్లలో చోటుచేసుకున్న పరిస్థితులను ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.గత ప్రభుత్వంలో జరిగిన వినాశనం గురించి చెప్పాలంటే ఉద్వేగం ఆగడం లేదన్నారు. భూములు, ఖనిజాలు, అటవీ సంపదను దోచేశారని విమర్శించారు. 'కొత్త విధానం ఏర్పాటు చేసుకొని మరీ దోపిడీ చేశారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరులో భూకబ్జాలకు పాల్పడ్డారు. ఇళ్ల నిర్మాణం పేరుతో దందాచేశారు. 23 పార్టీ >>2

## కోడి కత్తి కేసు: శ్రీనివాసరావు బెయిలు రద్దుకు సుప్రీం తిరస్కృతి

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో నిందితుడు శ్రీనివాసరావు బెయిల్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఎపి హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులపై జోక్యానికి అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదు. 2019 ఎన్నిక లకు ముందు విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై శ్రీనివాసరావు కోడికత్తితో దాడి చేశాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్‌ఐఎ నిందితుడిని అరెస్ట్ చేసింది. సుమారు ఐదేళ్లు జైల్లో ఉన్న శ్రీనివాసరావుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని రద్దు చేయా లంటూ ఎన్‌ఐఎ సుప్రీంకోర్టు ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మా సనం బెయిల్ రద్దుకు నిరాకరించింది.

## ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీం విచారణ

### ఆగస్టు 2కు వాయిదా

**విజయవాడ, జూన్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదిక లపై అనుమానాలున్నాయని పేర్కొంది. వాస్తవాలు దాఖలు చేయలేదంటూ మీడియా లోనూ కథనాలు వచ్చాయని గుర్తుచేసింది. నివేదికలన్నీ పున:పరిశీలించి ఆధారాలతో వివరాలు సేకరిస్తామని తెలిపింది. పూర్తి వివరాలను కోర్టు ముందుంచుతామని ప్రభుత్వం తరపు న్యాయవాదులు చెప్పారు. మరోవైపు పూర్తిస్థాయి నివేదిక సమర్పణకు తమకూ సమయం కావాలని కేంద్రం కోరింది. 6వారాల సమయం కావాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ తెలిపింది. >>2

## ప్రధాని మోడీతో హేమంత్‌సోరెన్ భేటీ

**న్యూఢిల్లీ, జులై 15:** జైలు నుంచి విడుదయ్యాక జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోమవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని తొలిసారి కలిశారు. సిఎం పదవి చేపట్టాక ప్రధానితో జరిగిన తొలి సమావేశం ఇది. ఈ యేడాది చివర్లో జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా మోడీని కలవడం చర్చనీ యాంశం అయింది. అయితే మోడీతో సమా వేశానికి సంబంధించిన ఫొటోలను సోరెన్ ఎక్స్‌లో షేర్ చేస్తూ మర్యాదపూర్వక భేటీ అని తెలిపారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీని కూడా సోరెన్ కలిశారు. భూ కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరో పణలతో సోరెన్‌ను ఇడి అరెస్ట్ చేయగా జూన్ 29న జార్ఖండ్ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అరెస్ట్ అయినప్పటి నుంచి ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం సోరెన్ పలు న్యాయ స్థానాలను ఆశ్రయించారు. >>2

## కూటమి ఘనవిజయంలో జనసేన గెలుపే వెన్నెముక

- ప్రజలిచ్చిన విజయాన్ని దుర్వినియోగం చేయొద్దు
- అధికారిక కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులను దూరంగా ఉంచండి
- వారంలో ఒక రోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించాలి
- జనసేన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సత్కారంలో అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్

**అమరావతి, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ రాజకీయ చరిత్రలో 'జనసేన'సాధించిన విజయం, రాజకీయ నిపుణులకు, రాజనీతి శాస్త్ర విభాగంలో ఒక కేస్ స్టడీ అయ్యిందని జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అన్నారు. జాతీయస్థాయిలో తాను ఎక్కడికి వెళ్లినా నన్ను అమితితంగా గౌరవించటానికి జనసేన విజయం ఎంతోదోహదపడిందని అన్నారు. ఇటీవల ముఖేష్ అంబానీ కుమారుడి వివాహానికి వెళ్లిన సమయంలోనూ అక్కడి అతిథులు జనసేన 100 శాతం స్ట్రయిక్ రేట్ విజయాన్ని ప్రస్తావిస్తూ ఇది ఎలా సాధ్యమని అడగటం గొప్పగా అన్పించిందని పవన్ పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ విజయం ఓ గురుతర బాధ్యత అని మరువవద్దని పేర్కొన్నారు. సోమవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ తరపున ఎన్నికయిన లోక్‌సభ సభ్యులకు, శాసన సభ, శాసన మండలి సభ్యులకు పార్టీ అధ్యక్షుడు పవన్ ఆత్మీయ సత్కారం చేశారు.



సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సిఎం పవన్‌ను సత్కరించిన పార్టీ ప్రజాప్రతినిధులు

ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ మాట్లా డారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం జనసేన పార్టీ సీట్లను పరిమితం చేసుకుని ఎన్నికల బరిలో దిగిన పుడు చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారని అన్నారు. మనంతీసుకున్న 21సీట్లు 175లో తక్కువే కావచ్చుని, కానీకూటమి 164 చోట్ల విజయ దుందుభి మోగించటంలో ఆ 21 సీట్లే వెన్నెముక అయ్యాయని అన్నారు. క్షేత్ర >>2

## రాష్ట్ర ఆర్థిక శక్తిని మరింతగా పెంచాలి

### గత ప్రభుత్వ విధానాలతో ఐదేళ్లు నరకం

### విధ్వంసకర పాలన ఓ పీడకల: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టంగా చేసుకోవడం తక్షణ బాధ్యతగా పరిశ్రమిద్దామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు అధికారం చేపట్టిన దగ్గర నుంచి వివిధ అభివృద్ధి పనులపై దాదాపు ప్రతి రోజు సంబంధిత అధికార యంత్రాంగంతో సమీక్షిస్తున్నారు.మూడు నుంచి నాలుగుశాఖలపై ఆయన కీలకంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.ఒక్కో సమీక్షా సమావేశాన్ని ఆయన సుమారు గంటపాటు నిర్వహిస్తున్నారు యుందు ఆయా శాఖల పని తీరు తెలుసుకుని,ఆ తరువాత తాను మార్గదర్శనం చేస్తున్నారు.మొత్తం ఏడు శాఖలపై ఆయన శ్వేత పత్రాలు విడుదల చేస్తానని ప్రకటించారు. పోలవరం, అమరావతి, ఇంధనశాఖలపై ఆయన శ్వేతపత్రాలు ప్రకటిం చారు. మరో నాలుగు శ్వేత పత్రాలు ప్రకటించాల్సి ఉంది. అందుకే ఆయన రెవెన్యూ, ఆర్థిక శాఖ,ఆబ్కారీ,భూహక్కుల చట్టం,ఇతరంశాలపై సమీక్షలు కొనసాగిస్తున్నారు.రహదారి వ్యవస్థపై దృష్టి పెట్టారు.సోమవారం ఆయన గత ప్రభుత్వహయంలో జరిగిన భూదందాలు, ఇతర అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వ విధానాలను తప్పుపడుతున్నారు. ప్రజలు గత ప్రభుత్వ విధానాలతో అయిదేళ్ల పాటు నరకం అనుభ వించారు. అనేక ఇబ్బందులు పడ్డారు. దాదాపు విధ్వంసకర పాలన గత ప్రభుత్వం సాగించింది, మనం చేపట్టిన అభివృద్ధిని ఉద్దేశపూర్వకంగా రాక్షసత్వంతో నిర్వీర్యం చేసారు.ప్రజారాజధాని అమరావతిని శిధిలం చేసేందుకు ప్రయత్నించారు. పోలవరాన్ని ఒక్క అడుగుకు మందుకు నడపలేదు. ప్రాజెక్ట్ నిర్మాణంపై ఒక అనిశ్చితితో కూడిన వాతా వరణం సృష్టించారు.వాళ్ళ చేతగాని తనాన్ని మన ప్రభుత్వంపై వేసి తప్పించుకోవాలని ప్రయత్నిం చారు. ఇప్పుడు మనం రాజధానిని నిర్మించుకో వాలి. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాల న్నారు. అన్నింటికన్న ముఖ్యం విధ్వంసమై రాష్ట్రాన్ని మళ్లీ దారిలో పెట్టాలి. ప్రజలు మనల్ని నమ్మి మంచి ఎమ్మెల్యేలను ఎనుకున్నారు.వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నారు.యువతకు ఉద్యోగాలు రావాలన్నారు. బడుగులకు న్యాయం చేయాలన్నా పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా >>2

## ఉద్యోగుల నగదురహిత వైద్యానికి రూ. 5లక్షల సీలింగ్‌కు అడ్డంకులెందుకు?

### ఇహెచ్‌ఎఫ్‌లో ప్రముఖ ఆస్పత్రులు చేర్చండి!

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు 7వేలమందివరకు శాశ్వత ఉద్యోగులు వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు. రోజువారీగా 1.30లక్షల మంది వరకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికర సేవలందిస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో ఉద్యోగులు ఏదేని అనారోగ్యం బారిన పడితే నగదు రహిత వైద్యసేవలందడం గగనంగా మారిందని ఉద్యోగ సంఘాలనేతలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే వయసుమీరిన ఉద్యోగులు, పలురకాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు చిన్నచిన్న జబ్బులు బారిన పడితే వారికి తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వైద్యం అందుతుంది. ఆపై ఏదేని తీవ్రమైన వ్యాధుల బారినపడితే ఈ ఆస్పత్రుల్లో మెరుగైన నాణ్యమైన వైద్యం అందకపోగా తెలుగురాష్ట్రాల్లోని కార్పొరేటర్ ఆస్పత్రులు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని కార్పొరేట్ ప్రముఖ ఆస్పత్రుల్లో వైద్యం చేయించు కోవాలంటే ఉద్యోగులు సొంత డబ్బులు వెచ్చించు కోవాల్సిన పరిస్థితి వస్తోందని చెబుతున్నారు. పైగా ప్రస్తుతం టిటిడిలో నగదు రహిత వైద్యసేవలకోసం 3లక్షల రూపాయలు మాత్రమే పరిమితం ఉన్న సీలింగ్‌ను 5లక్షల రూపాయల వరకు పెంచాలని ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ఇహెచ్‌ఎఫ్‌లో ఉన్న ఆస్పత్రుల సంఖ్యను పెంచాలని, నగదు రహిత వైద్యసేవలకు తిరుపతిలోని అమర ఆస్పత్రి, అంకుర, డిబిఆర్, మదర్ ఆస్పత్రి, సంకల్ప, రష్, కెఆర్ ,రమాదేవి తదితక ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లోకి అందుబాటు లోకితీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతేగాక స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలనుండి మినహాయించి గతంలోలాగా ఉచిత వైద్యసేవంలదించాలని విజ్ఞప్తిచేస్తున్నారు. ఇప్పటికే టిటిడి నూతన ఇఒగా వచ్చి ,తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో పట్టుసాధించుకుంటున్న శ్యామలరావు ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిపెటా లని ఇటీవల ఉద్యోగుల సంఘాలనాయకులు కలసి విజ్ఞప్తిచేశారు. శాశ్వత ఉద్యోగులతోబాటు మరో 12వేలమంది వరకు ఔట్‌సోర్సింగ్,సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వైద్యసేవలను స్విమ్స్,బర్డ్‌లో నగదు రహితంగా అందించాలని కూడా తెరపైకి తీసుకువస్తున్నారు.
లక్షలమంది భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకిత భావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం లేదని ఆవేదన వెలిబుచు న్నారు. సుమారు 10వేలమంది వరకు శాశ్వత ఉద్యోగులు ఎవరైనా అనారోగ్యంబారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా గుర్తించారన్నారు.

## క్వారీలో ఘోర ప్రమాదం

### ముగ్గురు కార్మికుల మృతి

**కంచికచర్ల, జులై 15, ప్రభాతవార్త:** కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని దొనబండ కొండల్లోని క్రషర్ క్వారీలో సోమవారం ఉదయం పెను ప్రమాదం సంభవించింది. దోనబండ కొండపై క్వారీలో బండరాళ్లకు డ్రిల్లింగ్ చేస్తుండగా పెద్ద మొత్తంలో బండరాళ్లు జారీ పడటంతో, ముగ్గురు క్వారీ కార్మికులు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. ప్రోయిక్లైన్లు, పెద్ద పెద్ద మిషన్ల సహాయంతో బండరాళ్లను తొలగించి మృతదేహాలను వెలికి తీసే పనిలో క్వారీ యాజమాన్యం పోలీసులు అధికారులు నిమగ్నమయ్యారు. పొట్ట చేత పట్టుకొని వేరే రాష్ట్రాల నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన కార్మికుల బతుకులు కొండల్లోని క్వారీ బండ రాళ్లకింద ఛిద్రమయ్యాయి. అత్యంత విషాదకర ఈ దుర్ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో దొనబండ పవన్ క్రషర్‌కి చెందిన క్వారీలో బ్లాస్టింగ్ పూర్తయింది. బ్లాస్టింగ్ అనంతరం ఏర్పడిన పెద్ద బండల స్లాబులను చిన్నవిగా బ్లాస్ట్ చేసేందుకు సోమవారం క్వారీకి చేరుకున్న నలుగురు కార్మికుల హోల్స్ పెడుతున్నారు. జి కొండూరు >>2

## గురుకులంలో గుబులు



నాయుడుపేట గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

### అర్ధరాత్రి విద్యార్థుల ఆర్తనాదాలు

### కలుషిత ఆహారంతో 136 మంది పిల్లలకు అస్వస్థత


### ఐదుగురి పరిస్థితి విషమం; అధికారులు, డాక్టర్ల నిర్లక్ష్యం

### గురుకుల ప్రిన్సిపాల్, వార్డెన్‌పై కలెక్టర్ వేటు

**నాయుడుపేట, జులై 15 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలోని గురుకులాలు తరచూ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. నిత్యం ఏదో ఒక సమస్యతో నాయుడుపేటలోని బాలుర గురుకులం వార్తల్లోకెక్కు తోంది. వివరాల్లోకి వెళితే.. నాయుడుపేట పట్టణం ఎల్ఎసాగరంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం అర్ధరాత్రి పలువురు విద్యా ర్థులు అస్వస్థతకు గురై అరుపులు కేకలతో అలమటించిన ఘటన సంచలనం రేకెత్తించింది. ఆదివారం రాత్రి 90 మందికిపైగా అస్వస్థతకు గురికాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 136కి చేరుకుంది. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా మారింది. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి హుటాహుటిన నాయుడుపేట ప్రభుత్వాసు పత్రికి చేరుకుని విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**కలుషిత ఆహారమే కారణం**

నాయుడుపేటలోని గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శనివారం రాత్రి తయారు చేసిన పూరీలను ఆదివారం ఉదయం పెట్టడమే కాకుండా, మధ్యాహ్నం వండిన చికెన్ కర్రీ రాత్రి కూడా పెట్టారని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సైతం వాపోయారు. దీంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్‌అయి రాత్రినుంచి వాంతులు, విరేచనాలు అయ్యా యని తెలిపారు. కొంతమంది విద్యార్థులు మధ్యాహ్నం నుంచి అస్వస్థతకు గురవుతున్నా గురుకులం ప్రిన్సిపాల్ దాదాపీర్‌తో పాటు వార్డెన్ విజయభాస్కర్ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయకుండా గోప్యంగా ఉంచారు. కానీ, విద్యా ర్థుల పరిస్థితివిషమంగా మారడంతో చేసేది లేక నాయుడుపేట లోని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులకు సమాచారం అందించి గురుకులంలోనే >>2



సోమవారం సిఎం చంద్రబాబుతో పారిశ్రామికవేత్త జిందాల్ భేటీ అయిన దృశ్యం

# సిఎం చంద్రబాబుతో జిందాల్ భేటీ

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం నారా చంద్రబాబు నాయుడితో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పారిశ్రామిక రంగ విస్తరణకు ముందుకు వచ్చేందుకు ఆసక్తి చూపే సంస్థలకు ప్రభుత్వం సహకరిస్తుందని జిందాల్‌తో సిఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడులకు రాష్ట్రంలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఆ దిశగా ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని వివరించారు. సజ్జన్‌కు అనుసరణగా పలువురు వివిధరంగాలకు చెందిన ప్రముఖులు సిఎం చంద్రబాబును కలుసు కున్నారు.

**నేడు ఢిల్లీకి చంద్రబాబు!**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం ఢిల్లీ వెళ్తున్నారు. ఆయన ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి, రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై కీలకంగా చర్చించే అవకాశం ఉందంటున్నారు. ఇటీవలే ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు రాష్ట్ర సమస్యలపై ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్‌షాను కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. తాజాగా ఇవే అంశాలపై సీఎం చంద్రబాబు అమిత్‌షాతో చర్చించే వీలుంది.


# ఆద్యుడు కెఎల్ రావు

>> నీరు అందించిన వ్యక్తి కెఎల్‌రావు అన్నారు. నాగార్జునసాగర్ వంటి అతిపెద్ద ప్రాజెక్ట్‌ను రాతితో కట్టారన్నారు. కెఎల్‌రావు ఆలోచనతో పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. పోలవరాన్ని వైఎస్సార్సీ నాయకులు నాశనం చేసారన్నారు. కేవలం గత ప్రభుత్వ అలసత్వం కారణంగానే డయాఫ్రంవాల్ నాశనం అయిందన్నారు. జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఐదేళ్ళలో పూర్తి చేస్తామని చెప్పిందన్నారు. తీరా చూస్తే 20 ఏళ్ల వెనక్కునెట్టిందన్నారు. పోలవరంపై ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు శ్వేత పత్రం విడుదల చేసారన్నారు. విదేశీ నిపుణలు అక్కడ పరిశీలించారన్నారు. వారు ప్రాథమిక నివేదికను కేంద్ర జలశక్తి సంఘానికి పంపారన్నారు. విదేశీ నిపుణలు సైతం కొత్తగా ఢయాఫ్రమ్‌వాల్ నిర్మించడం మంచిదంటున్నారన్నారు. ప్రాజెక్టుపై సమగ్ర నివేదికను అనుసరించి తదుపరి నిర్మాణాలు జరుగుతాయన్నారు. కెఎల్‌రావు జయంతిని తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారికంగా నిర్వహించిందన్నారు. ఆయన జయంతి ఇక మీదట అధికారికంగా జరుగుతుందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కెఎల్‌రావు ఉమ్మడి కృష్ణాజిల్లా ముద్దుబిడ్డ అన్నారు. ఆయన విజయవాడ నియోజకవర్గం ఎంపీగా, కేంద్రమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా ఇరిగేషన్ రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.

# కబ్జా భూములు ఇక స్వాధీనం

>> కార్యాలయాల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారు. వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలకు అసైన్డ్ భూములు అప్పగించారు. ల్యాండ్ టైటలింగ్ చట్టం పేరుతో భూ దోపిడీకి కుట్రపన్నారు." అని చంద్రబాబు మండిపడ్డారు. విశాఖలోని రామానాయుడు స్టూడియో భూములు కొట్టేసేందుకు విఫలయత్నం చేశారు. వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ ల్యాండ్స్‌ను కూడా కొట్టేశారు. దస్పల్లా భూములను కాజేసి ఇళ్లు కట్టారు. మాజీ ఎంపీ ఎంవీవీ అనేక భూ అక్రమాలకు పాల్పడ్డారు. ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. ఒంగోలు భూ కబ్జాలపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాం. తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను కొట్టేశారు. తిరుపతి జిల్లాలో భూ అక్రమాలకు లెక్కేలేదు. 22-ఏ పెట్టి భూ అక్రమాలు చేశారు. చిత్తూరులో 782 ఎకరాలు కాజేసేందుకు ప్రయత్నించారు. పుంగనూరులో 982 ఎకరాలను పట్టా చేయించుకున్నారు. పేదవారి అసైన్డ్ భూములను లాక్కున్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైఎస్సార్సీ నేతలే నిర్ణయించేవారు. ముందే స్థలం కొనేవారు. అనేక రెట్ల పరిహారం కొట్టేసేవారు. గ్రామాల్లో ఉండే ఖాళీ భూములను ఆక్రమించారు. నివాసయోగ్యం కాని ఆ భూములను ఇళ్లకు కేటాయించారు. అక్రమంగా భవనాలు కట్టేశారు. ప్రశ్నించే వారిపై దాడులు చేశారు. 13,800 ఎకరాలను వైఎస్సార్సీ ప్రభుత్వం ఆ పార్టీ నేతలకు ధారదత్తం చేసింది. వైఎస్సార్సీ నేతలు తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. అని చంద్రబాబు ఆరోపించారు. "భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో జగన్ చిత్రం ముద్రించుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం మేరకు ప్రైవేటు వ్యక్తులను నియమించవచ్చు. ఎంతో అహంభావంతో ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చారు. ఆ చట్టం దురుద్దేశాలను ప్రజలు గ్రహించారు. ఒకసారి భూములను చెక్ చేసుకోవాలని ప్రజలను కోరుతున్నా. భవిష్యత్‌లో భూ కబ్జా చేయాలంటే భయపడేలా చేస్తాం. భూములు, ఆస్తులు కబ్జాకు గురైతే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. గుజరాత్‌లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని ఇక్కడా తీసుకొస్తాం. తాము భూమి యజమానులమని కబ్జాదారులే నిరూపించుకోవాలి." అని చంద్రబాబు అన్నారు. మైనింగ్ క్వారీ లీజుల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారు. బెదిరింపులు, భారీ జరిమానాలతో అనేక గనులు కొల్లగొట్టారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ నిబంధనలకు తూట్లు పొడిచారు. నిబంధనలు ఉల్లంఘించి గనులు తవ్వేశారు. అధికారులను డిప్యుటేషన్ పై తెచ్చుకొని అక్రమాలకు పాల్పడ్డారు. ఇసుక తవ్వకాల్లో ప్రైవేట్ ఏజెన్సీలను తెచ్చారు. అక్రమంగా భారీ యంత్రాలు వాడారు. తవ్వకాల కోసం నదులు, కాలువలపై రోడ్లు వేశారు. ఇసుక దందాను ప్రశ్నించే వారిపై అట్రాసిటీ కేసులు పెట్టారు. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో భారీ ఇసుక దందాలు జరిగాయి. వైఎస్సార్సీ నేతలకు కప్పం కట్టలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నాలు. ఇసుక దందాలో రూ.9750 కోట్లు కొట్టేశారు. కుప్పంలోనూ వదల్లేదు ఏ ప్రభుత్వంలోనైనా అటవీ, గనులశాఖను సాధారణంగా ఒక వ్యక్తికి ఇవ్వరు. కానీ, వైఎస్సార్సీ హయాంలో మాత్రం ఆరెండు శాఖలను ఒకే వ్యక్తికి అప్పగించారు. తూర్పుగోదావరి జిల్లాలో లేటరైట్ గనులను బలవంతంగా లాక్కున్నారు. ప్రకాశం జిల్లాలో 250 క్వారీలపై దాడులుచేశారు. కుప్పం నియోజకవర్గంలోనే అక్రమంగా గనులుతవ్వేశారు. దౌర్జన్యం, బెదిరింపులు, జరిమానాల పేరుతో గనులను దోపిడీ చేశారు. ఆఖరికి ద్రవిడ యూనివర్సిటీలో అక్రమంగా మైనింగ్ చేశారు.

చిత్తూరు జిల్లాలో టార్గెటెడ్ ఇన్‌స్పెక్షన్ల పేరుతో వేధించారు. గనుల కేటాయింపులో పారదర్శకత తీసుకువస్తామని చంద్రబాబుఅన్నారు. గనుల బాధితులు ముందుకు రావాలి. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. అమరావతి రోడ్డుపై ఉన్న మట్టిని తవ్వుకొని పోయారు. ఎర్రచందనం దొంగ రవాణా కోసం అక్రమాలకు పాల్పడ్డారు. ఎర్రచందనాన్ని అక్రమంగా చైనాకు పంపారు. ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని తగ్గించారు. స్మగ్లర్లను ప్రోత్సహించారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టారు. రుషికొండ కట్టడాలు, ప్రజధనాన్ని, దుర్వినియోగం చేయడమే. భీమిలి ఎర్రమట్టి దిబ్బల్ని పూర్తిగా మింగేశారు. ప్రభుత్వ ప్రైవేటు భూముల పరిరక్షణకు ప్రజలంగా కలిసి రావాలి. భూగర్భ ఖనిజ సంపద సమాజహితానికి వినియోగించాలి. అడవులను మింగేసిన అనకొండలను శిక్షిస్తాం అని చంద్రబాబు అన్నారు. విశాఖ రుషికొండ ప్రస్తుత స్థితి తనకు తీవ్ర బాధను కలిగిస్తుందన్నారు. ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ చేయాలనుకున్నా, చివరికి దారుణంగా మార్చేసారు. ఇక్కడ ప్యాలెస్‌లు రూ.500కోట్లుపైగా ఖర్చు పెట్టి కట్టారు, వాటిని ఏం చేయాలో పాలుపోనీ పరిస్థితి అన్నారు. రాష్ట్రంలో ఏఒక్కరి భూమి ఎక్కడిపోదు, ఎవ్వరు అక్రమించుకోలేరు. గత ప్రభుత్వంలో భూములు కోల్పోయిన వారంతా ధైర్యంగా ఉండాలన్నారు. వారు తమను జరిగిన అన్యాయం ఫిర్యాదు చేస్తే భూములు తిరిగి ఇప్పిస్తామన్నారు. నన్ను ఎవ్వరు బెదిరించలేరన్నారు. తాను ఎవ్వరికి భయపడనన్నారు. రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన హేమంత్ సోరెన్

# హేమంత్‌సోరెన్ భేటీ

>> ఎన్నికల వేళ ప్రచార నిమిత్తం బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరినప్పటికీ ఉపశమనం లభించలేదు. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన జార్ఖండ్ హైకోర్టు జూన్ 13న తీర్పు రిజర్వ్ చేసింది. జూన్ 29న బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ రొంగొన్ ముఖోపాధ్యాయ తీర్పు ఇచ్చారు. రూ.50వేల చొప్పున రెండుపూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆధారాలను పరిశీలిస్తే ఆయన ఏనేరానికి పాల్పడలేదు. బెయిల్‌పై ఉన్నప్పుడు నేరంచేసే అవకాశాలు కూడా లేవు. అందుకే ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నాం అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. జైలు నుంచి విడుదలైన పక్షం రోజుల్లోనే ఆయన ప్రధాని మోడీని కలవడం చర్చలకు దారి తీసింది. జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్‌కి రెండు నెలల ముందే అక్టోబర్‌లో జరిగే అవకాశం ఉంది. హర్యానా, మహారాష్ట్రకు అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నవీకరణ, సవరణ ప్రక్రియ ఒకే షెడ్యూల్‌లో కొనసాగుతుండగా, జార్ఖండ్‌లో కూడా అదే షెడ్యూల్‌ను అనుసరిస్తున్నారు.

# మరింతగా పెంచాలి

>> విభాగం అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. క్యాంటీన్ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవన నిర్మాణ పనులకు మున్సిపల్ ఇంజినీర్లు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి కమిషనర్లు అంచనాలు సిద్ధం చేయాలి. ఇప్పటికీ భవన నిర్మాణాలు జరగని క్యాంటీన్లకు కొత్తగా పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిషనర్లు స్థలాలను ఎంపికచేయాలి. కాంటీన్ భవన నిర్మాణ పనులు, కొత్త పరికరాలు, సాఫ్ట్‌వేర్ సమీకరణ, ఇతర మౌలిక సదుపాయాలకు ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలి. మిగిలిన క్యాంటీన్ భవనాల నిర్మాణ పనుల కోసం టెండర్లు పిలిచి గుత్తేదారు సంస్థలతో అగ్రిమెంట్ చేయాలి. త్వరలో 100 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో కార్యచరణ జరుగుతుందన్నారు. రాష్ట్రానికి అన్ని రంగాల్లోను పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా పలు పరిశ్రమల సమాచారం, మన పోరుగు రాష్ట్రాల్లో పెట్టుబడులను ఆకర్షించడానికి అనుసరిస్తున్న విధానాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమాచారాన్ని విధిగా తనకు తెలియజేయాలన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్న విదేశీ విద్యాసంస్థలు, కార్పొరేట్, బిజినెస్ రంగాల్లో పరిణామలన్నింటినీ తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ముంబై, ఢిల్లీ కేంద్రంగా వెలువడే ఆర్థిక, వ్యాపార, పెట్టుబడుల వ్యవహారాల వార్తలను రిపోర్ట్ చేసే జాతీయస్థాయి వార్తాపత్రికలను రోజూ ఉదయం తన డ్యాష్‌బోర్డులో పెట్టాలని నిర్దేశించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను చంద్రబాబు సిద్ధం చేస్తున్న క్రమంలో ప్రతి అంశాన్ని కీలకంగా తీసుకుంటున్నారు. ఈ లక్ష్యాల సాధన కోసం సభను సజావుగా నడిపించుకోవాలన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. అందు కోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నామన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 306641
2nd Prize Rs.7000/- 78685
3rd Prize Rs.3500/-
19471 21035 22430 35017 39698
56491 63995 87574 94250 97162
4th Prize Rs.200/-
0060 1273 2012 2325 3381
3936 4364 4870 7516 8351
5th Prize Rs.100/-
1887 3288 3656 4190 5249
5319 6643 7198 8799 9255
6th Prize Rs.50/-
0105 1305 2608 4647 6594 8248
0239 1311 2628 4727 6666 8282
0243 1369 2798 4756 6729 8338
0310 1456 2970 4761 6746 8448
0344 1595 3077 4968 6780 8472
0412 1749 3250 5064 7146 8742
0498 1792 3317 5144 7270 8766
0621 1863 3814 5414 7337 8883
0654 1929 4047 5625 7369 9429
0687 1946 4147 5643 7378 9484
0839 2025 4263 5761 7568 9796
0841 2118 4293 5837 7613 9831
0962 2193 4302 5949 7709 9865
0968 2337 4319 5968 7719 9932
1000 2340 4379 6039 7735 9961
1040 2357 4389 6142 7882
1103 2510 4404 6466 8083

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 407652
2nd Prize Rs.7000/- 43852
3rd Prize Rs.3500/-
01839 02545 26584 34851 35078
39267 46606 56450 76673 98013
4th Prize Rs.200/-
0834 1784 2137 2471 6651
7579 8076 8837 9589 9825
5th Prize Rs.100/-
1580 2996 6601 6649 6656
6812 6830 7016 9604 9890
6th Prize Rs.50/-
0136 2738 3686 5440 6412 8801
0230 2751 3698 5461 6560 8986
0379 2765 3706 5562 6596 9055
0388 2872 3999 5583 6686 9195
0855 2925 4019 5592 6733 9205
0897 2954 4260 5726 7059 9213
1677 2997 4280 5730 7424 9310
2018 3029 4376 5753 7677 9311
2239 3030 4378 5802 7765 9322
2264 3038 4634 5911 7848 9398
2301 3338 4904 5936 8014 9415
2395 3346 4946 5990 8069 9519
2421 3439 5012 6113 8247 9753
2438 3443 5072 6180 8305 9841
2474 3485 5343 6201 8336 9871
2476 3620 5388 6274 8478
2685 3633 5412 6353 8717

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 128613
2nd Prize Rs.7000/- 34877
3rd Prize Rs.3500/-
01539 15139 17892 18182 31202
32513 38526 79600 94024 95490
4th Prize Rs.200/-
0847 0972 2894 4081 5974
6213 7456 7606 7759 9009
5th Prize Rs.100/-
0290 2017 2344 3554 4916
6131 6167 6690 7207 8700
6th Prize Rs.50/-
0019 2149 3882 5037 7064 8649
0214 2232 3921 5197 7071 8903
0352 2404 4036 5492 7126 8928
0546 2418 4132 5666 7173 8944
0576 2430 4155 5765 7306 8996
0680 2518 4247 5807 7374 9086
0848 2551 4251 5875 7435 9278
0870 2755 4270 5958 7447 9293
0879 2837 4309 5968 7469 9340
0938 3102 4351 6035 7542 9395
0997 3204 4438 6223 7802 9625
1184 3214 4476 6235 7864 9778
1371 3256 4488 6348 7881 9890
1817 3413 4775 6478 8241 9955
1839 3563 4789 6528 8269 9965
1924 3786 4962 6542 8365
1978 3832 4969 6941 8452

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 916975
2nd Prize Rs.7000/- 81561
3rd Prize Rs.3500/-
04856 09735 57470 70202 83392
88404 90183 92837 96198 99979
4th Prize Rs.200/-
1004 1294 1439 3366 3919
5687 6106 9340 9584 9927
5th Prize Rs.100/-
0074 0144 0220 0901 0935
1594 3821 3976 5244 8636
6th Prize Rs.50/-
0008 2476 4189 5239 7291 8785
0285 2520 4266 5283 7433 8831
0560 2792 4268 5286 7496 8871
0678 2800 4359 5366 7826 8875
0728 2824 4377 5437 7842 8903
0760 2861 4505 5456 7861 8921
0812 3079 4609 5469 7961 8989
0921 3138 4643 6126 7980 9091
0929 3181 4684 6203 7989 9492
1029 3236 4709 6271 8002 9515
1456 3426 4783 6399 8117 9525
1616 3431 4995 6400 8129 9672
1866 3632 5001 6401 8146 9683
2128 3667 5005 6443 8340 9736
2190 3724 5027 6531 8452 9767
2272 4020 5089 6546 8458
2346 4127 5118 6727 8521

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:15/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- NC 164139
2nd Prize Rs.1000000/- 788357
3rd Prize Rs.7000/- 64130
4th Prize Rs.3500/-
00876 04081 33512 36674 46573
58167 62041 66716 81756 90048
5th Prize Rs.200/-
0494 3596 3897 4195 4226
5279 5480 5733 7594 9953
6th Prize Rs.100/-
0381 0739 1000 2517 4004
4672 5247 5557 8166 8344
7th Prize Rs.50/-
018 031 228 286 388
505 611 742 832 962
8st Prize Rs.100000/- 164139
9st Prize Rs. 50000/- 64139
10st Prize Rs. 30000/- 4139
11st Prize Rs. 1000/- 139
12st Prize Rs. 100/- 39
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- FH 745596
2nd Prize Rs.1000000/- 955745
3rd Prize Rs.7000/- 39906
4th Prize Rs.3500/-
02626 09754 14829 32266 36632
59350 69275 73191 83928 98229
5th Prize Rs.200/-
1264 1904 4787 5662 5678
6404 7360 7470 8579 9135
6th Prize Rs.100/-
0260 1212 2079 3489 3829
6644 7207 7678 8544 9842
7th Prize Rs.50/-
060 132 234 349 513
552 603 613 853 890
8st Prize Rs.100000/- 745596
9st Prize Rs. 50000/- 45596
10st Prize Rs. 30000/- 5596
11st Prize Rs. 1000/- 596
12st Prize Rs. 100/- 96
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 872744
2nd Prize Rs.7000/- 65675
3rd Prize Rs.3500/-
10360 36259 39898 55005 59669
76250 79956 88303 90882 95891
4th Prize Rs.200/-
1409 2611 3135 4844 5605
6890 7000 8241 9156 9640
5th Prize Rs.100/-
0525 1486 1589 2635 3283
4501 7092 7300 8009 8207
6th Prize Rs.50/-
0125 2475 4387 5976 7414 9073
0135 2513 4390 6019 7590 9082
0423 2810 4572 6150 7639 9273
0649 2831 4600 6193 7641 9280
1045 2986 4602 6265 7732 9317
1237 3023 4787 6295 7836 9328
1255 3144 4934 6518 7950 9493
1295 3151 5016 6791 8158 9497
1571 3294 5050 6835 8233 9560
1580 3351 5184 6850 8279 9703
1637 3389 5284 6872 8484 9902
1777 3551 5333 6963 8635 9903
1815 3675 5476 7053 8655 9938
2030 3747 5567 7083 8746 9989
2129 3899 5715 7250 8751 9998
2434 4321 5752 7274 8785
2441 4347 5965 7363 8816

NALLANERAM SERIES Dr No:3
Ist Prize Rs.100000/- 994862
2nd Prize Rs.7000/- 30155
3rd Prize Rs.3500/-
05531 12014 19035 31872 38088
47375 50621 61151 72620 81518
4th Prize Rs.200/-
0135 1946 2141 2355 3065
3107 4831 5449 7071 7195
5th Prize Rs.100/-
0993 1594 3303 4803 4875
5678 6179 6493 7362 8134
6th Prize Rs.50/-
0014 1042 2629 3914 5918 8108
0054 1216 2661 3925 5957 8299
0058 1242 2673 4075 6241 8503
0143 1526 2679 4436 6365 8570
0157 1636 2745 4467 6477 8770
0162 1732 2758 4510 6783 8850
0329 1745 2883 4513 7111 8991
0468 1826 2946 4636 7492 9068
0497 1830 2950 4838 7538 9469
0579 2017 2974 5182 7663 9504
0599 2026 3058 5234 7716 9506
0779 2203 3069 5361 7759 9541
0792 2292 3311 5582 7880 9629
0874 2399 3466 5589 7925 9731
0931 2438 3765 5618 7955 9988
0947 2440 3899 5731 8034
1011 2556 3904 5747 8068

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 849497
2nd Prize Rs.7000/- 39706
3rd Prize Rs.3500/-
03017 03897 10051 17480 24200
30597 41624 44175 72630 78246
4th Prize Rs.200/-
0762 2681 3081 3307 3912
4622 5271 7625 9698 9790
5th Prize Rs.100/-
1228 3464 4799 4808 4995
5954 7403 7710 7782 8748
6th Prize Rs.50/-
0070 1580 2970 4456 6024 8399
0152 1680 3088 4473 6209 8466
0242 1695 3111 4484 6223 8673
0368 1883 3112 4704 6344 8741
0372 1940 3113 4756 6754 8760
0415 2004 3197 4871 6818 8923
0506 2037 3320 5029 6935 9073
0578 2389 3363 5038 7076 9083
0741 2433 3381 5096 7088 9294
0743 2451 3423 5164 7163 9318
0759 2487 3557 5426 7195 9434
0798 2496 3563 5579 7199 9617
0914 2605 3603 5628 7526 9645
1071 2706 3845 5666 7596 9895
1237 2807 3960 5738 7786 9999
1518 2857 4030 5790 8054
1531 2898 4151 5865 8334

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 256638
2nd Prize Rs.7000/- 48849
3rd Prize Rs.3500/-
03118 06828 19564 25650 32810
42750 76143 86945 96374 98933
4th Prize Rs.200/-
3053 4132 4222 4229 4373
6107 6624 6899 6965 8435
5th Prize Rs.100/-
0120 0917 0978 1487 1984
2219 5991 6272 7987 8319
6th Prize Rs.50/-
0075 2124 3503 5432 6696 8414
0117 2206 3610 5607 6716 8445
0119 2278 3856 5804 6721 8645
0206 2335 4021 5879 6731 8859
0426 2337 4084 5886 6890 8861
0600 2405 4097 5891 7044 8956
0650 2493 4118 5949 7047 9047
0779 2512 4158 6071 7174 9079
1256 2513 4637 6113 7224 9248
1309 2517 4826 6115 7248 9370
1433 2585 4949 6117 7287 9415
1502 2648 5119 6153 7314 9661
1545 2837 5165 6204 7697 9790
1553 2936 5204 6296 7773 9844
1611 2995 5323 6334 7789 9852
1860 3321 5333 6490 8079
1894 3402 5374 6623 8163

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 761534
2nd Prize Rs.7000/- 94778
3rd Prize Rs.3500/-
15884 26638 37142 48532 48843
59674 59924 61733 72612 83210
4th Prize Rs.200/-
0941 1116 1369 2684 3972
3989 6186 6962 7168 9335
5th Prize Rs.100/-
0566 1052 2225 3259 3315
3773 4340 8141 8241 9576
6th Prize Rs.50/-
0083 1553 3739 5243 6927 8614
0138 1555 3757 5337 7056 8767
0173 1573 3759 5488 7191 8780
0179 2134 3817 5597 7303 8863
0227 2251 3937 5612 7318 9002
0426 2358 3951 5614 7342 9083
0643 2548 3957 5703 7417 9165
0673 2667 4155 5872 7650 9262
0677 2713 4392 5940 7652 9427
0760 2755 4445 5948 7774 9653
0799 3021 4450 6002 7801 9672
0905 3252 4461 6265 7953 9681
0946 3332 4467 6441 7982 9693
0962 3441 4659 6690 8126 9822
1087 3601 4800 6785 8313 9828
1330 3602 5156 6874 8400
1535 3730 5208 6906 8593

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 647105
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
14272 25560 25956 36507 47816
58713 69998 71911 82594 93221
4th Prize Rs.200/-
0782 0958 2177 3006 5320
5406 5700 6634 7900 9125
5th Prize Rs.100/-
0148 3613 4047 5094 5184
6457 6924 7106 9740 9972
6th Prize Rs.50/-
0037 1857 4019 4986 6580 8568
0125 1964 4100 5049 6725 8689
0158 2632 4118 5308 6901 8743
0175 2653 4141 5337 6965 8901
0325 2665 4267 5402 7020 8950
0382 2830 4289 5417 7286 8991
0444 2876 4332 5498 7421 9162
0544 3199 4349 5599 7478 9445
0753 3219 4352 5728 7527 9487
0995 3338 4448 5730 7717 9492
1023 3439 4477 5907 7834 9607
1076 3453 4610 5957 8072 9699
1299 3474 4679 6061 8107 9701
1323 3563 4758 6250 8128 9824
1704 3601 4839 6277 8245 9987
1714 3815 4847 6476 8273
1767 3831 4868 6561 8335


# జనసేన గెలుపే వెన్నెముక

>>స్థాయిలో ప్రజలు జనసేన తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారని తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో పాటు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. వాటిని మనమంతా సమష్టిగా పనిచేసి ప్రజలకు ఉజ్వల భవిష్యత్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**మన బలం 20శాతానికి పెరిగింది:**

పొట్టి శ్రీరాములు, డొక్కా సీతమ్మ వంటి మహనీయుల సేవలు మనం మర్చిపోతే కృతఘ్నులుగా మిగిలిపోతామన్నారు. అలాంటి మహనీయుల ప్రేరణతోనే ఏ పదవీ ఆశించకుండానే రాజకీయ ప్రయాణం మొదలుపెట్టానని అన్నారు. ఈ ప్రయాణంలో ఇప్పటివరకు అధికారం చూడలేదని, ఇపుడు కూటమి ప్రభుత్వంలో కీలకమైన శాఖలను తీసుకున్నామని అన్నారు. ఈ శాఖల్లో తగిన విధి, విధానాలు నిర్ణయించి శాఖలను పటిష్టంగా తీర్చిదిద్దిన తర్వాత ఈబాధ్యతలు కూడా తగిన విధంగా అప్పగిస్తానని అన్నారు. ప్రధాని మోడీతో ఏంమాట్లాడాలని ఇటీవల పార్టీ ఎంపిలు అడిగారని, 140 కోట్ల మంది భారతీయుల బరువు మోసే ఆయనకు మన తరపున బరువు దించే అంశాలే మాట్లాడిరావాలని సూచించానని అన్నారు. ప్రధాని మోదీతో అవసరం అయిన సందర్భంలో కచ్చితంగా 5 కోట్ల ఆంధ్రుల కోసం మాట్లాడతామని అన్నారు.

**అధికార కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులను దూరంగా ఉంచండి**

పార్టీని పటిష్టం చేయడానికి ఎవరి స్థాయిలో వారు బలంగా పనిచేయాలన్నారు,. నియోజకవర్గస్థాయి నాయకులు కూడా ఆయా నియోజకవర్గాల్లో జనవాణి నిర్వహించాలని అన్నారు. జనసేన పార్టీ నుంచి ఎన్నికయిన ప్రజాప్రతనిధులు అధికార దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులను అధికారిక కార్యక్రమాల్లో జోక్యం చేయనీయొద్దని అన్నారు.

**రెండు అనాధ శరణాలయాలకు కూరగాయలు, రూ.లక్ష చొప్పున విరాళం:**

ఆత్మీయ సత్కారంలో ప్రజా ప్రతినిధులకు పవన్ కూరగాయలతో చేసిన గుచ్చాలను అందజేశారు. ఈసందర్భంగా వారు అందజేసిన కూరగాయల గుచ్చాలను రెండు అనాధ శరణాలయాలకు విరాళంగా అందించారు. ఈసందర్భంగా కూరగాయల గుచ్చాలను ఇచ్చి మిమ్మల్ని పంపలేనని, అనాధ శరణాలయాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పు విరాళం అందజేశారు. కార్యక్రమంలో జనసేనపార్టీ మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, లోకం నాగమాధవి, కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్, వంశీకృష్ణ యాదవ్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాస్, పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, మండలి బుద్ధప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, ఆరవ శ్రీధర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ సత్కారం అందుకున్నారు.

# ఘోర ప్రమాదం

>>మండలం చెరువు మాధవరానికి చెందిన డ్రిల్లింగ్‌యజమాని బత్తుల దుర్గారాజ్, జికొండూరు మండలం చెవుటూరు గ్రామంలో నివసిస్తున్న ఒడిషా డ్రిల్లర్ బిబి నాయక్, చెవుటూరు లోనే నివసిస్తున్న చత్తీస్‌గడ్ కార్మికుడు రామ్‌దేవ్ భాగేల్‌లు పెద్దపెద్ద బండరాళ్లకు హోల్స్ పెడుతున్నారు. బ్లాస్టింగ్ కు కదిలిలూజుగా మారిన పెద్ద పెద్ద బండ రాళ్లన్నీ ఒక్కసారిగా జారి కొండ నుంచి దిగువ భాగంలో పడిపోయాయి. ముగ్గురు కార్మికులు కిందకు జారి పడిపోయారు. దీంతో దుర్గారాజ్, బీబీ నాయక్, రామ్ దేవ్ భాహేల్ పెద్ద పెద్ద బండరాళ్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు.

అయితే వీరితో పాటుగా పని చేస్తున్న మరో వ్యక్తి ఈ ప్రాంతానికి దూరంగా ఉండటంతో అతను క్షేమంగా బయటపడ్డాడు.

# గురుకులంలో గుబులు

>> విద్యార్థులకు రహస్యంగా చికిత్స అందించారు. అయితే పరిస్థితి మరింత తీవ్రం కావడంతో నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా, అక్కడ సేవలు అందించాల్సిన వైద్యులు అందుబాటులో లేకపోవడం, ఉన్న అరకొర డాక్టర్ల వైద్యంతోనే సరిపెట్టారు. ఇదిలావుంటే విద్యార్థులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రికి వస్తే ప్రభుత్వ వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి ఇక్కడికి వచ్చే రోగుల ఆరోగ్య భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన సూపరిండెంట్ డాక్టర్ చంద్రకళ ఆసుపత్రికి రాకపోగా ఉన్న డాక్టర్లకు సైతం సమాచారం ఇచ్చి వైద్యసేవలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపారు.

**కలెక్టర్, ఎమ్మెల్యే రాక**

నాయుడుపేట గురుకుల పాఠశాల విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సోమవారం ఉదయం హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గురుకులంలోని భోజనశాలతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ అపరిశుభ్రతను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గురుకులంలో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఆరోగ్యం వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దాదాపీర్‌తో పాటు వార్డెన్ విజయభాస్కర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. అలాగే శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# సుప్రీం విచారణ

>> ఇప్పటికే తాము 7 జిల్లాల్లో తనిఖీలు జరిపి నివేదికను కోర్టు ముందుంచినట్లు చెప్పింది. మిగిలిన జిల్లాల్లోనూ తనిఖీలు జరిపేందుకు 6 వారాల సమయం కావాలని కోరింది. తమ ఆధారాలు పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ దండా నాగేంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న జస్టిస్ అభయ్ ఎస్ వోకా ధర్మాసనం విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. వాయిదా నాటికే అన్ని వివరాలను న్యాయస్థానానికి ప్రభుత్వం అందజేయాల్సి ఉంటుంది.

## వారం - వర్జ్యం

తేది : 16-07-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
దశమి రా.8.34
విశాఖ రా.2.13
వర్జ్యం ఉ.6.29-8.12
దు.ఉ.8.26-9.18 2) రా.12.07-12.59
శుభసమయం : ఉ.9.30-10.05,
సా.5.30-6.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృషభం :** మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**సింహం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**తుల :** దూరపు బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. పరపతి పెరుగుతుంది.

**వృశ్చికం:** పనులు చకచకా సాగుతాయి. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఇంటాబయటా ప్రోత్సాహం.

**మకరం:** రుణ వత్తిడుల నుండి బయటపడతారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కుంభం:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.


**మీనం :** ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

16-7Pg3exHMNWJQEC.qxd:16-7Pg3exHMNWJQEC.qxd 01/01/01 7:15 AM Page 1



# మహిళలపై తప్పుగా ప్రవర్తిస్తే కఠినశిక్షలు: హోంమంత్రి అనిత



**సచివాలయం,జులై 15,ప్రభాతవార్త :** మహిళలతో తప్పుగా ప్రవర్తించాలంటే భయపడేలా శిక్షలు అమలుచేస్తామని హోంమం త్రి వంగలపూడి అనిత తెలిపారు.సోమవారం ఏపి సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ మధ్యకాలం బాలికలపై జరిగిన అత్యాచారాలకు సంబంధించి సమీక్ష నిర్వహించి పైవిధంగా సూచించారన్నారు. మచ్చుమర్రి సంఘటనలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు.బాధితురాలు కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థికసాయం ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగా ఇలాంటి సంఘటనలు జరగడానికి కారణాలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో డిజిపితో సమీక్ష నిర్వహించారని వివరించారు.గంజాయి, నకిలీ మద్యం అమ్మకాలకు సంబంధించి ప్రభుత్వం పూర్తిగా నియంత్రించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.మహిళలపై దాడులు చేసేవారిపై తక్షణమే శిక్షపడేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.మరి ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి తల్లిదండ్రులు కూడా బాధ్యతగా మెలగాలని సూచించారు. కంప్యూటర్లు, ట్యాబ్‌లు పిల్లలకు అందజేసేటప్పుడు తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.యూట్యూబ్‌లో ఫోర్న్ వీడియోలు చూటడం ద్వారా యువత పక్కదారిన పడుతున్నారని తెలిపారు.అందువలన సమాజం పట్ల మహిళల పట్ల గౌరవంగా ఆలోచించేలా పిల్లలను పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు.నేరస్తుల విషయంలో పార్టీలకు గాని కులాలకు గాని సంబంధం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

# 1912కు ఫోన్ చేసి వ్యవసాయ కనెక్షన్ పొందండి



## ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం, జులై 15, ప్రభాతవార్త:** కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావలసినవారు టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి సర్వీస్ పొందవచ్చని ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ ఒక ప్రటకనలో పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం రాజమహేంద్రవరం ఏలూరు సర్కిళ్ల పరిధిలోని వినియోగదారులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కాల్ సెంటర్ 1912కు ఫోన్ చేయడం ద్వారా పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వివిధ మీ సేవా కేంద్రాలు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో కొత్త వ్యవసాయ కనెక్షన్ల నమోదు సమయంలో పత్రాలను అప్లోడ్ చేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను దృష్టిలో పెట్టుకొని రైతులు నేరుగా ఏపీఈపీడీసీఎల్ కాల్ సెంటర్ నంబర్ 1912కు ఫోన్ చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వాల్టా సర్టిఫికేట్ నంబర్ కులధృవీకరణ పత్రం ఎస్సీ, ఎస్టీ, వినియోగదారులకు వర్తిస్తుందనివంటి వివరాలను తెలియజేయాలన్నారు.

# తిరుమల సమాచారం

## కేసుల నుండి విముక్తి కల్పించండి!



### అవకాశమిస్తే రుణపడి ఉంటా

### టిటిడి మాజీ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు సర్కార్‌కు విన్నపం

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ గత పాలన అధికారులు (పూర్వ ఇఒలు)తనపై పెట్టిన అక్రమ కేసుల నుండి విముక్తికల్పించాలని తిరుమల శ్రీవారిఆలయ మాజీ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులు రాష్ట్రంలోని టిడిపి సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేవునికి కైంకర్యాలుచేసుకునే అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈఅవకాశం ఇస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా రమణదీక్షితులు రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించుకున్నారు. తనపై గతంలో పెట్టిన కేసులను నూతన ప్రభుత్వం తొలగించి ఉపశమనం కల్పించాలని వేడుకున్నారు. గతప్రభుత్వ హయాంలో కొందరిపై పెట్టినకేసులు నుండి విముక్తి కల్పించనున్నట్లు టిడిపి సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపధ్యంలో రమణదీక్షితులు ఎక్స్ వేదికగా విన్నవించారు. ప్రభుత్వం అలా ప్రకటించడం గొప్ప విషయమన్నారు. కాగా 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి ఇఒ ఆలయ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులును 60ఏళ్ళ పదవీవిరమణ పేరుతో ఇంటికి పంపిన విషయం విదితమే. దీనిపై అప్పట్లో ఆయన టిడిపి ప్రభుత్వం, టిటిడిపై పెద్ద దుమారం రేపాడు. ఏకంగా తిరుమల ఆలయంలో గుప్త నిధులకు తవ్వకాలు చేపట్టారని, ఆలయంలో గులాబీ రంగు వజ్రం మాయమైందని, స్వామివారి నిధులు పక్కదారి పట్టించారని, కైంకర్యాలు సరిగా చేయడం లేదని ఇతర రాష్ట్రాల్లోకెళ్ళి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఆరోపణలు గుప్పించారు.గత వైసిపి ప్రభుత్వంలోని పెద్దలతో చట్టపట్టాలు వేసుకుని ఏకంగా మాజీ సిఎం వైఎస్ జగన్‌తో కూడా అంటకాగారు. ఇప్పుడు గత ప్రభుత్వం దీక్షితులు వ్యవహారాన్ని పట్టించుకోకపోగా గౌరవ ప్రధాన అర్చకుడిగా నియమించింది. అయినా ఆ తరువాత పూర్తిగా విస్మరించింది. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం రమణ దీక్షితులు విషయంపై ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే.

# జౌళి పరిశ్రమ ప్రోత్సాహకాలను పరిశీలిస్తాం

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**సచివాలయం. జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న జౌళి పరిశ్రమ ప్రోత్సాహకాల చెల్లింపు విషయాన్ని పరిశీలిస్తామని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో జౌళి పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి సవిత కీలక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ జౌళి పరిశ్రమల సమస్యలను లోతుగా సమీక్షించి వాటి పరిష్కారానికి సూక్ష్మ స్థాయి నుండి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న ప్రోత్సహాకాలను కూడా చెల్లించే అంశంపై దృష్టి సారిస్తామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత మెరుగు పరిచే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో నిబద్దతతో ఉన్నారని, జౌళి పరిశ్రమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు పరిశ్రమల ప్రతినిదులతో కలిసి పనిచేస్తామన్నారు. జిన్నింగ్ మిల్లులకు లూజ్ కండిషన్‌లో తీసుకువచ్చే పత్తిని మాత్రమే కొనుగోలు చేసేందుకు కాటన్ అసోషియేషన్ అంగీకరించిందని, ప్లాస్టిక్ సంచులలో తీసుకు వచ్చే పత్తిని కొనుగోలు చేస్తే పెనాల్టీ విధించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. పత్తి ఉత్పత్తి నాణ్యత, కాలుష్య సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి, జిన్నర్లు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్స్ మిల్స్ అసోషియేషన్, స్పిన్నింగ్ మిల్స్, జిన్నింగ్ మరియు కాటన్ అసోషియేసన్ ప్రతినిధులు మాట్లాడతూ జౌళి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రోత్సహకాల వల్ల అనేక యూనిట్లు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా మారిపోయాయని, స్పిన్నింగ్ మిలుల్ల కార్యకలాపాలు నిలిచిపోయినట్లు తెలిపారు. రాష్ట్రంలో నాణ్యమైన పత్తి అందుబాటులో లేకపోవడం కూడా ఒక కారణమన్నారు. ప్రత్యేక టెక్స్ టైల్స్ అండ్ అపెరల్ పాలసీని రూపొం దించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పత్తి కాలుష్యాన్ని పరిష్కరిం చడంతో పాటు దిగుమతి సుంకాలను కూడా సమీక్షించాలని మంత్రిని కోరారు. రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత మాట్లాడుతూ చేనేత మరియు జౌళి పరిశ్రమలు రాష్ట్రంలో రెండవ అతి పెద్ద ఉపాధి కల్పన పరిశ్రమల న్నారు. పత్తి మరియు పట్టు వంటి ముడి పదార్ధాల నుండి స్పిన్నింగ్, నేత మరియు వస్త్ర ఉత్పత్తి వరకు అవసరమైన అన్ని వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ సమా వేశంలో చేనేత, హస్తకళలు మరియు జౌళిశాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### భారత్ బయోటెక్ ఎండి సుచిత్ర ఎల్లా



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు భారత్ బయోటెక్ ఎండి సుచిత్ర,ఎల్లా కృష్ణ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి వీళ్ళ ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అంద జేశారు.

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి: కొప్పుల



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జిపిఎస్ గెజిట్ తాత్కాలికంగా నిలిపివేత

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జీపీఎస్)పై ఇటీవల జారీ చేసిన గెజిట్‌ను ప్రభుత్వం నిలిపివేసింది.గత ప్రభుత్వం కంట్రీబ్యూటరీ పెన్షన్‌కు బదులుగా జీపీఎస్‌ను అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది.ఆ మేరకు జీవోను తెస్తున్నట్లు ప్రకటించింది.,ఎన్నికల కోడ్ అడ్డురావడంతో ఆ ఉత్తర్వులు జారీ కాకుండా నిలిచిపోయాయి.సార్వత్రిక ఎన్నికల్లో సీపీఎస్‌ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానం(ఓపిఎసన)ను అమలు చేస్తామని ఎన్డీఏ కూటమి వాగ్దానం చేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈ అంశాన్ని తమ ఎన్నికల ప్రచారంలో కీలకంగా ప్రస్తావించారు.ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ అమలులోకి తెస్తామన్న జీపీఎస్‌పై తాజాగా గెజిట్ విడుదలయ్యింది.దాంతో ఉద్యోగస్తులు ఈ అంశంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు,వారంతా సమావేశమై గతప్రభుత్వంలో రూపొందిన గెజిట్‌ను ఎలా ఇప్పుడు విడుదల చేసారని ప్రశ్నించారు.గెజిట్‌ను నిలిపివేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకునిగ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జీపీఎస్)పై జీవోను తాత్కాలికంగా నిలిపి వేయాలని ఆదేశాలు జారీచేసారు.ఈ జీవోను ఎలా బయటకు వచ్చింది,ఎందుకు విడుదల చేసారనే అంశంపై చంద్రబాబు ఆరా తీయడంతో పాటు,అసహ నం వ్యక్తం చేసారం టున్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలతో నిమిత్తం లేకుండా ఇప్పుడు ఎందుకు ఈజీవోను జారీచేసారో,ఎవ్వరు బాధ్యులో తెలిపాలని ఆయన ఆదేశించారు.

# విద్యుత్ ఘాతానికి మహిళ బలి



మృతి చెందిన ఆసిఫా

## మామిడి తోటకు వేసిన కంచెలో విద్యుత్ మహిళతో పాటు రెండు శునకాలు మృతి

**వి.కోట,జులై 15,ప్రభాతవార్త:** ఓ రైతు నిర్లక్ష్యం ఓ మహిళ మృతికి కారణమైన ఘటన చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఓ రైతు తన పొలం చూట్టు ఏర్పాటు చేసిన కంచెకు విద్యుత్ తీగలు అమర్చిన విషయం తెలియని ఓ మహిళ ఆ కంచెకు ముట్టుకొగా విద్యుత్ షాక్‌కు బలైంది.స్థానికుల కథనం మేరకు మండలంలోని యాలకల్లు గ్రామ పంచాయితీ కే.పి.బండ గ్రామానికి చెందిన ఆయాజాన్ భార్య ఆసిఫా(35)పాడి పోషణ, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వి.కోట పట్టణానికి చెందిన ఓ టిడిపి నాయకులు అదే గ్రామంలో ఆయన మామిడి తోటకు ఇనుప కంచె వేయడం జరిగింది.ఆయన తోటను వన్యప్రాణులు నుండి రక్షించుకోవటానికై కంచెకు విద్యుత్ సరఫరా చేయించారు.ఈ విషయం తెలియని ఆసిఫా ఎప్పటిలా ఉదయం ఇంటి వద్ద కంచెకు సమీపంలో వంట సామాగ్రి శుభ్రపరచుకోవడం చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా తన శరీరం కంచెకు తాకడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులకు సమాచారం అందించడంతో గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు.అయితే అప్పటికే ఆమె మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రైతుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలికి సల్మా(11),అల్పి(7) ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతదేహం వద్ద ఆ చిన్నారులు రోధించడంతో గ్రామస్తులు చలించి పోయారు.తోట చుట్టూ కంచెకు విద్యుత్ సరఫరా చేసి ఓ మహిళ,రెండు శునకాల మృతికి కారణమైన చక్రపాణి నాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# 60కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## సిఐ, ఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 15, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో మూడు లక్షల రూపాయలు విలువ చేసే 60 కిలోల గంజాయి ఇద్దరు వ్యక్తులను, రెండు సెల్ ఫోన్లతో ప్రత్తిపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పెద్దాపురం డిఎస్పి లతా కుమారి తెలిపారు. సోమవారం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ముం దస్తు సమాచారం మేరకు ధర్మవరం గ్రామ శివారు తమ్మయ్య చెరువు, మామిడితోట రేకులషెడ్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు లక్షలు విలువ చేసే 60 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అలాగే మరొకరు పరారిలో ఉన్నట్లు తెలియజేశారు. ముద్దాయిలు కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన కందా సూర్యనారాయణ, ధర్మవరం గ్రామానికి చెందిన వనం ఏసుబాబులను అదుపులోకి తీసుకన్నామని అలాగే సింహాద్రిపురం గ్రామానికి చెందిన మొగలి మణికంఠ పరారీలో ఉన్నారని ఆమె తెలిపారు. పాడేరు ఏజన్సీ ప్రాంతం నుండి గంజాయి తీసుకొచ్చి విక్రయాలు చేస్తున్నట్లు తెలియజేశారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై అక్రమ ధనార్జనే ధ్యేయంగా ఇటువంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్నట్లు యువత, ప్రజలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని ఆమె కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శేఖర్‌బాబును, ఎస్సై పవన్‌కుమార్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సిఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఎఐ పరిశోధనశాల

### ముడిసరుకుల నాణ్యత ప్రత్యేక పరిశీలన: టిటిడి ఇఒశ్యామలరావు



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** అన్నప్రసాదాల తయారీ ముడిసరుకులు నాణ్యత పరిశీలనకు తిరుమలలో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా సహకారంతో అత్యాధునిక పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకు ఆ సంస్థ అధికారులు సుముఖత తెలిపారన్నారు. ప్రతి రోజూ తిరుమలకు లక్షన్నరమంది భక్తులు వస్తున్నారని, వారికి రుచిగా శుచిగా నాణ్యతతో అన్నప్రసాదాల తయారీకి వినియోగించే ముడిసరుకులు నాణ్యతవి ఉండేలా చూస్తామన్నారు. వీటిని పరిశీలించేందుకు ప్రత్యేక పరిశోధనశాల ఏర్పాటు అవసరమన్నారు. సోమవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు గౌతమి,వీరబ్రహ్మాం, న్యూఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఎఐ సిఇఒ కమలవర్ధన్‌రావు, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఫుడ్‌సేఫ్టీ అధికారి రవీంద్రారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ బాలునాయక్,టిటిడి సిఇ నాగేశ్వరరావుతో కలసి సమీక్షించారు. తిరుమలలో అన్నప్ర సాదాలు, జలప్రసాదం అంశాలపై జాగ్రత్తలు, నాణ్యత పెంచడానికి దోహదపడు తుందన్నారు. అన్నప్రసాదంలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమలలో ప్రత్యేకంగా ల్యాబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని జెఇఒ గౌతమిని ఆదేశించారు.



## వెంకన్న సేవలో నేతలు

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం మాజీ మంత్రి నక్క ఆనందబాబు, ఏలూరు ఎమ్మెల్యే సాంబశివరావు దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.




సీఎం చంద్రబాబుకు క్రిటికల్ కేర్ అంబులెన్స్ అప్పగిస్తున్న పర్వతనేని ఫౌండేషన్

# ఆరోగ్యసేవా రంగాల్లో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలి: సిఎం చంద్రబాబు

## ప్రభుత్వానికి క్రిటికల్ కేర్ అంబులెన్స్‌ను అందజేసిన పర్వతనేని ఫౌండేషన్

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్య సేవా రంగాల్లో ప్రభుత్వం అంకిత భావంతో చేస్తున్న కృషిలో స్వచ్ఛంద సంఘాలు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.పేద ప్రజలకు అత్యవసర సేవలు అందించే దిశలో తమ ప్రభు త్వం కీలకంగా వ్యవహరిస్తోందన్నారు.తమ ప్రయత్నానికి ప్రజలనుంచి సహకారం అవస రమన్నారు. కేంద్రమాజీ మంత్రిదివంగత పర్వతనేని ఉపేంద్ర 88వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతనేని ఫౌండేషన్ తరపున అత్యాధునిక అంబులెన్స్‌ను అందజేసారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో పర్వతనేని ఫౌండేషన్-లుగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతనిధులు ఈ వాహనాన్ని సీఎం చంద్రబాబు సమక్షంలో ప్రభుత్వానికి అప్పగించారు.ఈ సందర్భంగా సీఎం మా ట్లాడుతూ క్రిటికల్ కేర్ వైద్యంలో కీలకంగా పనిచేసే అంబులెన్స్‌ను ప్రభుత్వానికి అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పర్వతనేని ఉపేంద్ర ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన వారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో పార్టీ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన ఉపేంద్రతో తనకున్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.పర్వతనేని ఉపేంద్ర తనయుడు, టీడీపీ నాయకుడు వివేక్ ఆనంద్ ఈ విషయాన్ని మీడియాకు వివరించారు.

# ఆ కాల్స్ నమ్మారో,మీ కొంప కొల్లేరే!

## రాజధాని ప్రాంతంలో సైబర్‌నేరగాళ్ల మోసాలు

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** "మీకో కొరియర్ వచ్చింది.అందులో మాదక ద్రవ్యాలున్నాయి.మీ మీద కేసు నమోదు చేస్తున్నాం, కేసులేకుండా ఉండాలంటే మీరు మాకు ఇంత డబ్బు చెల్లించాల్సిందే" నంటూ ఫోన్ కాల్స్ వస్తాయి,వాటి విని బెదిరిపోయారో సరి,మీ ఖాతాలో డబ్బు సున్నా అవుతుంది.ఇటువంటి పరిస్థితులు ఇప్పుడు రాష్ట్రమంతటా ఉన్నాయి. ఈ కాల్స్ వస్తున్న సందర్భంలో అధికారిక లోగొలు డిస్‌ప్లే కావడంతో వాటిని స్వీకరించిన వారు ఇబ్బంది పడుతున్నారు.రాష్ట్రమంతటా ఇదే తరహాలో సైబరు నేరగాళ్ళు విజృంభిస్తున్నారు. ఏపీ రాజధాని విజయవాడ(అమరావతి) పోలీసు కమీషనరేట్ పరిధిలో గత 10రోజుల వ్యవధిలో సైబర్ నేరగాళ్ళ బారిన పడి రూ.లక్షల్లో డబ్బులు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించారు.విజయవాడ భవానిపురం ప్రాంతానికి చెందిన మహిళను కొరియర్ పేరుతో సైబర్ నేరగాళ్ళు మోసగించారు. మీకు వచ్చిన పార్శిల్‌లో మత్తు పదార్థాలు ఉన్నాయని భయపెట్టారు. ముంబై క్రైం పోలీసుల పేరుతో ప్రశ్నలతో భయపెట్టారు.దాంతో భయపడిన బాధితురాలు రెండు ధఫాలుగా రూ.32లక్షలు సమర్పించుకుంది. నందిగామకు చెందిన మహిళలను మోసం చేసారు.బ్యాంక్ నుంచి లింక్‌పంపుతున్నామని చెప్పగా, ఆ లింక్‌ను క్లిక్ చేసి వెంటనే రూ.5లక్షలు పోగొట్టుకుంది.సీఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శినంటూ పలువురు ఉన్నతాధికారులకు గత వారంలో ఫోన్లు వెళ్ళాయి, వాట్సాప్ డీపీగా సీఎం చంద్రబాబుతో దిగిన ఫోటో పెట్టి కాల్స్ చేసారు. ఈ విషయం గతంలో సీఎం చంద్రబాబుకు కార్యదర్శిగా పనిచేసిన పెండ్యాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకుని వెళ్ళడంతో ఆయన సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.ఎప్పటికప్పుడు నేర విధానాలు మార్చేసుకుంటూ జనం మీద వల విసురుతున్నారు. అందమైన అమ్మాయిలతో వీడియో కాల్స్ చేయించి, సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పెట్టించి యువతను ఉచ్చులోకి లాగి, అందినకాడికి దోచేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోను ఈ సైబర్ మోసాలతో వేల మంది నష్టపోతున్నారు.

ఇలాటి నేరాలపై అవగా హన, వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడమే దీనికి నివారణ మార్గమని..సైబర్ నిపుణులు, పోలీసు అధికారులు సూచిస్తున్నారు. పంజాబ్,చతీష్‌గడ్, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో నర్సింగ్ విద్యార్థినిలుగా ఉన్నట్లు కొందరు ఫెస్‌బుక్‌లో రిక్వెష్టులు పెడతారు.తరువాత వారు నగ్నకాల్స్ చేస్తారు.వీటిని చూసి నమ్మితే గోవిందే,మిమ్మల్ని ట్రాఫ్‌లో వేసి ముంచేస్తారు.

మరో విషయం బ్యాంకులు ఏవీ కుడా లావాదేవీల కోసం ఫోన్ మేసేజ్‌లు ఇవ్వడం,లింక్‌లు పంపడం చేయవు. సైబర్‌నేరగాళ్ళ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**అమరావతి, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సింగపూర్‌లో 'టిడిపి ఫోరం సింగపూర్' ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ సిఎం ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరయ్యారు. గోరంట్ల మాట్లాడుతూ, సామాజిక రాజకీయ, ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయనతో తనకు అనుభవాలను పంచుకున్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇలా దేశానికే సంక్షేమం పరి చయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
సుమారు రూ.2.00 లక్షల విలువ గల పనులకు అనగా నిట్ నెం.1/ఇ.ఇ./ఆర్ & బి/నరసారావుపేట/2024-25, తేది: 10.07.2024 ద్వారా టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in 19.07.2024, మ.3.00 గంటల నుండి 02.08.2024, మ.3.00 గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, నరసరావుపేట
DIPR.No.13711/CL/Advt/1/1/2022-23, తేది: 15.07.2024

ఒకదేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే అది బీద దేశంగానే ఉంటుంది. వారిది బీదజాతి.

-రిచర్డ్ ఆల్డింగ్టన్

# హిమాలయదేశంలో తప్పని 'అనిశ్చితి'!

హిమాలయ దేశంలో మరోసారి రాజకీయ అనిశ్చితి పెరిగిపోయింది. ఈవారాంతంలోనే జరిగిన విశ్వాసపరీక్షలో ప్రస్తుతప్రధాని పుష్పకమాల్ దహాల్ ప్రచండ ఓటమి పాలయ్యారు.అధికార కూటమి గట్టెక్కుతుందని భావిస్తే ఘోరంగా ఆయనకు అనుకూలంగా ఓట్లు వచ్చాయి. 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను దించేసి 2008లో కెపిశర్మ ఓలి ప్రభుత్వం ఏర్పాటు అయింది.అప్పటినుంచి 14సార్లు ప్రభుత్వాలు మారాయి. 275 మంది సభ్యులున్న పార్లమెంటులో విశ్వాసపరీక్షలో నెగ్గాలంటే 138 ఓట్లు కనీసం రావాలి. అయితే కేవలం 63 ఓట్లు మాత్రమే ప్రచండకు లభించడంతో ఆయన తన ఓటమిని అంగీకరించక తప్పలేదు. ఆయనకు వ్యతిరేకంగా 194 ఓట్లు పోల్ అయ్యాయని ఎంతమేర వ్యతిరేకత ఆయనపై పెరిగిందో ఇట్టే అర్థంఅవుతుంది. దీనికి తోడు చైనాతో అంటకాగడం నేపాల్ స్వయంప్రతిపత్తిని అగ్రరాజ్యాలకు తాకట్టుపెడుతున్నారన్న ఆరోపణలు ఆయనపై పెరిగిపోయాయి. పర్యాటక వనరులే ప్రధాన ఆదాయంగా ఉన్ననేపాల్‌లో గత ఏడాదినుంచి రాజకీయ అనిశ్చితి, అస్థిరత పెరిగిపోయింది. ఫలితంగా ప్రభుత్వాలు మారుతున్నాయి. సంకీర్ణ కూటమిగా ఏర్పడిన పుష్పకమాల్ ప్రభుత్వానికి కెపిశర్మ ఓలి ఆధ్వర్యంలోని కమ్యూనిస్టు యూనిఫైడ్ మార్క్సిస్టు లెనినిస్ట్ పార్టీ గతవారంలోనే మద్దతును ఉపసంహరించింది. అధికార మార్పిడికి అంగీకరించకపోవడంవల్లనే యుఎంఎల్ తన మద్దతును ఉపసంహరించిందని అంచనా. గతంలో రెండుసార్లు ప్రధానిగా కొనసాగిన ఓలి ఈసారి నేపాల్ కాంగ్రెస్‌తో అధికార మార్పిడి ఒప్పందం చేసుకున్నారు. మాజీ మావోయిస్టు రెబెల్‌గా పేరున్న పుష్పకమాల్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి రాజకీయ అనిశ్చితినే ఎదుర్కొంటున్నారు.స్థూల ఆర్థికవ్యవస్థ పతనం దిశగా అడుగులు వేసింది. చైనాతో ప్రాజెక్టులకు సంబంధించి ఒప్పందాలు కేబినెట్‌తో నిమిత్తం లేకుండా ప్రచండ అన్నీ తానేఅయి ఆమోదించారన్న అపవాదులు ఆయన్ను చుట్టుముట్టాయి. దీనికితోడు ఉపాధి వనరులు కరవై నిరుద్యోగ యువత ఇతర దేశాలకు ఉపాధికోసం తరలిపోతున్నారు. అలాగే దేశంలో మతపరమైన వివాదాలు కూడాపెరిగాయి. పర్యాటకరంగపరంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన నేపాల్‌కు గణనీయంగా విదేశీ పర్యాటకులు వస్తుంటారు. ప్రత్యేకించి హిమాలయ పర్వ తారోహణకు ఎక్కువమంది ఎంతో ఆసక్తితో వస్తుంటారు. దేశంలోని రాజకీయ అనిశ్చితి, ప్రభుత్వ అస్థిరత కారణంగా పర్యాటకుల రాకకూడా గణనీయంగా తగ్గడంతో జాతీయాదాయం తగ్గుతున్న సంకేతాలు వెలువడ్డాయి. వీటన్నింటి నేపథ్యంలో అధికార మార్పిడి ఒప్పందాన్ని ఉల్లం ఘించారన్న ఆరోపణలతో ప్రధాని పుష్పకమాల్‌పై అవి శ్వాస తీర్మానానికి బలమైన పునాదులు పడ్డాయి. అనుకున్నదే తడవుగా అమలుకావడంతో ప్రచండ తన ఓటమిని అంగీకరించకతప్పలేదు. వాస్తవానికి 2022 డిసెంబరులో ప్రధానిగా మూడోసారి పగ్గాలు చేపట్టినప్పటి నుంచి దహాల్ తన సంకీర్ణ భాగస్వాములను మూడుసార్లు మార్చారు. ఐదుసార్లు అవిశ్వాసం ఎదుర్కొన్నారు. చివరకూ ఈ వారంలో జరిగిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో పదవినుంచి దిగిపోవాల్సి వచ్చింది. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా తనపై అవిశ్వాసం ప్రవేశపెట్టారని 2027లో జరిగే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ తనకే పట్టం కడతారని ప్రచండ ధీమావ్యక్తంచేసినా ప్రస్తుతం అధికార మార్పిడిలో ఇపుడు కెపిశర్మ ఓలి, నేపాలి కాంగ్రెస్ అధినేత షేర్‌బహదూర్ దేవ్‌బా కూటములే అధికారం చేపట్టనున్నాయి. ఓలి పార్టీకి 78 మంది, ఎన్సీకి 89 మందిసభ్యుల బలంఉంది. దీనితో అధికార మార్పిడికి ముందే తమమద్దతును కూడగట్టుకున్న ఓలి ప్రధాని పదవి చేపడుతున్నట్లు ప్రకటించేసుకున్నారు. దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ 48గంటల్లోపు తమ బలం నిరూపించుకోవాలని కొత్తకూటమికి గడువు విధించారు. దీనితో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ముందు18 నెలలపాటు కెపిశర్మ ఓలి, తర్వాత పార్లమెంటు గడువు ముగిసేంతవరకూ షేర్‌బహదూర్‌లు ప్రధానులుగా కొనసాగాలన్న ఒప్పందం తెరపైకి తెచ్చారు. అందువల్లనే ప్రభుత్వం ఏర్పాటుపై ధీమా వ్యక్తం అవుతోంది. నేపాల్‌లో తరచూ ఎదురవుతున్న ఈ అవిశ్వాసాలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపిస్తున్నాయనడంలో సందేహంలేదు. ఒకవైపు యుఎంఎల్ అధినేత ఓలి,ఎన్సీ అధినేత దేవ్‌బాలు కేవలంగ్రాంట్లు మాత్రమే అంగీకరించాలని, రుణాలు ఎట్టిపరిస్థితుల్లోను చైనా నుంచి తీసుకోకూడదని దీనివల్ల దేశ భూభాగంలోనికి చొరబడి విస్తృతంగా చైనా విస్తరణవాదం అమలుచేస్తుం దని హెచ్చరికలు చేస్తూనేవచ్చాయి. అయినా కూడాప్రచండ తన దారిలో తను ఏకపక్షంగా పోవడంతో ఆయనకు ఓటమి అనివార్యమైంది. ఒపక్క చైనా ఫోకస్, మరోపక్క మతపరమైన వివాదాలు, గోవధలు పెరగడం ఇంకా అనుకోని ప్రకృతి వైపరీత్యాలు కూడా వరుసగా ఎదుర్కొన్న నేపాల్ ప్రస్తుత అధికార కూటమికి తమకు ప్రతికూలత ఎదురవుతున్నదని గుర్తించినా అధిగమించడంలో ప్రచండ విఫలం అయ్యారు. దీనికితోడు పొరుగుననే ఉన్న చైనా, భారత్‌లతోపాటు అమెరికానుంచి కూడా భౌగోళికంగా సవాళ్లు ఎదురవుతున్నాయి. వీటన్నింటినీ సర్దుబాటు చేసుకుంటూ ప్రస్తుతం అధికారపగ్గాలు చేపట్టే యుఎంఎల్,ఎన్సీ కూటమి నేపాల్‌ను ప్రగతిపథంలోకి తీసుకెళ్లగలదా లేక మళ్లీ అస్థిరత తప్పదా అన్న సందేహాలు నేపాల్ పౌరుల్లో గూడుకట్టుకుంటున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.



క్రమ శిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

తిరుక్కురళ్



పొగిడేవారు లేనప్పుడు కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### ఆకాశాన్ని అంటిన టమోట ధర

ఎవ్వరూ ఊహించనిరీతిలో ఈమధ్యకాలంలో ఉల్లిని తలదెన్నేరీతిలో టమోటాధరలు ఒక్కసారిగాఆకాశాన్ని అంటాయి. దాంతోసామాన్య,మధ్యతరగతి ప్రజానీకం భగ్గుమంటున్న టమోట ధరను చూసి బెంబేలు ఎత్తిపోతున్నారు. ముఖ్యంగా ఈ టమోట ధరలు కనివినీ ఎరుగని రీతిలో గతంలో ఎన్నడూ లేని విధంగా నిన్న మొన్నటివరకు కిలో టమోట ధర ఏకంగా 160 రూపాయలకు చేరుకొని దేశవ్యాప్తంగా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది అనే మాట సత్యదూరం కాదు. ఇప్పుడు అంటే ప్రస్తుతం పరిస్థితుల్లో కూడా టమోటా ధర 80రూపాయల నుంచి 100 మధ్యలో ఉంది అనేమాట అక్షరసత్యం.కొంత మంది ఏమో ఈ టమోట ధర ధాటికి తట్టుకోలేక టమో టను వాడటం సైతం మానివేస్తున్నారు.

-బుగ్గున మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమవిద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమహాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకులనిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపంతో సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరి కొన్ని చోట్లఅద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా భావిభారత పౌరులను తీర్చిదిద్దే సంక్షేమ హాస్టళ్లను చక్కదిద్దాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### చెరువు భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గత అయిదు సంవత్సరాలుగా చెరువులు, కుంటలు ప్రభుత్వ పెద్దల సహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటుచేసుకున్నాయి.చెరువులు ఆక్రమణలకుగురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటి వనరులు లేకుండాపోయే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు అడుగంటి తీవ్ర నీటికొరత ఎదుర్కోవలసిన దుస్థితి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సిపిఎస్‌ను రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రం విడుదల పట్ల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతుంటే దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తాననిచెప్పింది.దీంతో తరువాత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు చేసిన వివిధ పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జిపిఎస్ జీవోను విడుదల చేయకుండా నిలిపివేసింది. కానీ ఇప్పుడు పాతతేదీతో ప్రస్తుత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయడం దుర్మార్గమైన చర్య. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. 2023 అక్టోబరు నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్‌లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయడం ఉపాధ్యాయులను మోసం చేయడమే.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అతి వద్దు

ఇటీవల కాలంలో సోషల్ మీడియా మానవ జీవితంలో ఎంతో ప్రభావాన్నిచూపిస్తుంది.అది రెండువిధాలుగాఉంటుంది. మంచి విషయాలువిజ్ఞానం వినోదంకోసం ఒక విధానం. సొల్లు కబుర్లు పనికిరాని మాటలుచేతలు గాసిప్స్ అశ్లీల ఫొటోలు వీడియోలు వగైరా.మొన్న చిన్నారిపై యూటబర్ చేసిన అసభ్య కామెంట్స్ ఎంతగానో అందరినీ బాధించాయి. ఇలా యూట్యూబ్‌లో కామెంట్స్‌కి హద్దులు లేకుండా పోతుంది. ఎవరు ఏమనుకున్నా నాకేం అని కొందరు హద్దులు దాటి వ్యక్తిగతంగా అసభ్య పదజాలంతో కామెంట్స్ చేస్తున్నారు పేరున్న వారిపై ఇష్టానుసారంగాఇలాకామెంట్స్ ట్రోల్స్‌చేయడంవల్ల ఉపయోగం ఏమిటి? ఇలాంటి వారిపై కేంద్రం కఠినంగా వ్యవహరించాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీచేయకపోవడం వల్లఆయా పాఠశాలల ఉపాధ్యాయులే వంతులవారీగా గదులు శుభ్రం చేసుకునే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం మాత్రం ఆయా గ్రామపంచాయతీ సిబ్బందిని పాఠశాలల శుభ్రత కోసం కేటాయించారు.ఈసారి అయిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తిరుమల ఆన్‌లైన్ కష్టాలు తీరేదెన్నడు?

**దర్శనం గదుల టికెట్లను నెల మొత్తానికి ఒకేరోజు విడుదల చేయకుండా ఇంతకు ముందు లా రోజువారీగా 60రోజుల ముందుగా దర్శనం,వసతి బుక్ చేసుకునే విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి. దర్శనం టికెట్లుతోపాటే వసతి కూడా పొందే సౌకర్యాన్ని కలిగించాలి. కోవిడ్ సమయంలో లక్కీడిప్లో కేటాయించబడిన సేవలను లాక్‌డౌన్ వలన ఏ ఒక్క భక్తుడు ఉపయోగించలేకపోయారు. వారికి మరలా అవకాశం ఇవ్వాలని చాలామంది కోరుతున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకున్న సందర్భంలో తిరుమల నుండే ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. కొత్త కార్యనిర్వహానాధికారి తీసుకుంటున్న నిర్ణయాలను భక్తులు స్వాగతిస్తున్నారు.**

**డి.జయరామ్**

కలియుగ వైకుంఠంగా పిలువబడుతున్న తిరుమలలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలని భక్తులు భావిస్తారు.కానీ గత నాలుగు సంవత్సరాలుగా తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయాలు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేశాయి. కొత్త ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరిస్తుందని భక్తులు గంపెడాశలతో ఎదురు చూస్తున్నారు. పరకామణి అంటే స్వామి వారికి భక్తులు ఎంతో భక్తిపూర్వకంగా సమర్పించిన కానుకలను లెక్కించేస్థలం. స్వామి వారి హుండీలో కానుకలను లెక్కించి ఆ వివరాలను శ్రీనివాసునికి నివేదించడం అనాదిగా వస్తున్న ఆచారం. గతంలో పరకామణి స్వామివారి ఆలయం లోపలనే ఉండేది. గత ఫిబ్రవరి నుండి లెక్కింపుని ఆలయం వెలుపల పరకామణి భవనంలో లెక్కిస్తున్నారు. బయట లెక్కించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం చెప్తున్న ప్రధాన కారణం లోపల స్థలాభావం అని. ఇది సహేతుకమైనదే కావచ్చు. కానీ ఎన్నో యేళ్ల నుండి పరకామణి స్వామివారి సన్నిధిలోనే ఉండేది. దీనిపై పండితుల సలహా తీసుకొని మొదట ఉన్న ప్రదేశంలో ఉంచాలని చాలా మంది భక్తుల మనోగతం. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నెల మొత్తానికి సుమారు డెబ్బై రోజుల ముందు ఒకే రోజు ఒకేసారి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు కనీసం ఇరవైవేలు చెప్పున తీసుకున్నా నెల రోజులకు ఆరు లక్షల టిక్కెట్లు ఒకేసారి విడుదల చేయడం వలన సర్వరుపై భారం పడి హైస్పీడ్ అంతర్జాలం గల వారికి మాత్రమే ఈ టిక్కెట్లు దొరుకుతున్నాయి. టికెట్స్ బుక్ చేసే సమయంలో ఏ సైటులో లేని విధంగా ఐదు నుండి ఆరు నిమిషాల కౌంట్‌డౌన్ తరువాత టిటిడి సైట్ ప్రత్యక్షం అవుతుంది. తీరా టికెట్స్ పొందడానికి ప్రయత్నించేటప్పుడు అందుబాటులో ఉన్న టికెట్స్ ఆకుపచ్చ రంగులో కనిపిస్తున్నాయి. టికెట్స్ బుక్ చేద్దామంటే 'మీరు బుక్ చేయడానికి ప్రయత్నిస్తున్న స్లాట్స్ వేరేవారు ప్రయత్నిస్తున్నారు' అని సందేశం చూపెడుతుంది. మళ్లీ మొదటికే రావాలి. ఇవన్నీ దాటినా కూడా ఒక్కోసారి పేమెంట్ ఫెయిల్ అవుతుంది. చివరకు టికెట్స్ దొరకడం చాలా కష్టంగా మారింది. దీనికి కారణం నెల మొత్తానికి ఒకేసారి టికెట్స్ విడుదల చేయడం. గత ఐదు సంవత్సరాల ముందర పరిస్థితులు ఇలా ఉండేవి కాదు. టికెట్లను ఏ రోజుకారోజు యాభై రోజుల ముందు ప్రతీరోజు విడుదల అయ్యేవి. అందరికీ దొరికేవి. ఒకరోజు దొరకకపోతే మరుసటి రోజు ప్రయత్నం చేసేవారు. ఆన్‌లైన్‌లో దొరకని వారుజిల్లా కేంద్రంలో తితిదే కౌంటర్లో పొందేవారు. ఇక వసతి విషయానికి వస్తే చుక్కలు చూపిస్తున్నారు. తిరుమల తిరుపతి రెండు ప్రదేశాల వసతి కూడా నెల మొత్తానికి ఒకేరోజు ఒకేసారి ఏకకాలంలో విడుదల చేస్తున్నారు. ఇక్కడ కూడా పరిస్థితి సేమ్ టు సేమ్. కనీసం తిరుమలలో వసతికి ఒక రోజు, తిరుపతిలో వసతికి ఒక రోజు విడుదల చేయాలనే కనీస అవగాహన తితిదికి లేదా? ముందస్తు వసతి కోసం అడ్వాన్స్‌ను ముందుగానే వసూలు చేస్తున్నారు. వంద రూపాయల గది కోసం ఐదు వందల అడ్వాన్సుతో మొత్తం



ఆరు వందల రూపాయలు ముందుగానే చెల్లించాలి. గతంలో గది తీసుకునే ముందు ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ చెల్లించేవాళ్లం. గది ఖాళీ చేసిన తరువాత ఆ అడ్వాన్సు అక్కడే తిరిగి ఇచ్చేసేవారు. ఇప్పుడు అలాకాకుండా బ్యాంకు ఖాతాకు పంపిస్తున్నారు. ఎంత మంది పేదవారు ఆన్‌లైన్‌లో అకౌంట్ నంబర్ ఉపయోగించి వసతి బుక్ చేసుకోగలుగుతారో వారికే తెలియాలి. ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకు ఓర్చుకొని వచ్చే భక్తులు ఆ శ్రీనివాసుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుంటారు. గతంలో రెండుసార్లు దర్శన భాగ్యం చేసుకునే వీలుండేది. గత నాలుగు సంవత్సరాల నుండి ఒకసారి మాత్రమే దర్శనం ఇస్తున్నారు. గతంలోలా దీనిని పునరుద్ధరించాలి. నడకదారిలో వెళ్తున్న వారు చాలా అగచాట్లు పడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా పులిదాడి జరిగింది. అడపాదడపా క్రూరమృగాలు కనిపిస్తూనే ఉన్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం ఆలోచించాలి. ఇక నడకదారిలో ఆహార పదార్థాలు ముద్రిత ధర కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారు. వీటిని నియంత్రించాలి. వసతి గదుల రేటులు పెంచారు. కానీ సౌకర్యాలు కల్పించడం లేదు. ముందరి భక్తులు వసతిగది ఖాళీ చేసిన తరువాత బ్లాంకెట్లు మార్చడం లేదు. బదులుగా వాడిన వాటినే పరుస్తున్నారు. గదులలో పరిశుభ్రత లేదు. అడిగితే ఎవరూ స్పందించడం లేదు. ఆన్‌లైన్ వసతి గదుల కేటాయింపునకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ కొరకు సి.ఆర్.ఓ ఆఫీసుకి వెళ్లాలి. అక్కడ నుండి దూరంలో ఉన్న కాటేజీలకు చేరాలంటే కష్టంగా ఉంటుంది. అలా కాకుండా వివిధప్రాంతాలలో స్కానింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కొండమీద కార్లు, జీపులలో ప్రయాణానికి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. వీటిని నియంత్రించాలి. పోనీ ఉచిత బస్సుల్లో పోదామంటే కిక్కిరిసి ఉంటున్నాయి. బస్సుల సంఖ్య పెంచాలి. వెండి వాకిలి నుండి స్వామివారిని దర్శనం చేసేవరకూ తోపులాట జరుగుతుంది. కనీసం రెండు సెకనులు కూడా స్వామివారిని కళ్లారా చూడనివ్వడం లేదు.ఈడ్చేస్తున్నారు. తోపులాట జరగకుండా స్వామివారిని కనులారా దర్శించుకునే ఏర్పాటు కొత్త ప్రభుత్వం చేయాలి. భక్తులు అమృత సమానంగా భావించే స్వామివారి లడ్డూ బరువుతోపాటు నాణ్యత కూడా తగ్గింది. అన్న ప్రసాదంలో నాణ్యమైన భోజనం దొరకడం లేదు. ఈ విషయాలు ఆ మధ్య సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడం అందరికీ తెలుసు. ఇక కొండ మీద ప్లాస్టిక్ నిషేధం ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ నిషేధించారు. ఇది మంచి నిర్ణయం. కానీ పేరు ఊరూ లేని 750 మిల్లీ లీటర్ల గాజు బాటిల్ ధర 70రూపాయలు. దీనిని ఎంత మంది కొనుక్కోగలరు? తిరుమల హోటళ్లలో రేట్లు చూస్తే ఒక దోస డెబ్బై రూపాయలు.టీ ఇరవై రూపాయలు. భోజనం మూడు వందల రూపాయలు. ఈ ధరలు తగ్గించే ఏర్పాటు చేయాలి. ఇంతకు ముందులా ప్రతీ జిల్లా కేంద్రాలలో తితిదే కౌంటర్స్ ప్రారంభించాలి.అక్కడ ప్రతీరోజూ దర్శనం,వసతి బుక్ చేసుకునే సౌకర్యం కల్పించాలి. దర్శనం గదుల టికెట్లను నెల మొత్తానికి ఒకేరోజు విడుదల చేయకుండా ఇంతకు ముందు లా రోజువారీగా 60రోజుల ముందుగా దర్శనం,వసతి బుక్ చేసుకునే విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి. దర్శనంటికెట్లుతో పాటే వసతి కూడా పొందే సౌకర్యాన్ని కలిగించాలి. కోవిడ్ సమయంలో లక్కీడిప్లో కేటాయించబడిన సేవలనులాక్‌డౌన్ వలన ఏఒక్క భక్తుడు ఉపయోగించలేకపోయారు. వారికి మరలా అవకాశం ఇవ్వాలని చాలామంది కోరుతున్నారు.కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకున్న సందర్భంలో తిరుమల నుండే ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. కొత్త కార్యనిర్వహానాధికారి తీసుకుంటున్న నిర్ణయాలను భక్తులు స్వాగతిస్తున్నారు. ●

# నాణ్యతలేని నిర్మాణాలతో నవ భారతం సాధ్యమా?

**ఐ.ప్రసాదరావు**

ఇటీవల బీహార్‌లో పేకమేడల్లా వివిధ వంతెనలు, బ్రిడ్జిలు కూలిపోతున్నాయి. మరోవైపు ఢిల్లీ, జబల్‌పూర్, రాజ్‌కోట్ విమానాశ్రయాల్లో వాలు నిర్మాణాలు పడిపోవడం వంటి సంఘటనలు దేశప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. 'నాణ్యత'పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు పూర్వకాలంలో ఏ రకమైన సౌకర్యాలు, టెక్నాలజీ అందుబాటులో లేని కాలంలో నిర్మించిన అనేక వంతెనలు బ్రిడ్జిలు ఆనకట్టలు దేవాలయాలు పలు నిర్మాణాలు నేటికీ వందల సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. మరి నేడు అన్ని రకాల సౌకర్యాలున్నా నిర్మాణాలు పూర్తి అయిన కొన్ని రోజుల్లోనే కూలిపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. దీనికి ప్రధానకారణం నాణ్యత లేకపోవడం, ప్రతీ విషయంలోనూ అవినీతినాట్యం చేస్తున్నాయి.రాజకీయ ప్రమేయం పెరగడం, అవినీతి అధికారులు బంధుప్రీతి తప్పు చేసిన వారిపై చర్యలు లేకపోవడం, మైనింగ్ వంటివి కారణాలుగా చెప్పుకోవచ్చు. పుట్టిన రోజున మొక్కలు నాటండి, త్వరలో మూడోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్' మారుతుంది వంటి ప్రజాకర్షక మాటలతో పాలకులు కాలం గడుపుతున్నారు. కానీ అసలు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో నిర్మించిన కట్టడాలు కూలిపోవడంపై ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియడం లేదు. రెండు సంవత్సరాల క్రితం గుజరాత్‌లో 'మోర్బీ' బ్రిడ్జి కూలిపోయిన సందర్భంగా 141 మంది మరణించారు. అప్పుడు హడావుడి చేసిన ప్రభుత్వం, అధికారులు ఈ దుర్ఘటనకు కారణమైన వారిపై తీసుకున్న చర్యలుఏవి?అంతా మిథ్యలా కనపడుతుంది.అలాగే బీహార్‌లో రోహ్‌తాస్ జిల్లాలో ఇనుప బ్రిడ్జిని కోసం, ఇనుమును దోచేసిన దుండగులను పట్టుకున్నారా వారిపై చర్యలు ఏవి? ఇటువంటివి అన్ని వ్యవస్థల విఫలమే కదా. ఇకనైనా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ది నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాల ప్రకారం గత దశాబ్దకాలంలో దేశవ్యాప్తంగా 250 బ్రిడ్జిలు, గత నలభై యేళ్లలో సుమారు 2000 బ్రిడ్జిలు కూలిపోయాయి అని తెలిపింది. చిన్న చితక వంతెనలు, బ్రిడ్జిలు, ఫుట్‌పాత్ బ్రిడ్జిలు వంటివి కలపకుండా పై దుర్ఘటనలు జరిగాయి. ఇంకా విచిత్రమేమిటంటే 'బక్రా' నదిపై నిర్మించిన బ్రిడ్జి ఓపెనింగ్‌కు ముందేకూలిపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. నాణ్యత, పర్యవేక్షణ, పర్యావరణం వంటివిపై ఆందోళన కలిగిస్తోంది. ఏదైనా బ్రిడ్జి నిర్మాణం జరిగేటప్పుడు అనేక దశల్లో అనేక మంది అధికారులు, నిపుణులు పర్యవేక్షణ ఉంటుంది. మరి ఇంత పర్యవేక్షణ జరిగినా, కూలిపోవడం ఏమిటి? ఇదే మిలియన్ డాలర్ల ప్రశ్న. అవినీతా.. రాజకీయ జోక్యమా, పర్యావరణ సమస్యలా, పర్యవేక్షణ లోపమా? ప్రభుత్వాలు ప్రజలకు వాస్తవాలు తెలపాలి కదా! కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు ఆధారంగా చర్యలు తీసుకోవాలి. బీహార్‌లోని కగారియామ వద్ద 1717 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణదశలోనే కూలిపోవడంఎంత దారుణం? ఎంత మందిపై ఇప్పటివరకూ చర్యలు తీసుకున్నారు. ఇక దేశంలో వివిధ రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో వివిధ రకాల రోడ్లు వేస్తున్నారు. గడువు లోపే వేసిన రోడ్డు నుంచి రాళ్లు, కంకర బయటకు వస్తుంది.పగుళ్లు ఏర్పడుతుంటాయి. వీటిపై చర్యలు ఏవి? ఒక్క ముంబయిలోనే ప్రతీ సంవత్సరం కోట్ల రూపాయలు రోడ్లపై ఏర్పడుతున్న గుంతలు పూడ్చడానికి ఖర్చు చేస్తున్నారు. ఇక ఇటీవలే దేశ ప్రధానమంత్రిచే ప్రారంభించిన 'అటల్ సేతు' కూడా భారీ పగుళ్లు వస్తున్నాయి అని పలువురుఅంటున్నారు.ఇటువంటి నాణ్యత లేని నిర్మాణాలతో నవభారతం సాధ్యమా?ఇకనైనాపాలకులు ఆలోచించాలి. పారదర్శకతకు పెద్దపీట వేయాలి. అవినీతిపై కొరడా ఝుళిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి యేటా శాసనసభ్యులకు యమ్.పి.లకు అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేస్తారు. ఆ నిధులతో చేపట్టిన పనులను పర్యవేక్షించాలి. లోపాలుంటే చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా నాణ్యతపై దృష్టి పెట్టాలి. ఆడిటింగ్ పకడ్బందీగా చేయాలి.అక్రమ మైనింగ్ మాఫియాపై కఠినచర్యలుతీసుకోవాలి.పర్యావరణ చట్టాలనుసక్రమంగా అమలు చేయాలి. ప్రభుత్వాధినేతలు, అధికారులు పారదర్శకంగా పనిచేయాలి. నిర్మాణాలు చేపడుతున్న సమయంలో నేడుఅందుబాటులో ఉన్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో పటిష్టంగానిర్మించాలి. ●

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు అడ్డంకులేమిటి?



డాక్టర్ తిరునహరిశేషు

**డాక్టర్ తిరునహరిశేషు**

దేశంలో 50శాతం కంటే ఎక్కువ జనాభా గల వెనుకబడిన తరగతులకు విద్యా, ఉద్యోగాలలో జాతీయ స్థాయిలోనూ రాష్ట్ర స్థాయిలోనూ రిజర్వేషన్లు అమలు అవుతున్నప్పటికీ చట్టసభలలో కూడా రిజర్వేషన్లు కావాలనే వెనుకబడిన తరగతుల డిమాండ్ దశాబ్దాలుగా నెరవేరని కలగానే మిగిలిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాలు చట్టసభలలో రిజర్వేషన్లు పొందలేకపోయినారు. కానీ రాష్ట్రాలలోని స్థానిక సంస్థలలో ఆయా ప్రభుత్వాల వెసులుబాటుని బట్టి రిజర్వేషన్లు కల్పించబడినాయి. మహిళలకి చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు దశాబ్దాల నిరీక్షణ తర్వాత పార్లమెంటు ఆమోదం పొందిన నేపథ్యంలో చట్టసభలలో రిజర్వేషన్లు కావాలనే వెనుకబడిన తరగతుల డిమాండ్‌పై కూడా దేశవ్యాప్తంగా చర్చ మళ్లీ మొదలైంది. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలలో ఉన్న 34 శాతం రిజర్వేషన్లు తగ్గిన నేపథ్యంలో వివాదం మళ్లీ మొదలైంది. వెనుకబడిన తరగతులకి చట్టసభలలో రిజర్వేషన్లు రాకపోగా స్థానిక సంస్థలలో బిసిలకి ఉన్న రిజర్వేషన్లు తగ్గిపోవడంతో వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్ల కోసమే కాదు రిజర్వేషన్లను కాపాడుకోవడానికి కూడా పోరాడాల్సిరావడం శోచనీయం. 1994 నుండి స్థానిక సంస్థల ఎన్నికలలో 243 ఆర్టికల్ ప్రకారం బిసిలకు 34శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కానీ 2019లో తెలంగాణరాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యంగా గ్రామీణపంచాయతీ జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో బిసిల రిజర్వేషన్లను 34శాతం నుండి 22.79 శాతానికి తగ్గించి ఎన్నికలు నిర్వహించారు. అంటే బిసిలు 11శాతం రిజర్వేషన్లు కోల్పోవటం వలన ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న బిసిల స్థానిక నాయకత్వంపై దెబ్బపడిందనే చెప్పాలి. ఈ 11 శాతం రిజర్వేషన్లు తగ్గింపు వలన తెలంగాణలోని 12,769 గ్రామపంచాయతీలలో 1404 గ్రామ పంచాయతీలను 538 జడ్‌పిటిసిలలో 58 జెడ్‌పిటిసిలను 5817ఎంపిటీసిలలో 640 ఎంపిటిసిలను బిసిలు కోల్పోయినారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలల అప్పటి తెలంగాణ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించి ఎన్నికలు జరిపితే ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42 శాతానికిపెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. అయితే ఇదిసాధ్యమా స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల రిజర్వేషన్లు ఎందుకుతగ్గాయి అనేది ఒక సందేహమైతే బిసిరిజర్వేషన్ల అమలులో అనేకచిక్కుముడులున్నాయి. వాటిని విప్పకుండా స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లను రక్షించడం కూడా సాధ్యంకాదు. 2019లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎస్సీ,




ఎస్టీలకు స్థానిక సంస్థలలో ఇచ్చే రిజర్వేషన్లని 16 శాతం నుండి 27.21శాతానికి పెంచడంవలన సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. కాబట్టి బిసిల రిజర్వేషన్లు 34 శాతం నుండి 22.79 శాతానికి తగ్గించారు.అంటే రాజ్యాంగంప్రకారంగా ఎస్సీ,ఎస్టీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచడం వలన, సుప్రీం కోర్టు తీర్పుప్రకారంగా రిజర్వేషన్ల పరిధి 50శాతానికి మించకూడదనే నిబంధన వలన భవిష్యత్తులో కూడా బిసిల రిజర్వేషన్లకు రక్షణలేదనే విషయాన్ని గమనించాలి. సుప్రీం కోర్టు సూచనల మేరకు సంస్థలలో ట్రిపుల్ టెస్ట్ ద్వారా కూడా బిసివర్గాల రిజర్వేషన్లను కాపాడటం సాధ్యం కాక పోవచ్చు. బిసిల వెనుకబాటుకి సంబంధించి ప్రత్యేక బిసి కమిషన్ ద్వారా లెక్కలు తీయాలి. ఆలెక్కల ఆధారంగా కోటాను నిర్ణయించాలి.కోటాను నిర్ణయించే సందర్భంలో ఎస్సీ,ఎస్టీల జనాభా ప్రకారంగా వాళ్లకు రిజర్వేషన్లు కేటాయిస్తూ 50 శాతం పరిధి దాటకుండా కోటా నిర్ణయించాలని ట్రిపుల్ టెస్ట్ చెబుతుంది. బీహార్‌జాతి ఆధారిత గణన తరువాత బీహార్ ప్రభుత్వం విద్యాఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, ఎంబిసిలకు ఇస్తున్న రిజర్వేషన్లను 46 శాతం నుండి 65 శాతానికి పెంచినది. కానీ రిజర్వేషన్ల పరిధి50 శాతానికి మించిపోయిందని పాట్నాహైకోర్టు రిజర్వేషన్ల పెంపుకి వ్యతిరేకంగా తీర్పునిస్తూరిజర్వేషన్ల పెంపును కొట్టివేసింది.అయితే బీహార్ ప్రభుత్వం పాట్నా హైకోర్టు తీర్పును చాలెంజ్‌చేస్తూ 60శాతం రిజర్వేషన్ల పెంపుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ల పెంపును కాపాడాలని సుప్రీం కోర్టుకి వెళ్లింది. బీహార్ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే విద్యా, ఉద్యోగాలలోనైనా స్థానికసంస్థలలోనైనా రిజర్వేషన్ల పరిధి50 శాతానికి మించితే అది న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటుందనే విషయాన్ని గమనించాలి.2019 తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలలో కార్పొరేషన్లలో ఎస్సీ,ఎస్టీలకు చెందిన జనాభా పెద్దగా లేకపోవడం వలన బిసిలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేయగలిగినారు.కానీ ఎస్సీ,ఎస్టీ జనాభాఅధికంగా ఉన్న గ్రామపంచాయతీలలోనూ, మండల పంచాయతీల్లోనూ జిల్లా పరిషత్‌లోనూ బిసిలకుగతంలో కేటాయించిన 34శాతం రిజర్వేషన్లను అమలుచేయలేకపోయారు. రాజ్యాంగంనిర్దేశించిన ప్రకారంగా ఎస్సీ,ఎస్టీలకు వారి జనాభాప్రకారంగా రిజర్వేషన్లు కేటాయించాలి. కాబట్టి బిసిలకుఇచ్చే రిజర్వేషన్లను కాపాడటానికి రిజర్వేషన్లపైఉన్న 50శాతంపరిమితిని ఎత్తివేసి తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. లేదా తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించినట్లుగానే 500 ఎస్సీ జనాభా ఉన్న ప్రాంతాలను పంచాయతీలుగా గుర్తించి వాటిని రిజర్వేషన్ల పరిధిలోకి తీసుకురావడం ద్వారా బిసిలకు ఇచ్చే రిజర్వేషన్‌లను కొంతమేరకు కాపాడటానికి అవకాశాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా హిస్సేదారి న్యాయలో భాగంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపడతామని రిజర్వేషన్లపైఉన్న 50శాతంపరిమితిని ఎత్తివేస్తామనికాంగ్రెస్ పార్టీ హామీఇచ్చింది. కాబట్టి ఈ హామీల ద్వారా రిజర్వేషన్ల విషయంలో బిసిల ప్రయోజనాలను కొంతమేరకు కాపాడటానికి అవకాశంఉంది. రాజ్యాంగపరమైన చట్టపరమైన చిక్కుముళ్లు ఉన్న నేపథ్యంలో స్థానికసంస్థలలో బిసిలకి గతంలో ఉన్న 34 శాతం రిజర్వేషన్లను ఎలా కాపాడగలుగుతారు. కాంగ్రెస్‌పార్టీ హామీ ఇచ్చిన మేరకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇవ్వగలుగుతారో వేచిచూడాల్సిందే.10శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకి సుప్రీంకోర్టు ఏవిధంగా రక్షణగా నిలబడిందో రిజర్వేషన్లు పెంచిన బీహార్ ప్రభుత్వానికి పెంచడానికి సిద్ధపడుతున్న తెలంగాణరాష్ట్రానికి కూడాసామాజికన్యాయం కోసం సుప్రీంకోర్టురక్షణగా నిలబడుతుందని ఆశిద్దాం. ●

july 16MN 5 PG-GNT.qxd:july 16MN 5 PG-GNT.qxd 01/01/01 8:01 AM Page 1





బంజారా జాతుల ఉన్నతికి రాంబాబునాయక్ కృషి అభినందనీయం: ఎమ్మెల్యే జీవి...వివరాలు 6లో

# గుంటూరు వార్త




## నాటి ప్రభుత్వ భూదోపిడీ, అక్రమాలు, కబ్జాలపై ఫిర్యాదులకు

# టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తాం

అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని అన్ని రకాల సహజవనరులను గత వైకాపా ప్రభుత్వం సర్వం దోచేసిందని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ప్రభుత్వ ఉగ్రవాద చర్యలతో ఇష్టానుసారంగా భూములు, గనులు, ఎర్రచందనం, అటవీ సంపదనంతా దోచేశారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోపిడీకి పాల్పడ్డ ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని సిఎం హెచ్చరించారు. సోమవారం సచివాలయంలో గత ప్రభుత్వ హయాంలో సహజవనరుల దోపిడీపై సిఎం శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. గత ప్రభుత్వం పంచ భూతాలను సైతం మింగేసిందన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున భూ కుంభకోణం జరిగిందన్నారు. ఖనిజ సంపద, అడవులను ఇష్టానుసారంగా ధ్వంసం చేశారన్నారు. మాకు అందిన రికార్డుల ప్రకారం కంటే ఎక్కువగానే దోపిడీ జరిగిందన్నారు. ఆర్థిక ఉగ్రవాదులందరూ వినూత్నంగా దోపిడీ పంథాను ఎన్నుకున్నారని అన్నారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరు, తిరుపతిలో జరిగిన సహజ వనరుల దోపిడీ ఒక కేస్ స్టడీ అన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో ఇష్టానుసారంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. ముందుగానే భూములు గుర్తించి వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటికి రెండింగలు ధర నిర్ణయించుకుని ప్రభుత్వానికి విక్రయించారన్నారు. 26 జిల్లాల్లో వైసిపి కార్యాలయాలకు స్థలాలు కేటాయించుకుని ప్యాలెస్‌లు కట్టుకున్నారని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యానికి గంతలు కట్టారని అన్నారు. అసైన్డ్ భూములను ఇష్టారీతిని అనర్హులకు కేటాయించుకున్నారని, భూ సర్వే పేరుతో భూముల సరిహద్దులను మార్చారన్నారు. వైసిపి భూ దోపిడీకి ల్యాండ్ టైటిలింగ్ యాకస్ట చట్టం పరాకాష్ట అని అన్నారు. భూమ్మీద హక్కులు లేకుండా చేయటానికి ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారని అన్నారు.

**విశాఖలో కబ్జాలు.. భూదందాలు:**

విశాఖలో రామానాయుడు స్టూడియోకు ఇచ్చిన భూమిని అక్రమంగా రెసిడెన్షియల్ క్లాసిఫికేషన్ చేసి వాటా కొట్టేయాలని చూశారన్నారు. ప్రస్తుతం ఈ వివాదం సుప్రీం కోర్టులో ఉందన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు నేనే గతంలో భూములు ఇచ్చానని, హైదరాబాద్ తర్వాత విశాఖ షూటింగ్‌లకు అనుకూలంగా ఉంటుందని కేటాయించినట్టు చంద్రబాబు తెలిపారు. 12.51 ఎకరాల హయగ్రీవ భూములను ఓల్డేజ్ హోంకు ఇస్తే దాన్ని విశాఖ మాజీ ఎంపి ఎంవివి సత్యనారాయణ కొట్టేయాలని చూశారన్నారు. శారదా పీఠానికి ఎకరం రూ.లక్షకే 15 ఎకరాలు అందించారని అన్నారు. షాఫీ హియరింగ్ క్యారీకి ఒక్కో ఎకరా రూ.15 కోట్లు విలువ చేసే భూమిని ఉచితంగా ఇచ్చారన్నారు. ప్రభుత్వ భూములను సొంత సొమ్ములా దానంగా ఇచ్చారని చంద్రబాబునాయుడు తెలిపారు. దసపల్లా భూముల్లో కూడా అక్రమంగా అపార్ట్‌మెంట్లు నిర్మించారని అన్నారు. మాజీ ఎంపి ఎంవీవీ ఎస్‌కే హౌసింగ్ కంపెనీకి 10.57 ఎకరాలు కేటాయించి 0.96శాతం వాటా లబ్దిదారులకు ఇచ్చారన్నారు. ఎంవీవీ బిల్డింగ్స్ అనుమతి ఇచ్చి రూ.65 కోట్ల విలువ చేసే టిడిఆర్ బాండ్లను జారీ చేసి కుంభకోణానికి పాల్పడ్డారని సిఎం చంద్రబాబు వెల్లడించారు. ఒంగోలు, తిరుపతిలో రూ. కోట్లు విలువచేసే భూములను అన్యాక్రాంతం చేశారని, ఇల్లపట్టాల పేరుతో10 వేల ఎకరాల అసైన్డ్ భూములకు ఎసరు పెట్టారని అన్నారు. అంతేకాకుండా, అనర్హులకు అప్పనంగా 8,086 ఎకరాలు అప్పగించారన్నారు. భూ రీసర్వే పేరుతో పాసుపుస్తకాలు, సరిహద్దురాళ్లపై బొమ్మలకు రూ.653 కోట్లు తగలేశారన్నారు. వైసిపి నేతలు లాక్కున్న భూములను బాధితులకు అప్పగిస్తామని సిఎం చంద్రబాబు వెల్లడించారు. గడిచిన ఐదేళ్లలో ఇసుక దోపిడీకి అంతేలేకుండా పోయిందన్నారు. భూ కబ్జాలపై టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఇకపై అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగినా ఊరుకునేది లేదని అన్నారు. ఒకటికి మూడుసార్లు చెప్పానని, ఈసారి ఇక షాక్‌ట్రీట్మెంట్ ఉంటుందన్నారు.

**గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో సహజవనరులు సర్వం దోచేశారు**
**-ప్రభుత్వ టెర్రిజంతో భూములు, గనులు, ఎర్రచందనం మింగేశారు**
**-ఇప్పటివరకు లెక్కల ప్రకారమే రూ.35వేల కోట్ల విలువైన రూ.1.75 లక్షల ఎకరాలు కబ్జా**
**-సహజ వనరులు, ప్రజలు, ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న ఏ ఒక్కరినీ వదలం**
**-భూసర్వే పేరుతో పాసుపుస్తకాలు, సరిహద్దు రాళ్లపై బొమ్మలకు రూ.653 కోట్ల తగలేశారు**
**-గత ప్రభుత్వం చేపట్టిన భూముల సర్వేను నిలిపివేస్తున్నాం**
**-అటవీ సిబ్బంది, నిఘాను తగ్గించి ఎర్రచందనం కొల్లగొట్టారు**
**-యజమానులను బెదిరించి క్వారీలను లాక్కున్నారు.**
**-సిఎం చంద్రబాబునాయుడు**



## కోటప్పకొండలో తొలి ఏకాదశి ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలి : కలెక్టర్, ఎమ్మెల్యే

నరసరావుపేట, జూలై 15 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ పై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే తొలి ఏకాదశి పర్వదినం ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వశాఖల అధికారులు పూర్తి స్థాయిలో చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయ హాల్లో కోటప్పకొండ తొలి ఏకాదశి వేడుకల నిర్వహణ ఏర్పాట్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు మాట్లాడారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా కోటప్పకొండకు వేలాదిగా భక్తులు తరలివస్తారని తెలిపారు. వారి సౌకర్యం కోసం ప్రభుత్వపరంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా గిరి ప్రదక్షిణ చేసే భక్తుల కోసం ప్రదక్షిణా మార్గాన్ని చదును చేయాలన్నారు. ఆ మార్గంలో మంచినీరు అందుబాటులో ఉంచాలని, ఆకతాయిల నుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా కొండ కింద, పైన అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పాము కాటు వంటి వాటికి మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భక్తుల రద్దీకి తగిన విధంగా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాక్టర్లు, ఆటోలలో పరిమితికి లోబడి కొండపైకి అనుమతించాలన్నారు. విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, కొండకు వచ్చిన భక్తులకు భోజన వసతి ఏర్పాటు చేయాలన్నారు. వ్యాపారులతో మాట్లాడి పూజా సామాగ్రి ధరలు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే అరవింద్‌బాబు సూచించారు. మొహరం వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో మతసామరస్యానికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అదే విధంగా కోటప్పకొండ వద్ద భక్తులకు అందించే లడ్డూ ప్రసాదం నాణ్యతలో లోపం లేకుండా చూడాలన్నారు. భక్తులకు ఏకంగా ప్రశాంత వాతావరణంలో త్రికోటేశ్వరస్వామి దర్శనం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ రామచంద్రరావు, ఆర్డీవో శ్రీదేవి, దేవాదాయశాఖ ఏసి సత్యనారాయణరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి విజయభాస్కరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సురేష్, పంచాయితీరాజ్ ఎస్‌ఈ సుబ్బారాయుడు, డిఎం అండ్ హెచ్‌ఓ రవిబాబు, తహశీల్దార్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## కెఈఎస్ విద్యార్థినులకు ప్రగతి స్కాలర్‌షిప్

తాడేపల్లి,జూలై 15,ప్రభాతవార్త : వడ్డేశ్వరంలోని కెఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల్లో చదువుతున్న మెరిట్ విద్యార్థినులకు ఏఐసిటిఈసి(ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) ప్రగతి స్కాలర్‌షిప్ మంజూరు చేసింది.ఒక్కొక్క విద్యార్థికి రూ.50వేలు చొప్పున 9మంది విద్యార్థినులకు అందజేసింది.ప్రిన్సిపాల్ కె.పద్మజావాణి,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, కళాశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నికల్ రంగంలో రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు.విద్యార్థులు ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకొని టెక్నికల్ రంగంలో రాణించాలని పేర్కొన్నారు.అదేవిధంగా వైస్ ప్రిన్సిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కెఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ఆయన తెలిపారు.



## శివాలయం అసిస్టెంట్ పూజారి శంకరశాస్త్రి కన్నుమూత

తాడేపల్లి,జూలై 15,ప్రభాతవార్త : మంగళగిరి కొత్తపేటలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అసిస్టెంట్ పూజారిగా పనిచేస్తున్న బూర్గుల శంకరశాస్త్రి సోమవారం ఉదయం గుండెపోటుతో కన్ను మూశారు.ఆయనకు భార్య,కుమారుడు,కుమార్తె కలరు.శివాలయంలో సుమారు 45సంవత్సరాల నుండి అసిస్టెంట్ పూజారిగా పనిచేస్తున్నారు.శంకరశాస్త్రి అంత్యక్రియలు ఆయన నివాస గృహం వద్ద 16వ తేది ఉదయం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.శంకరశాస్త్రి భౌతికకాయాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి,ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్

మంగళగిరి,జూలై 15,ప్రభాతవార్త : స్థానిక రోటరీ క్లబ్ శక్తి ప్రాజెక్టు పేరిట ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.సోమవారం ఉదయం వీవర్స్ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో 100మంది విద్యార్థినులకు పైలెట్ ప్రాజెక్టుగా వాక్సినేషన్ వేయించారు.రోటరీ క్లబ్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన శరత్ చౌదరి ప్రారంభించగా,పిడిజీ అన్నె రత్నప్రభాకర ,డాక్టర్ వంశీకృష్ణ మాజేటి,మెడికల్ అంకాలజిస్టు డాక్టర్ టి.మహతి,ఎంఈవో-2 బాబు,హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఎస్.శ్రీనివాసరావు,ఇందిరా నగర్ యూపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష,క్యాన్సర్ అవేర్‌నెస్ సోషల్ అంబాసిడర్ రూపరాజు చింతలపాటి హాజరయ్యారు.ఎమ్మార్కే ట్రస్టు చైర్మన్ అనిల్ చక్రవర్తి,రోటరీ క్లబ్ కార్యదర్శి అందె మురళీమోహన్,కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు,సర్వీసు ప్రాజెక్టు డైరెక్టర్ కాపరౌతు సుందరయ్య,పలువురు రోటేరియన్లు పాల్గొన్నారు మెడికల అంకాలజిస్టు డాక్టర్ టి.మహతి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ మహిళల్లో సంభవించే ప్రాణాంతక వ్యాధి అని,మనదేశంలో ప్రతి 9నిమిషాలకు ఒక మహిళా సర్వైకల్ క్యాన్సర్‌తో మరణిస్తున్నారని తెలిపారు.9 నుంచి 14సంవత్సరాల బాలికలకు వ్యాక్సినేషన్ చేయడం ద్వారా భవిష్యత్తులతో ఈ క్యాన్సర్ బారిన పడకుండా సులభంగా కాపాడుకోవచ్చని డాక్టర్ మహతి పేర్కొన్నారు. రోటరీ చౌదరి మాట్లాడుతూ మంగళగిరి రోటరీ క్లబ్ వారు మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని అభినందించారు.పైలట్ ప్రాజెక్టుగా మున్సిపల్ హైస్కూల్లో ప్రారంభించిన ఉచిత సర్వైకన్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ ను విద్యార్థినులు వినియోగించుకోవాలని కోరారు.



## పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక

తాడేపల్లి,జూలై 15,ప్రభాతవార్త : తాడేపల్లి బ్రహ్మానందపురం కేసి వర్స్ హైస్కూల్లో పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది.10వ తరగతి 1987..1988బ్యాచ్‌ల గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకోవడం జరిగింది .ఎక్కడెక్కడో దూరప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థిని విద్యార్థులు హాజరై ఒకర్ని ఒకరు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొంటూ అప్యాయంగా పలకరించుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన ప్రధానోపాధ్యాయులు తాడిబోయిన నాగేశ్వరరావు,(టిఎన్ఆర్ మాస్టారు)ని పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరూ కలసి దుశ్శాలువా,జ్ఞాపిక,పూలమాలలతో చదువు నేర్పిన గురువును సత్కరించుకున్నారు. ఐస్‌క్రీమ్‌లు అమ్మినటువంటి తాతారావు బాబాయ్‌ని స్కూల్ అటెండర్(స్వీపర్) గా పనిచేసిన గణేష్ లను సన్మానించుకోవడం జరిగింది. బెజ్జం రామకృష్ణారావు...షౌకత్ ఆలీఖాన్,పెరవలి మరియదాసు ,కెలావత్ బిక్నా,సిరిపల్లి సంజీవరావు,వై.మెన్ పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు...కుంచాల శ్రీనివాసరావు,ఏనుగుల సుబ్బారావు,రామాంజనేయులు,మేకల ప్రసాద్,యాకోబు,ఎండి సాధిక్,సూర్య ప్రకాష్,కస్తూరి అరవింద్ కుమార్,అబ్బూరి శ్రీనివాసరావు,మహిళలు : సీతామహాలక్ష్మి, బి.బి.శంషాద్,రమాదేవి,కృష్ణవేణి,సౌభాగ్యం,రత్నప్రభ,విజయకుమారి,ధనలక్ష్మి,శివలీల,కిరణ్మయి, ఉల్ఫా మరియమ్మ,ప్రేమావతి,హేమావతి,తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థిని విద్యార్థులందరికీ జ్ఞాపికలను అందజేశారు.



## గురుపూర్ణిమ మహోత్సవాలు ప్రారంభం

గుంటూరు కల్చరల్,జూలై 15,ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని శ్రీసాయినాథ సన్నిదానంలో గురుపూర్ణిమ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.సాప్తాహిక కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజైన సోమవారం ఉదయం 6గంటలకు సాయినామ సాప్తాహిక కార్యక్రమ ప్రారంభంలో అఖండదీప ఆవిష్కరణ జరిగింది.అనంతరం సాయినాధునికి పంచామృతాభిషేకం,అర్చనలు జరిగాయి. అంగలకుదురు భక్తబృందంచే గురుపూర్ణిమ రోజు వరకు అఖండ సాయినామ సంకీర్తన జరుగుతుంది.కార్యక్రమాలను గౌరవాధ్యక్షుడు యడ్లపాటి అశోక్‌కుమార్,అధ్యక్షులు వడ్లమూడి శివరామకృష్ణయ్య,మొవ్వ సంజీవరావు,ఆవుల అప్పారావు తదితరులు పర్యవేక్షిస్తున్నారు.మంగళవారం సాయినాధునికి నాగవల్లీ దళార్చన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



## ఆంధ్రా ముస్లిం కళాశాల విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,జూలై 15,ప్రభాతవార్త : ఇటీవల నాగార్జున విశ్వవిద్యాలయం విడుదల చేసిన 4వ సెమిస్టర్ బిఏ,బికామ్,బిఎస్సీ ఫలితాల్లో ఆంధ్ర ముస్లిం కళాశాల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ అయిన మాజీ ఎమ్మెల్యే సుభాని తెలిపారు.సోమవారం కళాశాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సుభాని మాట్లాడుతూ తమ విద్యార్థులు ఇటీవల నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించిన డిగ్రీ పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ రెహమాన్ మరియు డైరెక్టర్ డాక్టర్ మస్తాన్‌వలీ,ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ షహీనాబేగం విద్యార్థులను అభినందించారు,



## బ్యాడ్మింటన్‌లో సుమేద విద్యార్థిని ప్రతిభ

గుంటూరు విద్య,జూలై 15,ప్రభాతవార్త : స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో 51వ జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ లో అండర్ 11 బాలికల విభాగంలో సింగిల్స్,డబుల్స్‌లో ప్రధమస్థానం సాధించిన సుమేత హైస్కూల్ విద్యార్థి "సంకటి సాయి అక్షర"ని ఘనంగా అభినందించారు.ఈనెల 13,14తేదీల్లో తాడేపల్లిలో జరిగిన ఈ పోటీల్లో జిల్లాస్థాయి లో అనేకమంది పోటీదారులను అదిగమించి ప్రధమస్థాయి సాధించడం గర్వకారణం అని స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టారు రాంబాబు,పిఈటీ కిరణ్‌రెడ్డి,విద్యార్థిని తల్లిదండ్రులు సంకటి దుశ్యంత్ రెడ్డి,ప్రశాంతి,తాత గుజ్జుల జయరామిరెడ్డి,విద్యార్థులు పాల్గొని అభినందించారు.



## 'కావాలనే టార్గెట్ చేయడం బాధాకరం'

గుంటూరు విద్య,జూలై 15,ప్రభాతవార్త : కొని సంఘాల నాయకులు కావాలనే టార్గెట్ చేయడం బాధాకరమని గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.అలసత్వం పాటించిన కేవలం అతి కొద్దిమంది ఉపాధ్యాయులకు మాత్రమే డిప్యూటీ ఎడ్యుకేషనల ఆఫీసర్‌గా తగు సూచనలు చేయడం జరిగిందని,గుంటూరు ఉప విద్యాశాఖ అధికారిగా ఇంతవరకు ఎటువంటి చర్యలు గైకొనలేదని పేర్కొన్నారు.ఉపాధ్యాయులను తక్కువగా చూడటం కానీ పరుష పదజాలం వాడటం కానీ చేయలేదని,విధుల్లో భాగంగానే నేను తనఖీలు నిర్వహిస్తూ వస్తున్నానని,కేవలం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అధికారిని కాబట్టే నన్ను కావాలని కొన్ని సంఘాల నాయకుల టార్గెట్ చేస్తున్నారని ఇది ఎంతో బాధాకరమైన విషయం అని గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తగు వివరణ ఇస్తూ పేర్కొన్నారు.

## అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి : జిఎంసి కమిషనర్ కీర్తి

గుంటూరు నగరపాలక సంస్థ,జూలై 15,ప్రభాతవార్త : ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని,నగర కమీషనర్ వ్యక్తిగత సెలవులోఉన్నప్పుడు ఆయా విభాగాధిపతులు తమ విభాగ పనితీరు పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని నగర కమీషనర్ కీర్తి చేకూరి జిఎంసి విభాగాధిపతులపై అసహనం వ్యక్తంచేశారు.సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల సమావేశ మందిరంలో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,పారిశుద్యం,పట్టణ ప్రణాళిక విభాగం నుండి ఇవ్వాల్సిన అనుమతులు,విభాగాల వారీగా పెండింగ ఫైల్స్‌పై కమీషనర్ అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకునే అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని,విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడం సరికాదన్నారు.నగర కమీషనర్ శెలవులో ఉన్నప్పుడు ఆయా విభాగాధిపతులు తమ విభాగ పనితీరును మరింతశ్రద్ధగా పర్యవేక్షణ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.గతవారం విభాగాధిపతుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు రోజువారి వర్క్ రిపోర్టు ఫోటోలతో అందించాలని ఆదేశించారు.విభాగాల వారీగా ప్రజాసేవలు,సమస్యలకు సంబంధించిన ఫైళ్ళ పరిష్కార జాప్యంపై సమీక్షించి,పెండింగ్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.గతంలో నగరపాలక సంస్థలో జరిగిన పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం జరిగిందని,రాష్ట్ర విజిలెన్స్ శాఖ నుంచి ఆయా పనులపై సమగ్ర నివేదిక అందించాలని లేఖ పంపారన్నారు.కేవలం కిందిస్థాయి అధికారులు రిమార్కులతో సిఫార్స్ చేయాల్సిన అవసరం లేదన,అనుమతుల కోసం తమకు సిఫార్స్ చేసే ముందే తప్పనిసరిగా సదరుఫైల్స్‌కి సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని,పనులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు.ప్రజా అవసరం దృష్ట్యా మాత్రమే అభివృద్ధి పనుల సిఫార్స్ ఉండాలన్నారు.సమావేశంలో అదనపు కమీషనర్ కె.రాజ్యలక్ష్మి,డిప్యూటీ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్,సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్,ఎస్‌ఈ శ్యాంసుందర్,సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా,ఎంహెచ్ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరు ఎంఇఓగా రమణయ్య

గుంటూరు విద్య,జూలై 15,ప్రభాతవార్త : గుంటూరు తూర్పు పశ్చిమ నియోజకవర్గాల మండల విద్యాశాఖ అధికారిగా ఎస్ఎంకెపి ఎస్పీకే పాతగుంటూరు పులిపాక ఉన్నత పాఠశాల గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు రమణయ్యను నియమిస్తూ గుంటూరు జోన్ పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు బి.లింగేశ్వరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.మొన్నటి వరకు విద్యాశాఖ అధికారిగా పనిచేసిన వి.వేంకటేశ్వరరావు జూన్ 30న రిటైర్ కావడంతో ఆ పోస్టు ఖాళీ అయింది.దీనితో జూలై 1వ తేదినుంచి ఎవర్ని నియమించలేదు.ఈ నేపథ్యంలో ఎఫ్ఏసి బాధ్యతలతో ఆ పోస్టును బి.వి.రమణయ్యతో భర్తీ చేశారు.



## తెలుగు నాటకరంగ మూలస్థంభాలు.. పుస్తకావిష్కరణ

గుంటూరు కల్చరల్,జూలై 15,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజస్వామి కళావేదికపై అజోవిభో కంధాళం ఫౌండేషన్ సంస్కృతి సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ సంయుక్తాధ్వర్యంలో డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు,వాడ్రేవు సుందరరావు రచించిన నాటకరంగ మూల స్తంభాలు రచయితలు,నటులు,దర్శకులు,సాంకేతిక నిపుణులు పరివర్థిత ప్రతి పుస్తకావిష్కరణ సభ జరిగింది.సభకు అజోవిభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజ్యోత్స్నుల సత్యనారాయణ అధ్యక్షత వహించారు.సంస్కృతి అధ్యక్షులు సర్రాజు బాలచందర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.సభలో ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్,సినీ,రంగస్థల రచయిత బుర్రా సాయిమాధవ్,నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు,రంగస్థల సినీనటుడు,రచయిత,దర్శకుడు వైఎస్ కృష్ణేశ్వరరావు,రంగస్థల నటుడు,దర్శకుడుని భానపూడి సుబ్బరాజు రచయితలు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు,వాడ్రేవు సుందర్రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.సభలో రచయితలను ఘనంగా సత్కరించారు.

july 16MN 6 PG-GNT.qxd:july 16MN 6 PG-GNT.qxd 01/01/01 7:07 AM Page 1



## వైకాపా ఐదేళ్ల పాపాలే నీటి సరఫరాకు శాపాలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

-15 రోజుల్లో చిలకలూరిపేట ప్రజలకు ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా మంచినీరు
ఎన్టీఆర్ సుజల పథకం, రెండు మంచినీటి చెరువులను పరిశీలించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జులై15,ప్రభాతవార్త: రాష్ట్రంలో గడిచిన ఐదేండ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన పాపాలే తాగునీటి సరఫరా విషయంలో శాపాలై ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన తాగునీటి ప్రాజెక్టులను పడకేయించడం, కనీసం నీటి నాణ్యత పరీక్షల్ని పట్టించుకోకపోవడం వల్లనే ఇప్పుడు సమస్యలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్



సుజల పథకం, పట్టణానికి తాగునీరు అందించే పాతచెరువు, కొత్తచెరువును సోమవారం ఆయన పరిశీలించారు. చెరువుల్లో జలాలు రోజురోజుకు తగ్గుముఖం పడుతుండటం, ఉన్న ఆరాకొరా నీరు కాస్త రంగుమారి కలుషితంగా ఉండటంతో తీసుకోవల్సిన చర్యలపై కమీషనర్‌కు,డిఈకి ప్రత్తిపాటి దిశానిర్ధేశం చేశారు. ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు 23 రోజుల లోపు అవసరాలకే సరిపోతాయని, అంతలోపు ప్రత్యామ్నాయాలు కూడా అన్వేషించాలన్నారు. తెలుగుదేశం గత ప్రభుత్వ హయంలో షుమారు రూ 5 కోట్లతో నిర్మించిన ఎన్టీఆర్ సుజల పథకాన్ని వైసిపి నిర్వీర్యంచేయడం వల్లనే ఇలాంటి దుస్థితి దాపురించిందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలో 25 అవుట్‌లెట్



పాయింట్లు పెట్టి పట్టణంలో పేదలకు రూ 2కే 20 లీటర్ల సురక్షిత మంచి నీటిని సరఫరా చేసే ప్లాంట్‌ను ఐదేండ్లుగా పాడుపెట్టారని ప్రత్తిపాటి మండిపడ్డారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే పనిచేయడం కూడా మొదలుపెట్టిన ప్లాంట్‌ను మూలన పడవేయడం దారుణం కాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఆ ప్లాంట్ దుస్థితి చూడలేక మధ్యలో రూ 20లక్షలు పెట్టి మరమ్మత్తులు చేయించి వాడుకలోకి తెస్తానన్నా అడ్డుకున్నారని మండిపడ్డారు. అడ్డుకోవడమే కాక పోలీసుల దౌర్జన్యంతో పాటు తమ పార్టీ నాయకులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారని, ఆ కేసు ఇప్పటికి ఉందన్నారు. నరసరావుపేట వెళ్లి బెయిల్ తెచ్చుకోవలసిన దుస్థితి ఆనాడు సృష్టించారన్నారు. అన్ని దుర్మార్గాలకు అవినీతి మంత్రి ఒడిగట్టారని ప్రత్తిపాటి అన్నారు. వైసిపి ప్రభుత్వ తప్పిదాలు, వైఫల్యం కారణంగా చిలకలూరిపేట ప్రజలకు మరో 45 రోజులు నీటి కష్టాలు తప్పవని, ఉన్నంతలో మెరుగైన నీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రత్తిపాటి వివరించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్‌కు రూ 15లక్షలతో మరమ్మత్తులు చేయించి 15 రోజులలో అందుబాటులోకి తెస్తామని, రూ2కే 20లీటర్ల సురక్షితమైన మంచినీటిని అందిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. చెరువునీటి విషయమై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్యదర్శి సాయి ప్రసాద్‌తో ఇప్పటికే మాట్లాడటం జరిగిందన్నారు. సాగర్ కుడి కాలువద్వారా 5 టిఎంసిలు విడుదల చేసి ముందు తాగునీటికి నీరు వదలాలని కోరినట్లు తెలిపారు. చిలకలూరిపేట, వినుకొండతో పాటు నీటి కొరత ఉన్న ప్రాంతాలకు సరఫరా చేయాలని కోరామన్నారు. చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి అమృత పథకాన్ని పూర్తిచేస్తే చిలకలూరిపేట పట్టణానికి శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. నాటి అవినీతి మంత్రి విడదల రజినికి 6నెలల ముందు చెరువుకు నీళ్లు పెట్టడం చేతగాలేదన్నారు. దాని కారణంగానే ప్రజలకు మంచినీరు కరువయ్యాయని అన్నారు. పట్టణంలో పారిశుధ్యం, చివరకు వీధి దీపాలు కూడా లేకుండా పోయాయన్నారు. మంత్రిగా ఉండి ఇంత ఘోరంగా వైఫల్యం చెందినటువంటి అసమర్ధపు అవినీతి మంత్రి అని ఎద్దేవా చేశారు. పారిపోయిన వారి గురించి మాట్లాడుకోవడం కూడా వృధా అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగాచే చంద్రబాబు మొదటి నెల రోజుల పాలన సూపర్‌హిట్ అని, మేనిఫెస్టోలో ఏదైతే చెప్పారో దానికనుగుణంగా అమలు చేస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. ప్రతిపక్షాలు చెప్పినట్లు చెప్పిన మాటకు భిన్నంగా ఉండే అవకాశం లేదన్నారు. దశల వారీగా సూపర్‌సిక్స్ హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. 11 స్దానాలకు పరిమితమైనవారిని శాశ్వతంగా కనుమరుగయ్యే విధంగా ఇచ్చిన మాటమీద నిలబడి అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు.

### నూతన ప్రారంభం



చిలకలూరిపేట,జులై15,ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్‌వియస్‌సీవియస్ హైస్కూల్ రోడ్‌లో సోమవారం నూతనంగా ఏర్పాటుచేసిన వేద సురభిఫుడ్స్‌ను మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, రావెళ్ల రవికుమార్, కందుల రమణ,ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, కూనల ప్రమీల, చెంచుపున్నయ్య, అధినేతలు పాల్గొన్నారు.

## పల్లెలు ప్రగతిబాట పట్టేందుకు డిప్యూటీ సిఎం పవన్ కృషి :బాలాజీ

చిలకలూరిపేట,జులై15,ప్రభాతవార్త: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని మహాత్మాగాంధి అన్నారని, అటువంటి గ్రామాలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వఉపముఖ్యమంత్రి



పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమని, అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌళిక వసతులు కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ విశ్వసిస్తున్నారని తెలిపారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నారని బాలాజీ వివరించారు. రానున్న రోజులలో గ్రామల రూపురేఖలే మారిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో పంచాయితీలన్నీ నిధుల లేమితో అల్లాడాయని తెలిపారు. పంచాయితీలకు రావల్సిన నిధులు సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మగా పంచాయితీలకు చెందాల్సిన వాటాలను సైతం గత ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు.

## పసుమర్రు విద్యార్థినులకు ట్రిపుల్ ఐటిలో సీటున

చిలకలూరిపేట,జులై15,ప్రభాతవార్త: పసుమర్రులోని మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్ధినిలు ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారు. పాఠశాలకు చెందిన షేక్ అఫ్రోజహ నూజివీడు ట్రిపుల్ ఐటిలోను, షేక్ షీమాపర్‌హత్ ఒంగోలు ట్రిపుల్ ఐటిలోనూ సీట్లు



సాధించినందుకు సోమవారం సాయంత్రం పాఠశాల అవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యడవల్లి హనుమంతురావు వారికి జ్ఞాపికలు అందించిన అభినందనలు తెలియచేశారు. పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయురాలు అనసూయ విద్యార్ధినీలు ఇద్దరికి ఒక్కొక్కరికి వెయ్యిరూపాయిల వంతున నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తోట శివకుమార్, అప్పారావు, శంకర్రావు, షేక్ యాసిన్, ఆశాలత, శివకుమారి, వెంకటేశ్వర్లు, ఖాదర్‌మస్తాన్, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల తల్లిదండ్రుల కమిటి ఛైర్మన్, సభ్యులు అభినందనలు తెలియచేశారు.

## మోడీ పాలనలో ప్రతిదినం రాజ్యాంగ హత్యాదినమే : రాధాకృష్ణ



చిలకలూరిపేట,జులై15,ప్రభాతవార్త: దేశంలో అత్యవసర పరిస్దితి ప్రకటించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 25వ తేదిని రాజ్యాంగ హత్యాదినంగా బిజెపి ప్రభుత్వం ప్రకటించడం దెయ్యాలు వేదాల వల్లించినట్లుగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ విమర్శించారు. మోడీ 10సంవత్సరాల పాలనా కాలంలో ప్రతిదినం రాజ్యాంగ హత్యాదినమే అయినప్పుడు జూన్ 25వ తేదీని రాజ్యాంగ హత్యాదినంగా ప్రత్యేకంగా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ 10 సంవత్సరాల పాలనా కాలంలో రాజ్యాంగ వ్యవస్దలన్నీ పూర్తిగా నిర్వీర్యం చేసి పత్రికా రంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని తమకు వ్యతిరేకంగా మాట్లాడే ఏ పార్టీ నాయకుడైనా, ఉద్యమ కారులను అక్రమ కేసులలో ఇరికించి దేశంలో ప్రతిరోజు భయోత్పాతాన్ని సృష్టిస్తున్న బిజెపి పాలకులకు ఇందిరాగాంధిని విమర్శించే అర్హత లేదని అన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## సమస్యలు పరిష్కరించి ప్రగతిని సాధించాలి : కలెక్టర్

నరసరావుపేట, జూలై 15 ప్రభాతవార్త : సమస్యలు పరిష్కరించి ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ మొత్తం



96 ఫిర్యాదులు వచ్చాయన్నారు. డిఆర్‌డిఏ పి.డి., వివిధశాఖల అధికారులు ప్రజల నుండి వచ్చిన సమస్యలపై స్పందించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించవద్దన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు.

**సిపిఐ వినతిపత్రం...**

ఎస్ఆర్‌కెటి వద్ద డంపింగ్‌యార్డును అక్కడి నుండి తొలగించాలని సిపిఐ నాయకులు కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, సైదా తదితరులు పాల్గొని మాట్లాడారు. గతంలో డంప్‌యార్డు తరలింపుపై ఎన్నోమార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. డంప్‌యార్డులో వ్యర్థాలను తగులపెట్టడం వలన భరించలేని దుర్గందం, పొగ వచ్చి రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలు సైతం ప్రమాదానికి గురవుతున్నాయని నాయకులు తెలిపారు.

**జగనన్న కాలనీలకు బి.ఆర్.అంబేద్కర్ కాలనీలుగా నామకరణం చేయాలి...**

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాలనీలుగా నామకరణం చేయాలని మాలమహానాడు నాయకులు గోదా జాన్‌పాల్ కోరారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## జిల్లా ఎస్పీగా కంచి శ్రీనివాసరావు బాధ్యతల స్వీకారం

నరసరావుపేట, జూలై 15 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎస్పీగా కంచి శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు పల్నాడు



జిల్లా ఎస్పీగా అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబునాయుడు డిజిపి ద్వారకా తిరుమలరావుకు కృతజ్ఞతలు తెలిపారు. చారిత్రాత్మకమైన పల్నాడు జిల్లాకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత పల్నాడులో శాంతిభద్రతల సమస్యలు వచ్చాయన్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్పీ మల్లికా గార్గ్ సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించారన్నారు. జిల్లాలో సమస్యలను, పరిస్థితులను అవగాహన చేసుకొని చట్ట పరిధిలో వాటిని పరిష్కరిస్తామన్నారు. చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించేవారిపట్ల తమ వైఖరి కఠినంగా ఉంటుందన్నారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ వాడకంపై యాంటిడ్రగ్ కాంపెయిన్ చేస్తామన్నారు. సి.సి.కెమేరాల పునర్ వ్యవస్థీకరణ చేసి నేరాల నియంత్రణకు చర్యలు ఉంటాయన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వాటిని ఆధారాలతో కోర్టులో నిరూపిస్తామన్నారు. ప్రజలు అనవసరమైన వదంతులు, రెచ్చగొట్టే మాటలు విని ఘర్షణలకు దిగవద్దన్నారు. ప్రజా సేవకు జిల్లా పోలీస్ సిద్ధంగా ఉంటుందని ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు.

**గుంటూరు రేంజ్ ఐజీ, జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ ...**

గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబులను సోమవారం ఎస్పీ కంచి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ఇతరశాఖల అధికారులను కలుపుకొని పోలీస్‌శాఖ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్, రెవిన్యూ, జిల్లా ప్రముఖులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

నరసరావుపేట, జూలై 15 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు. స్థానిక శివునిబొమ్మ సెంటర్ నుండి ఈ కార్య క్రమం ప్రారంభమైంది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కార్యక్రమంలో పాల్గొని



ప్రత్యేక పూజలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఎంతో మహిమకలిగిన దేవతామూర్తి అని తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు సుఖ సంతోషాలను, రైతులకు పుష్కలంగా పంటలను అందించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ప్రతి ఏడాది సాంప్రదాయంగా ఆషాడమాసంలో అమ్మవారికి సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలలో తనను భాగస్వామిని చేసిన ఆలయ కమిటీ సభ్యులకు, ఆర ్యవైశ్య ప్రముఖులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, రెడ్‌క్రాస్ ప్రతినిధి బత్తుల మురళీ, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కెరిడ్జి పాఠశాల విద్యార్థులకు బహుమతులు

నరసరావుపేట, జూలై 15 ప్రభాతవార్త : నరసరావుపేటలోని కెరిడ్జి అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక పోటీలలో పాల్గొని బహుమతులు సాధించారు. వివరాలను పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలియజేశారు. రంగస్థలి ఆధ్వర్యంలో పల్నాడు కల్చరల్ కార్నివాల్




2024 పోటీలను టౌన్‌హాల్లో నిర్వహించారు. ఈ పోటీలకు పల్నాడు జిల్లా ఉన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక విభాగంలో జరిగిన నృత్య పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో కెరిడ్జి పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను చూపి బహుమతులను గెలుచుకున్నారు. విద్యార్థులకు ప్రముఖ సినీనటులు రఘుబాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ప్రముఖ నాటక కర్త గుమ్మడి గోపాలకృష్ణ బహుమతులను అందించారు. స్కూల్ ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బర్నబాస్, హేమంత్, గోపి, చిన్నపరెడ్డి, వెంకట్, జ్యోతి తదితరులు విద్యార్థులను అభినందించారు.

## శకుంతల వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రొంపిచర్ల, జూలై 15 ప్రభాతవార్త : శకుంతల వైద్యశాల ఆధ్వర్యంలో రెండు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వివరాలను ఎం.డి. ఐలా శ్రీనివాస్ సోమవారం తెలియజేశారు. కట్టుబడివారిపాలెం, యక్కలవారిపాలెం, మోపూరువారిపాలెం గ్రామాలలో ఉచిత వైద్యసేవలను అందజేశారు. సీజనల్, శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ పి.ఎన్.దత్తు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ ఐలా శ్రీనివాస్ వైద్యసేవలను అందజేశారు. ఉచిత వైద్య శిబిరానికి 125 మందికి పైగా రోగులు హాజరయ్యారు. వారి సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. 24 గంటల కడుపునొప్పి, కడుపులోకి పొరపాటున వెళ్ళిన వస్తువులను వెలికితీయడం తదితర అత్యవసర సేవలకు తమ హాస్పటల్ అందుబాటులో ఉంటుందని డాక్టర్ ఐలా శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## వర్షంతో క్రికెట్ పోటీకి అంతరాయం

నరసరావుపేట టౌన్, జూలై 15 ప్రభాతవార్త : పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ మైదానంలో సోమవారం మెన్ అండర్-16 అంతర్‌జిల్లాల పోటీలు సోమవారం నిర్వహించారు. కడప -చిత్తూరు జిల్లాల జట్ల మధ్య క్రికెట్ పోటీ జరిగింది. చిత్తూరు జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. కడప జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 35 పరుగులు చేసింది. సాయిసాకేత్ 25 పరుగులు చేశారు. వర్షం రావడంతో ఆటను నిలిపివేశారు. క్రికెట్ పోటీలను ఏసిఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావులు పోటీలను పర్యవేక్షించారు.

## బంజారా జాతుల ఉన్నతికి రాంబాబునాయక్ కృషి అభినందనీయం: ఎమ్మెల్యే జీవి

వినుకొండ,జులై15,ప్రభాతవార్త: బంజారా విద్యార్ధినీ,విద్యార్థులు కృషి,పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆల్ ఇండియా బంజారా సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు జటావత్ రాంబాబునాయక్ అన్నారు. ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పుట్టిన

**రాంబాబునాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిఎస్సీ అభ్యర్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ బంజారా విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలి**

రోజు వేడుకల్లో భాగంగా రాంబాబునాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిఎస్సీ పరీక్షకు స న్నద్ధమవుతున్న పేద బంజారా విద్యార్థులకు స్కాలర్‌పిప్‌లు పంపిణీ కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న అవ్వారు ఫంక్షన్‌హాలులో జరిగిన ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, సువర్ణ కుటీర్ ఎండి మర్రి సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బంజారా నాయకులు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జీ.వీ,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు చేతుల మీదుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాంబాబునాయక్ చేస్తున్న సేవా కార్యక్రమాలతో అనేక మందికి ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. విద్యార్థులు జీవితంలో వచ్చే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు, గ్రామానికి,దేశానికి,జాతికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమానికి హాజరైన బంజారా నాయకులు పలువురు మాట్లాడుతూ దాతృహృదయంతో రాంబాబునాయక్ చేస్తున్న సేవా



కార్యక్రమాలు ఎంతో ప్రసంశనీయమని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసి బంజారా జాతుల ఉన్నతికి దోహదపడాలని అభినందించారు. రాంబాబునాయక్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు స్ఫూర్తిదాయకంగా ఉన్నారని, బంజారాల ఐక్యతకు, అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. బంజారా జాతి విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రమశిక్షణ, సామాజిక స్పృహ ఇప్పటి నుంచే అలవర్చుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి సన్మానించారు. విద్యార్థులు పలువురు మాట్లాడుతూ తమ భవిష్యత్ కోసం ఆర్థిక సాయం అందించడంతోపాటు అనేక విధాలుగా అండగా ఉంటున్న రాంబాబునాయక్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొల్లాపల్లి, ఈపూరు, శావల్యాపురం, నూజెండ్ల,వినుకొండ పట్టణం,వినుకొండ మండలంలోని బంజారా నాయకులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

నూజెండ్ల,జులై15,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయం నందు ఈవోపిఆర్డి రవికుమార్ అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు సమీక్ష, సమావేశం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడివో టి. వీరభద్రాచారి పాల్గొన్నారు. ఓడిఎఫ్ ప్లస్ సర్వే, శానిటేషన్, సీజనల్ వ్యాదులు మొదలగు వాటిపై సమీక్ష జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## 'శ్రీదత్త' ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఈపూరు,జులై15,ప్రభాతవార్త: శ్రీ దత్త సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ వినుకొండ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన ఈపూరు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,ప్రముఖ గుండె వ్యాదుల వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, సాధారణ వ్యాదులు వైద ్య నిపుణులు డాక్టర్ చల్లా వెంకటేశ్వరావుల వైద్య బృందం పాల్గొన్నారు. శిబిరానికి 207 హాజరు కాగా వారికి ఉచితంగా బీసీ, షుగర్, ఈజీజీ తదితర పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రస్తుతం డెంగ్యూ, అతిసారం వంటి సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. శ్రీ దత్త సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ వినుకొండ నందు అన్ని రకాల వైద్య సేవలు తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందని ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ భవాని, మర్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సుబ్బారావు, వైద్యులు సాతులూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అంధుల పాఠశాలలో అన్నదానం

నకరికల్లు, జూలై 15 ప్రభాతవార్త : ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు జన్మదిన వేడుకలను సంఘం నాయకులు సోమవారం పట్టణంలో నిర్వహించారు. స్థానిక అంధుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ శంకరరావు బిసిల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలియజేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారని తెలియజేశారు. విద్యార్థులకు అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషమన్నారు. బిసి కమ్యూనిటీహాల్ నిర్మించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాదుగున్నల శ్రీను, మురళి, బాలాజీ, ఆంజనేయులు, మంగయ్య, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి రహిత రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దుతాం : కొమ్మాలపాటి

నరసరావుపేట, జూలై 15 ప్రభాతవార్త : గంజాయి రహిత రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దుతామని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడారు. గత వైకాపా సర్కార్ రాష్ట్రాన్ని గంజాయి హబ్‌గా మార్చిందన్నారు. ఐదేళ్ళ నుండి నిన్న మొన్నటి వరకు వైకాపా నాయకుల కనుసన్నల్లో గంజాయి అక్రమ రవాణా జరిగిందన్నారు. ధనదాహంతో విద్యార్థుల భవిష్యత్తును, వారి జీవితాలను పణంగా పెట్టి అప్పటి నాయకులు గంజాయితో వ్యాపారం చేశారన్నారు. గడిచిన ఐదేళ్ళ కాలంలో మైనర్ బాలుర పాఠశాలలు, కళాశాలలను లక్ష్యంగా పెట్టుకొని మత్తు పదార్థాలను విక్రయించారని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు, హోంశాఖామంత్రి వంగలపూడి అనితలు రాష్ట్రంలో గంజాయిని తరిమికొట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాల వ్యవహారంలో కఠినచర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ సూచించారు.



## మాచర్లలో జోరు వర్షం

మాచర్ల, జూలై 15 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో సోమవారం జోరువాన కురిసింది. రెండు గంటలపాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు జోరు వానను సైతం లెక్క చేయక లోతట్టు ప్రాంతాల్లోని వార్డుల్లో పర్యటించి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. వర్షపునీరు నిలిచిపోయిన చోట చర్యలు చేపట్టి నీరు పారుదల జరిగేలా చూశారు.



**మున్సిపల్ కుళాయి నీరు తాగొద్దు: కమిషనర్ వెంకటదాసు**

పట్టణ వాసులు మున్సిపల్ కుళాయి నీరు తాగవద్దని కమిషనర్ వెంకటదాసు సూచించారు. అలాగే కూరగాయలు, బియ్యం కడగడానికి కుళాయి నీటిని వినియోగించవద్దని చెప్పారు. కుళాయి నీరు తాగునీటికి, వంటకు ఉపయోగించవద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నీటిలో తాగాల్సి వస్తే బాగా కాగబెట్టి చల్లార్చి వడపోసి తాగాలని సూచించారు.



## సేవా కార్యక్రమాలతో అత్మసంతృప్తి : ఎన్నారై శ్రీనివాసరావు

యడ్లపాడు, జులై 15, ప్రభాతవార్త : మానవ జీవితంలో ఆత్మసంతృప్తికి మించినది వేరొకటి ఉండదు. అటువంటి సంతృప్తి ఒక్క సేవాకార్యక్రమాలలోనే సాధ్యమవుతుందని ఎన్ఆర్ఐ బి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలోని యూపి పాఠశాలలో వంకాయలపాడు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బోయ పాలెం గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త మరియు అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు వడ్డేపల్లి శివనాగేశ్వరరావు విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాల పంపిణీ నిర్వహించిన కార్యక్రమంలో అయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ నిర్వహించి ప్రసంగించారు. ఆర్థిక స్తోమత లేని కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని, వారికి నోట్‌పుస్తకాల అవసరం ఎంతైనా ఉంటుందని, వాటిని గుర్తించి ఇవ్వటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమానికి వంకాయలపాడు పాఠశాల హెచ్ఎమ్ జె రవి అధ్యక్షత వహించారు. 8నుండి10వ తరగతి చదివే 102 విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు, 6నుండి7వ తరగతి విద్యార్థులు రెండు నోట్స్ బుక్సు, పెన్‌లు, పెన్సిల్స్, స్కేల్స్, ఎరైజర్‌లు, 1నుండి5విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్సిల్స్, రబ్బర్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో దాత అమ్మ ఫౌండేషన్‌నిర్వాహకులు వడ్డేపల్లి శివనాగేశ్వరరావు, వి పెద్ద అంకమ్మరావు, వి చక్రవర్తి, పాఠశాల ఉపాధ్యాయులు వీరాస్వామి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 'నాణ్యమైన సరుకులను అందించటమే ప్రభుత్వ లక్ష్యం'

యడ్లపాడు, జులై 15, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రజలకు చౌకదుకాణాల ద్వారా నాణ్యమైన సరుకులను అందించటమే ప్రధాన లక్ష్యమని, రేషన్ కార్డుదారులకు అందరికీ సరుకుల పంపిణీ చేయటం జరుగుతుందని మండల టీడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని చెంఘీస్ఖాన్‌పేట గ్రామంలోని 7వ నంబరు చౌకదుకాణాన్ని సోమవారం అయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఇటీవలే ఈ దుకాణానికి గ్రామానికి చెందిన డి అపర్ణను నియమించటం జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈనాదుల అంజనేయులు, మాజీ అధ్యక్షులు పూజల సుబ్బారావు, డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## 'కిశోర బాలికలు బలమైన ఆహారం తీసుకోవాలి'



యడ్లపాడు, జులై 15, ప్రభాతవార్త : కిశోర బాలికలు బలమైన అహారం తీసుకోవాలని నాదెండ్ల ప్రాజెక్టు ఏసిడిపిఓ నిర్మల రాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో మిషన్ శక్తి కార్యక్రమంలో నిర్వహించిన కిషోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషోర బాలికలకు రక్తహీనత లేకుండా చూసుకోవాలని, రక్తహీనత లేకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, కాగా బాల్యవివాహాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వయస్సు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. అలాకాకుండా బాల్యవివాహాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివపార్వతి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థులకు యూనిఫాం పంపిణీ

కారంపూడి, జులై 15 ప్రభాతవార్త: ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పంపిణీ చేసిన విద్యాకానుక యూనిఫాంను మండలంలోని చింతపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం అందజేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, గమిడి పూర్ణయ్య, ఉన్నం మల్లికార్జునరావు, నేలపాటి శివయ్య, రామారావు, శ్రీనివాసరావు, టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు వేల్పుల ఆజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండానాయక్ పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల వేదికకు అధికారుల డుమ్మా
## తూతూ మంత్రంగా కొనసాగింపు

కారంపూడి, జులై 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉండే ప్రజల సమస్యను తెలుసుకొని వాటి పరిష్కారానికి తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల వేదికకు అధికారులు డుమ్మా కొట్టారు. మండలంలో వివిధ శాఖల అధికారులు విధులు నిర్వహిస్తున్నా కేవలం నలుగురు అధికారులు మాత్రమే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుంచి, మధ్యాహ్నం ఒంటిగంట వరకు అన్ని శాఖల అధికారులతో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో పాల్గొని ఉన్నతాధికారుల సూచనలను పాటిస్తూ గ్రామాల్లోని ప్రజల వద్ద నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి, పరిష్కార మార్గం చూపాల్సిన అధికారులు ఉన్నా మండలంలోని అధికారులెవరూ పాటించకుండా తూతూమంత్రంగా కొనసాగిస్తున్నారు.



## నిత్యావసర సరుకుల విక్రయ కేంద్రం ప్రారంభం

దుర్గి, జులై 15, ప్రభాతవార్త : రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దుర్గిలో సోమవారం దాల్‌మిల్లర్స్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో కందిపప్పు, బియ్యం తక్కువ ధరకు అందించేందుకు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. దుర్గిలోని అడిగొప్పల చైతన్య గోదావరి బ్యాంక్ దగ్గర కందిపప్పు, బియ్యం విక్రయ కేంద్రాన్ని సియస్‌డిటి మురళీ, డిప్యూటీ తహశీల్దారు ఫణికుమార్‌లు ప్రారంభించారు. కేజీ కందిపప్పు



రూ.120లకు, కేజీ బియ్యం రూ.49లకు అందిస్తున్నారని ఈ అవకాశాని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దాల్‌మిల్లు అసోసియేషన్ సభ్యులు కసులవాయ ప్రసాద్‌రావు, కృష్ణ, స్వామి శ్రీనివాసరావు, గాదె శ్రీనివాసరావు, వేముల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## టాయిలెట్స్ కొరతతో విద్యార్థినుల ఇక్కట్లు

అమృతలూరు, జులై 13, ప్రభాతవార్త: అమృతలూరు జడ్పీ హైస్కూల్ ప్లస్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినిలకు సరిపడా టాయిలెట్స్ లేకపోవడంతో వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్‌లో సుమారు 400మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 200మంది వరకు విద్యార్థినిలు ఉన్నారు. అయితే బాలికలకు రెండు టాయిలెట్స్ ఉండడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్‌లో కొత్తగా రెండు టాయిలెట్స్ నిర్మాణంలో ఉన్నాయి, అవి ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియడం లేదు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని హైస్కూల్‌లో కొత్తగా నిర్మాణంలో ఉన్న టాయిలెట్స్ పూర్తి చేసి విద్యార్థుల సమస్య లేకుండా చూడాలని బాలికల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రిన్సిపాల్ వివరణ: స్కూల్‌లో చదువుతున్న బాలికలకు టాయిలెట్స్ కొరత పరిష్కారానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారని ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్‌ను వార్త విలేకరి వివరణ అడుగగా, కొత్తగా రెండు టాయిలెట్స్ నిర్మాణంలో ఉన్నవని అవి పూర్తి అయితే సమస్య ఉండదని తెలిపారు.

## అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ వహిస్తే సహించేదిలేదు

బాపట్ల, జులై15, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలపై అధికారులు అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ హెచ్చరించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. నిర్లిప్తంగా వ్యవహిరిస్తే సహించే దిలేదన్నారు. ప్రతి అర్జీని అధికారులు పరిశీలించాలన్నారు. తన పరిదిలో పరిష్కరించే అంశాలపై దృష్టి సారించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందక పోతే మరోకరితో విచారణ జరిపించాలని అదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చిత్తశుద్ధి, నాణ్యతా ప్రమాణాలతో పరిష్కరించాలన్నారు. రేపల్లె అర్డీవో పరిదిలో మూడు విద్యుత్ శాఖలో 2, మున్సిపాలిటిలో మరోకటి మిగిలిన అయా శాఖల్లో ఇప్పటికే 17 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకుసూచించారు. మీ వద్దకు వచ్చిన బాదితులకు సాధ్యమైనంత వరకు మీ పరిదిలో న్యాయం చేయాలన్నారు. అలా చేయలేకపోతే సాధ్యం కాదని వివరిస్తూ స్పష్టంగా చెప్పాలన్నారు. ఆర్ఓఆర్‌లో ఉన్న వివరాలు పూర్తి స్థాయిలో స్థిరంగా ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘిస్తే సహించేది లేదన్నారు. ఉపాది హామీ పదకం కింద పంట కాల్వలు, చెరువుల పూడికతీత పనులలో 100 రోజులు పని దినాలు తగ్గకుండా నిరుపేదలకు ఉపాధి చూపాలని అదికారులను అదేశించారు. నకిలీ విత్తనాల విక్రయాల పై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. వేటపాలంఎలో పశువులకు వైద్యం అందడం లేదనే ఆరోపణలపై అయన అరా తీసారు. డిప్యూటేషన్ పై విశాఖ జిల్లాకు వెళ్ళిన సదరు వైద్యాధికారి వేతనం నిలిపివేయాలని, తక్షణమే నోటీస్ జారీ చేయాలన్నారు. అనుమతులు లేకుండా జిల్లా అధికారులు బాపట్ల కేంద్రాన్ని దాటి వెళ్ళరాదని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. కుష్టు వ్యాది నిర్మూలన పై ఈ నెల 18వ తేది నుంచి ఇంటింటా పరిశీలన జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుంచి సుమారు 112 అర్జీలు నమోదు అయ్యాయి, తన పరిదిలో ఉన్న వాటిని అయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. తన పరిదిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు, జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు, ఆర్డీవో జి.రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కమీషనర్‌కు అభినందన

బాపట్ల, జులై15, ప్రభాతవార్త: బాపట్ల మున్సిపల్ కమీషనర్ వి.నిర్మల్‌కుమార్‌ను తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి తానికొండ దయాబాబు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నూతనంగా పదవీ బాధ్యతలు చెపట్టిన కమీషనర్ నిర్మల్‌కుమార్‌ను కలిసి పట్టణ సమస్యల గురించి వివరించారు. పట్టణంలో ప్రధానంగా మురికి కాలువల సమస్య, పారిశుద్యం, మంచినీటి సమస్యల పరిష్కార మార్గాల పై ఆయన చర్చించారు.



## ఈనాటి బిసీల గాంధీ కేశన శంకరరావు

మంగళగిరి, జూలై 15, ప్రభాతవార్త : ఆనాటి తెల్లదొరల బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కలిగించి, భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన మహాత్మాగాంధీ లా, ఈనాడు అణగారిన వర్గాలకు ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందిన బిసీలకు, నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించేందుకు పోరాడుతున్న మరో గాంధీ ఆంధ్రప్రదేశ్ బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు అంటూ గుంటూరు జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్ కొనియాడారు. స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో జూలై 15న కేశన శంకరరావు జన్మదిన వేడుకలను పారేపల్లి నేతృత్వంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ ఘనంగా నిర్వహించారు. సామాజిక మార్పుకోసం, బడుగుల ఆర్థిక విమోచన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి వారన్నారు. బిసీల ఆత్మగౌరవంతో తలెత్తుకు తిరిగేలా, వారి హక్కుల సాధనకోసం, సంక్షేమం అభివృద్ధి కోసం ఆహోరహం ఆయన ఉద్యమిస్తూనే ఉన్నారన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు బహుకరించారు. మధ్యాహ్నం అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, కేశన శంకరరావు జీవిత విశేషాలను పేదలు-బడుగుల కోసం ఆయన సాగించిన ఉద్యమాలు పోరాటాల గురించి పలువురు నాయకులు ప్రసంగించారు. సంఘం రాష్ట్ర నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధి శివరామ్ బాబాజీ కేశన ఫోటో ముద్రించి ఉన్న ప్రభుత్వ పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించారు. ఈ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి దానా గౌడ్, జిల్లా నాయకులు స్వాతి గౌడ్, ఉడతా శ్రీనివాసరావు, కొమ్మాకుల విజయభాస్కర్, జంజనం వరప్రసాద్, పట్టణ నాయకులు ఇసునూరి నగేష్, జయలక్ష్మీ తదితరులు పాల్గొని శంకర్రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యార్థులకు వినికిడి యంత్రాలు అందజేత అభినందనీయం

తెనాలి, జులై 15, ప్రభాతవార్త : వినికిడి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి వినికిడి యంత్రాలను అందించిన ఆశాజ్యోతి ఫౌండేషన్ నిర్వాహకులు అభినందనీయులని మండల విద్యాశాఖ అధికారి ఎం.లక్ష్మీనారయణ అన్నారు. స్థానిక బాలాజీరావుపేటలోని భవిత సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ నిర్వాహకులు ఆరుగురు విద్యార్థులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆశాజ్యోతి ఫౌండేషన్ నిర్వాహకులు వినికిడి లోపం కలిగిన ఆరుగురు విద్యార్థులను గుర్తించి గతంలో పరీక్షలు నిర్వహించారని, వారికి వినికిడి యంత్రాలను పంపిణీ చేయడం ముదావహమన్నారు. భవిత సెంటర్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే విషయంలో తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఆశాజ్యోతి ఫౌండేషన్ భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. ఆశాజ్యోతి పౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ యుఎస్ఎలో స్థాపించిన తమ ఫౌండేషన్ ద్వారా భారతదేశంలోని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో జయంత్‌బాబు, భవిత సెంటర్ ప్రధానోపాధ్యాయులు నందకుమార్, రేడియాలజిస్ట్ తివిక్రమ్, సిఆర్‌పి శ్యామ్, వై.రజనీకుమార్, డి.సునీత పాల్గొన్నారు.




## 'మహిళా పాడి రైతులకు అదనపు ఆర్థికసాయం అందించాలి'

తెనాలి, జులై 15, ప్రభాతవార్త : కౌలు వ్యవసాయంతో పాడి పరిశ్రమ జీవనం సాగించే మహిళా పాడి రైతులకు రాయితీతో కూడిన ఆర్థిక సహాయం జాయింట్ లైబిలిటీ గ్రూప్‌కు రిజర్వు బ్యాంక్ నిబంధనలకు అనుగుణంగా అదనపు ఆర్థిక సహాయాని ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని ఎపి రైతు సంఘం నాయకులు మహిళా పాడి రైతుల సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఐతానగర్‌కు చెందిన పాడి రైతు సంఘం నాయకులు వేజండ్ల సబిత, మేకల అనసూయ, కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన లైబెట్టీ గ్రూప్ కన్వీనర్లు వల్లభాపురం ధర్మయ్య, విజయరాణిలు సబ్ కలెక్టర్‌కు ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం పశుపోషణ నిర్వహణ అత్యంత ఇబ్బంది కరంగా ఉందని, రిజర్వు బ్యాకు నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం నుండి అదనపు సహాయం అందించాలని కోరారు. ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ మహిళా పాడి రైతులు జాయింటు లైబెల్టి గ్రూపు సమస్యలతో పాటు పంట కాల్వల మరమ్మత్తులు, మురుగు కాల్వల్లో తూటికాడ, గుర్రపు డెక్క ఆకు తొలగించే కార్యచరణను త్వరిత గతిన చేపట్టాలని కోరారు. అత్తోట వీరయ్య, మన్యం శ్యామ్‌బాబు, మేకల కుమారి, శకుంతల, తెనాలి శాంతకుమారి, సరోజిని, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా 11అర్జీలు వచ్చినట్లు సబ్ కలెక్టర్ ప్రకర్‌జైన్ మీడియాకు తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి నాలుగు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అర్జీలకు సంబంధించిన ఆయా శాఖల అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్ళినట్లు తెలిపారు. వివిధశాల డివిజన్ స్థాయి అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. అదే విధంగా మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.



## కోనో కార్పస్ చెట్లను తక్షణమే తొలగించండి: కమీషనర్‌కు వినతి

తెనాలి, జులై 15, ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యానికి పర్యావరణానికి పెనుముప్పుగా మారిన కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని, సత్యం శివం సుందరం సామాజిక సేవా కేంద్రం నిర్వాహకులు తన్నీరు శివశంకర్ మున్సిపల్ కమీషనర్ శేషన్నకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో తన్నీరు శివశంకర్ కోనో కార్పస్ మొక్కల వల్ల ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం శివశంకర్ మీడియాతో మాట్లాడుతూ తెనాలి పట్టణం సుందరీకరణ పేరుతో మున్సిపల్ సిబ్బంది పెంచి పోషించిన కోనో కార్పస్ చెట్ల ద్వారా వచ్చే నష్టాన్ని వివరించారు. ఆరోగ్య పరంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే పిట్ట వాలని చెట్టుగా ఏడు ఆకుల రాక్షసి చెట్టుగా పిలవబడుతున్న కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని కోరారు. ప్రజలు శ్వాసకోస వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, భూగర్భ జలాలు అడుగంటే పరిస్థితి వస్తుందని, పర్యావరణ ప్రేమికులు, వృక్షశాస్త్రవేత్తలు పదే పదే మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పురపాలక సంఘం వారు అవే మొక్కలను గ్రీనరీ పేరుతో పట్టణమంతా విస్తరింపచేయడం అత్యంత బాధాకరమన్నారు. తక్షణమే కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని కమీషనర్ శేషన్నకు విజ్ఞప్తి చేశారు. దీనిపై కమీషనర్ శేషన్న స్పందిస్తూ ఉన్నతాధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాలేపాటి హేమ్‌కుమార్, చుక్కా భానుప్రసాద్ తదితరులున్నారు. అసిస్టెంట్ కమీషనర్ కె.అనూష, పురపాలక సంఘంలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## నర్సరీల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

మాచర్ల, జూలై 15 ప్రభాతవార్తః నర్సరీల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఉద్యానవన శాఖాధికారి సురేష్ అన్నారు. వెల్దుర్తి మండలంలోని మండాదిలో షెడ్ నెట్ నర్సరీలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్సు, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. షెడ్‌నెట్ చుట్టూ 8 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్టుతో రక్షణ కల్పించాలన్నారు. షెడ్ నెట్ హౌస్‌లో డబుల్ డోర్ సిస్టం కలిగి ఉండాలన్నారు. నెట్‌కు రంధ్రాలు లేకుండా చూసుకోవాలన్నారు. మిరప విత్తనాలు పోట్రేలలో నాటి వాటిని ఎత్తయిన మడులపై అమర్చాలన్నారు. పోట్రేలలో శుద్ధి చేసిన కోకో పీట్ మాత్రమే వాడాలన్నారు. నర్సరీ యజమానులు విత్తనాన్ని కొనుగోలు చేసినప్పుడు విత్తనాల ప్యాకెట్ మీద విత్తన రకము, లాట్ నంబరు, కంపెనీ లేబుల్‌ని గమనించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. రసీదులను భద్రపరుచుకొని నర్సరీ రిజిష్టర్‌లలో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ నర్సరీ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అలాగే లైసెన్సు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. రైతులకు నాసిరకం నారు అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక ధరలకు నారును విక్రయించినా చర్యలు తప్పవన్నారు. లైసెన్సు లేకుండా నారు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సు లేని నర్సరీలకు, రిజిష్టర్లు లేని నర్సరీలకు నోటీసులు అందించారు. ఆయన వెంట ఉద్యానవన సహాయకుడు చంద్రశేఖర్, నర్సరీ యజమానులు, రైతులు ఉన్నారు.



## ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం

మాచర్ల, జూలై 15 ప్రభాతవార్తః పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, డైరెక్టర్ మహేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదోక దానిలో నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. అనంతరం వ్యాసరచన, ఆర్ట్ చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన ఎస్‌కె సుల్తాన్, బిందు మహేశ్వరి, మరియకుమారి, ఆదర్శినిదేవి, స్రవంతి, భవ్యశ్రీ, భాను శ్రీలేఖ, భవాని ప్రసాద్‌లకు బహుమతులు అందించారు. అధ్యాపకులు ఎన్‌ఎఫ్ఎస్ రాణి, ప్రసన్న, దుర్గా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## గ్రీవెన్స్‌సెల్‌కు పలు సమస్యలపై గోవిందరెడ్డి అర్జీలు

మాచర్ల, జూలై 15 ప్రభాతవార్తః పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ ధనుంజయరెడ్డికి అర్జీలు అందించారు. ఆర్టీసీ బస్సులు, ఆటోలను ఎక్కడపడితే అక్కడ నిలుపుతున్నారని, దీని వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవడంతోపాటు వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందిగా మారుతుందన్నారు. అలాగే పట్టణంలో ఆవుల సంచారం వలన కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతుందన్నారు. డివైడర్ మధ్యలో ఆటోలు, తోపుడు బండ్ల పార్కింగ్ చేయడం వలన వ్యాపారులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు.



## 'గురుతర బాధ్యతను నిర్వర్తించాలి'

రెంటచింతల, జూలై 15 ప్రభాతవార్తః పాఠశాలకు వచ్చామా.. పాఠ్యాంశాలు బోధించామా.. ఇంటికి వెళ్లామా అనే ఆలోచనతో ఉపాధ్యాయులు పనిచేయాలని, తమ వద్ద చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా ఉండాలని బావించి బోధించాలని టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి కోరారు. సోమవారం స్థానిక అంబేద్కర్ కాలనీలోని పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్బిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధితోపాటు ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేస్తోందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే గ్రామ ప్రగతితోపాటు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నారాయణపురం శ్రీను, రాయపరెడ్డి, ఐజాక్, ఇన్నారెడ్డి, జ్ఞానయ్య, థామస్, సామేలు, దానయ్య, సిల్వ రాజు, హెచ్ఎం బేబి రాణి తదితరులు పాల్గొన్నారు.



## చేద బావులన్నీ గత చరిత్రకు చిహ్నాలు

రెంటచింతల, జూలై 15 ప్రభాతవార్తః చేద బావులన్నీ గత చరిత్రకు చిహ్నాలుగా నిలుస్తున్నాయి. ఎంతో ముందు చూపుతో ఏర్పాటు చేసిన బావుల్లో చెట్లు మొలవడంతో అధ్వాన్నంగా తయారయ్యాయి. అలాంటి వాటిలో వడ్డెర వీధిలో ఉన్న బావి ఒకటి. గ్రామస్తులు దాహార్తిని తీర్చిన ఈ బావి 2001లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించి నప్పటి నుంచి ప్రతి వార్డుకు వాటర్‌ను అందజేస్తున్నారు. అప్పటి నుంచి బావుల్లోని నీటిని వాడడం తగ్గించారు. మేజర్ పంచాయతీ రెంటచింతలలో 22 చేద బావులున్నాయి. వాడుకల్లో ఉన్న చేద బావుల నిండా మోటార్లు ఏర్పాటు చేశారు. బావి గిలక మీద బకెట్ వేసి నీటిని తోడుకునే అవకాశం లేదు. చెట్లతో నిండిన బావులను బాగు చేయడానికి పంచాయతీ అధికారులు కృషి చేయాలని, వాడుకలోకి తెస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.



## రేషన్ డీలర్‌పై కేసు నమోదు

రెంటచింతల, జూలై 15 ప్రభాతవార్తః మండలంలోని పశర్లపాడు గ్రామంలో 26వ నంబరు రేషన్‌షాపు డీలర్‌కు సంబంధించి షాపుపై సోమవారం దాడులు నిర్వహించినట్లు పౌరసరఫరాల డీటీ మురళి చెప్పారు. బియ్యం పంపిణీలో అవకతవకలు జరగడంతోపాటు రిజిష్టర్‌లో వ్యత్యాసాలున్నట్లు నిర్ధారించా మన్నారు. రేషన్ తీసుకునే వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించామన్నారు. డీలర్ సీహెచ్ వెంకటేశ్వర్లుపై 6ఏ కేసు నమోదు చేసి జాయింట్ కలెక్టర్‌కు నివేదిక పంపామన్నారు. ఆర్ఐ దాసరి కాంతారావు, వీఆర్వో అబ్దుల్ సకూర్ పాల్గొన్నారు.



## వైసీపీ నాయకుడు వెంకటరెడ్డి మృతి

గురజాల, జూలై 15 ప్రభాతవార్తః పల్నాడు ప్రాంతంలో రాజకీయంగా, వ్యాపారపరంగా పీవీఆర్‌గా సుపరిచితులైన పోలు వెంకటరెడ్డి మరణించారు. ఆయన అంత్యక్రియలు సోమవారం స్వగ్రామమైన గురజాల నగర పంచాయతీ జంగమహేశ్వరపురంలో జరిగాయి. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందారు. కాంగ్రెస్ పార్టీలో అసెంబ్లీ టికెట్‌కు కృషి చేశారు. వైసీపీలో చేరి గుర్తింపు పొందారు. వెంకటరెడ్డి తనయుడు వీరారెడ్డి సతీమణి పవన్మయి గురజాల నగర పంచాయతీ మొదటి చైర్ పర్సన్‌గా కొనసాగుతున్నారు. వెంకటరెడ్డి మృతితో స్వగ్రామమైన జంగమహేశ్వరపురంలో విషాదఛాయలు అలుముకున్నారు. పార్టీలకతీతంగా, వ్యాపార వర్గాలు పెద్ద ఎత్తున గ్రామానికి తరలివచ్చారు. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వీరిలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ నేత డొక్కా మాణిక్య వరప్రసాద్, జంగా కృష్ణమూర్తి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి మురళీధరరెడ్డి, సీనియర్ నేత కొమ్మినేని వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బడే జాని, మన్యం ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## తక్కువ ధరలకే బియ్యం, కందిపప్పు పంపిణీ

మాచర్ల, జూలై 15 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో సోమవారం రైస్, దాల్‌మిల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన తక్కువ ధరలకే బియ్యం, కందిపప్పు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ ధనుంజయరెడ్డి, ఎంపీడీవో సరోజినిదేవిలు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన బియ్యం, కందిపప్పు ధరలను దృష్టిలో ఉంచుకొని రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రోజుకు కేజీ చొప్పున బియ్యం, కందిపప్పు అందిస్తున్నట్లు చెప్పారు. రేషన్‌కార్డు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు.



# 'శశి మధనం' సూపర్ సక్సెస్

సోనియా సింగ్, పవన్ సిద్దు లీడ్ రోల్స్‌లో వినోద్ గాలి దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరిస్ శశి మధనం. హరీష్ కోహిర్కర్ నిర్మించారు. ఇటీవలే ఈటీవీ విన్‌లో రిలీజైన ఈ వెబ్ సిరిస్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సూపర్ హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరోయిన్ సోనియా సింగ్ మాట్లాడుతూ, నా టీవీ కెరీర్ ఈటీవీతో మొదలైంది. మళ్లీ ఓటీటీలో ఈ టీవీ విన్‌లో చేయడం చాలా ఆనందంగా వుంది. శశి మధనంను ఇంత పెద్ద సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్. హరీష్ అన్న లేక పోతే ఈ ప్రాజెక్ట్ వుండేది కాదు. అలాగే నితిన్, సాయి అన్న కూడా చాలా సపోర్ట్ చేశారు. వినోద్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో వచ్చారు. పవన్‌తో పాటు ఈ సిరిస్‌లో పనిచేసిన అందరికీ థ్యాంక్స్. హీరో పవన్ సిద్దు మాట్లాడుతూ, నిర్మాత హరీష్ అన్న, నితిన్, సాయి అన్న థ్యాంక్స్. శశి మధనం సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. డైరెక్టర్ వినోద్ అద్భుతంగా తీశారు. అలాగే టీంలో అందరూ ది బెస్ట్ ఇచ్చారు. ఈటీవీ విన్‌కి కృతజ్ఞతలు. మా నుంచి వచ్చే ప్రాజెక్ట్‌కి మీ సపోర్ట్ కావాలి. సోనియా వుంది. కాబట్టే నేను ఇంకాస్త ఫ్రీగా ఎఫర్ట్స్ పెట్టగలిగాను. మిగిలిన ప్రాజెక్ట్స్‌కి కూడా సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్ యూ సోమచ్ అన్నారు. డైరెక్టర్ వినోద్ గాలి మాట్లాడుతూ, మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ అంతా చాలా హార్డ్ వర్క్ చేశారు. మా నిర్మాత హరీష్‌కి థాంక్స్. మొదటి నుంచి బలంగా నమ్మారు. నితిన్, సాయి అన్న థాంక్స్. ఈ టీవీ విన్, అందరికీ థాంక్స్. ఈ సక్సెస్‌ని రామోజీ రావుకి అంకితమిస్తున్నాం అన్నారు. ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ, శశి మధనం సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. గత నెలలో రామోజీ రావు సర్గస్తులైన ప్పుడు, మేము అంతా దిగులుగా వున్నప్పుడు మా కొచ్చిన సక్సెస్ శశిమధనం. వి ఆర్ వెరీ వెరీ హ్యాపీ. శశిమధనం నుంచి ఎంగేజింగ్ కంటెంట్ అని నమ్మాం. మా నమ్మకం నిజమైంది. సబ్ స్క్రిప్షన్స్ వస్తున్నాయి. మేము పెట్టి ఇన్వెస్టిమెంట్ తొలి నెలలోనే రికవరీ అయ్యింది. సీజన్ 2 వర్క్ కూడా స్టార్ట్ అయ్యింది. బాపినీడుకి, ఈటీవీ మేనేజ్మెంట్‌కి థాంక్ యూ. ఈటీవీ విన్ నుంచి చాలా అద్భుతమైన కంటెంట్ రాబో తోంది. శశి మధనం టీం అందరికీ పేరు పేరున థాంక్స్ చెప్పారు. ఈటీవీ విన్ సాయికృష్ణ మాట్లాడుతూ, శశి మధనం సక్సెస్ మీట్‌ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా వుంది. డైరెక్టర్ వినోద్, నటీనటులు అందరికీ థాంక్‌యూ, సోనియా, సిద్దు సిరిస్‌ని చాలా క్యూట్‌గా మార్చేశారు. ఏడాదిలో 16 సినిమాలు నాలుగు వెబ్ సిరిస్‌లు చేస్తున్నాం. ఈ ఇరవై మంది కొత్త దర్శకులే.



# 'క' టీజర్ లాంచ్ ఈవెంట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాల కృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్‌బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో రూపొందిస్తున్నారు. 'క' సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతున్నారు. సోమవారం ఈసినిమా టీజర్ రిలీజ్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ వినీషా రెడ్డి మాట్లాడుతూ 'క' మా అందరికీ ఎంతో స్పెషల్ ఫిల్మ్. డైరెక్టర్స్ సుజీత్, సందీప్ కొత్త కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించారన్నారు. ఆర్ట్ డైరెక్టర్ సుధీర్ మాట్లాడుతూ, హీరో కిరణ్ అన్న, నిర్మాత గోపాలకృష్ణ, డైరెక్టర్స్ సుజీత్, సందీప్ లేకుంటే 'క' సినిమా ఉండేది కాదు అన్నారు. ఎడిటర్ శ్రీ వరప్రసాద్ మాట్లాడుతూ 'క' సినిమా హీరో కిరణ్ అన్న కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుంది. సౌండ్, విజువల్స్, ఇతర ప్రొడక్షన్ వాల్యూస్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేసిన సినిమా ఇది అన్నారు. డివోపి విశ్వాస్ డేనియల్ మాట్లాడుతూ ఈ మూవీకి వర్క్ చేసేందుకు మా ప్రొడ్యూసర్ గోపాలకృష్ణ ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు. ఈ స్క్రిప్ట్ విన్న తర్వాత మెస్మరైజ్ అయ్యాను అన్నారు. డివోపి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, 'క' సినిమా కథ విన్న తర్వాత మా టీమ్ అందరికీ ఇది జీవితంలో ఒకసారి దొరికే సినిమా అనిపించింది. దర్శకులు సుజీత్, సందీప్ కథను అంత బాగా రాయడమే కాదు అంతే బాగా స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు అన్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్ రితికేష్ గోరక్ మాట్లాడుతూ, మా ప్రొడ్యూసర్ నమ్మకం, డైరెక్టర్స్ విజన్, కిరణ్ కష్టం కలిస్తే మా 'క' సినిమా అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చవన్ మాట్లాడుతూ డబ్బుతో పాటు గుండె ఉన్న ప్రొడ్యూసర్ మా గోపాలకృష్ణ. అందుకే 'క' లాంటి సినిమా చేయగలిగామన్నారు. నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మూడు క లను నమ్ముకుని 'క' సినిమా నిర్మించాను. అందులో మొదటి క కథ. చాలా కథలు విన్న తర్వాత 'క' సినిమా కథలో డిఫరెన్స్, కంటెంట్ ఉన్నాయని బలంగా అనిపించింది అన్నారు. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ, మాకు 'క' సినిమాకు డైరెక్షన్ చేసే అవకాశం రావడానికి మొదటి కారణం శ్రీధర్. ఆయన ఎస్ఆర్ కల్యాణమండపం డైరెక్టర్. మేము చెప్పిన కథ విని కిరణ్ దగ్గరకు తీసుకెళ్లాడు. ఈ మూవీ ఇంత బాగా రావడానికి మా ప్రొడ్యూసర్ సపోర్ట్ ఎంతో ఉంది అన్నారు.



# 'కన్నప్ప'లో నాథనాథుడుగా శరత్‌కుమార్

డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప' ప్రాజెక్ట్‌మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రీసెంట్‌గా విడుదల చేసిన టీజర్‌తో కన్నప్ప మీద మరింత బజ్ ఏర్పడింది. సినిమాలోని యాక్షన్‌సీక్వెన్స్, విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. కన్నప్ప ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ప్రేక్షకులంతా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్యే కన్నప్ప వాడిన విల్లు విశేషాలు నెట్టింట్లో ట్రెండ్ అయ్యాయి. తాజాగా కన్నప్ప చిత్రం నుంచి శరత్‌కుమార్ పాత్రకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. శరత్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా నేడు ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఆయన నాథనాథుడిగా కనిపించబోతున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ఆయన ఉగ్రరూపాన్ని మనం చూడొచ్చు. ఓ యోధుడిలా శరత్‌కుమార్ కనిపిస్తున్నారు. పోస్టర్‌లో ఆయన ఉగ్ర రూపాన్ని మనం చూడొచ్చు. ఓయోధుడిలా శరత్‌కుమార్ కనిపిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఈ చిత్రాన్ని పద్మశ్రీ డా. మోహన్ బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతాన్ని అందిస్తున్నారు. విజువల్ ట్రీట్ ఇచ్చేలా, ఇండియన్ స్క్రీన్ మీద మునుపెన్నడూ చూడనటు వంటి గ్రాండియర్ తో కన్నప్ప చిత్రం రానుంది. మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, ప్రీతి ముకుందన్, కాజల్ అగర్వాల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# మార్వెల్ ఫ్యాన్స్ సంబురాలు..

మార్వెల్ సినిమాలు రిలీజ్‌కి రెడీ అయితే చాలు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాల్లో కనిపించే సూపర్ హీరోల అభిమానులకి సంబురాల్లో మునిగి తేలుతుంటారు. మార్వెల్ యూనీ వర్స్ నుంచి డెడ్ పుల్ సిరీస్‌లో భాగంగా జులై 26న డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ మూవీ రిలీజ్‌కి రెడీ అయిన విషయం విదితమే. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ యూట్యూబ్‌లో మిలియన్స్ కొద్దీ వ్యూస్ అందుకోవడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్వెల్ ప్యాన్స్‌లో ఉత్కంఠ రేపుతోంది.




ఈ సారి డెట్ పుల్‌తో పాటు వాల్వరిన్ కూడా వెండితెరపై అద్భుత విన్యాసాలు చేయబోతున్నాడు. ఇద్దరు సూపర్ హీరోలు ఒకేసారి అభిమానుల ముందుకు రానున్న నేపథ్యంలో డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ మోస్ట్ ఫేవరేజ్ మార్వెల్ మూవీగా రికార్డులు క్రియేట్ చేస్తుంది. తాజాగా ఈ సినిమాకు ఉన్న క్రేజ్ రీత్య హైదరాబాద్‌లో మార్వెల్ సినిమాలు అభిమానులు సంబురాలు చేసుకున్నారు. ఇటీవలే డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ టిక్కెట్లు బుకింగ్ మొదలైన సందర్భంగా తమ అభిమానాన్ని పెద్ద ఎత్తున సంబురాలు చేస్తూ చాటుకున్నారు. ఈ సెలబ్రేషన్ విడియోలు ప్రస్తుతం నెట్‌లో వైరల్ అవుతున్నాయి. డెడ్‌పుల్ అండ్ వాల్వరిన్‌లో ప్రధాన పాత్రదారులుగా రయన్ రెనాల్డ్స్, హుయ్ జాక్ మెన్ నటిస్తున్నారు. జులై26న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో డెడ్‌పుల్ అండ్ వాల్వరిన్ విడుదల వ్వనుంది.

# 'సారంగదరియా' సక్సెస్ మీట్

రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి(అలియాస్ పండు) దర్శకుడిగా పరిచమైన చిత్రం'సారంగదరియా'. ఈసినిమా జులై 12న రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంది. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడం సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో.. రాజా రవీంద్ర మాట్లాడుతూ.. 'సారంగదరియాకు మీడియా నుంచి మంచి సపోర్ట్ లభిస్తోంది. మాకు మంచి థియేటర్లు దొరికాయి. ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. టీం చాలా కష్టపడింది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. నిర్మాత శరత్ మాట్లాడుతూ, 'సారంగదరియా విడుదలై అన్ని థియేటర్లలో బాగా ఆడుతోంది. ఇంతరెస్పాన్స్ చూస్తూ ఉంటే నాకు సంతోషంగా ఉంది. ఇంత మంచి సక్సెస్‌ను అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. దర్శకుడు పద్మారావు అబ్బిశెట్టి మాట్లాడుతూ, 'సారంగదరియా సినిమాకు ఇంత మంచి రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా వుంది. సినిమా మీద ఫ్యాషన్‌తో సినిమా ఇండస్ట్రీలోకి వచ్చాను. మోయిన్, మోహిత్, యశస్విని చక్కగా నటించారు. రాజా అద్భుతంగా నటించారు. మా సినిమాను ఇంత ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్' అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాత మహేష్ మాట్లాడుతూ.. 'సారంగదరియా సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. కలెక్షన్లు పెరుగుతున్నాయి. హౌస్ ఫుల్ అవుతున్నాయి. ఇంత మంచి రెస్పాన్స్ ఇస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ, 'రాజా రవీంద్ర అద్భుతంగా నటించారు. డెబ్యూ దర్శకుడిని నమ్మి ఆయన సాహసం చేశారు. సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్' అని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, 'సారంగదరియా విడుదలైన అన్ని థియేటర్లలో హౌస్ ఫుల్ నడుస్తోంది. సోమవారం నుంచి మరిన్ని స్క్రీన్‌లు పెంచుతున్నాం. మౌత్ టాక్‌తో సినిమాకు కలెక్షన్లు పెరుగుతున్నాయి. చూడని వాళ్లంతా మా సినిమాను చూడండి' అని అన్నారు. మోహిత్ మాట్లాడుతూ, 'సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని పాత్రలకు జనాల నుంచి మంచి ఆదారణ దక్కుతోంది. అందరూ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. అందుకే అంత బాగా నటించగలిగాను. సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన వారందరికీ థాంక్స్' అని అన్నారు. యశస్విని మాట్లాడుతూ, 'సారంగదరియా టీం వర్క్. అందరం కలిసి పనిచేయడం వల్లే ఈ సక్సెస్ వచ్చింది. ఆర్టిస్టులం తెరపైకి కనిపిస్తాం. కానీ టెక్నీషియన్లు కనిపించరు. అన్ని పాత్రలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. రాజా సర్ నటనకు ఆడియెన్స్ కనెక్ట్ అయ్యారు. ఇంత మంచి చిత్రంలో పార్ట్ అయినందుకు ఆనందంగా వుంది. సాయిజా ప్రొడక్షన్స్ పెద్ద బ్యానర్‌గా మారాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మోయిన్ మాట్లాడుతూ, 'మా చిత్రంలో ఏ స్టార్ లేక పోయినా.. మీడియా నుంచి చాలా సార్లు వచ్చాయి.






# దేవిశ్రీ ప్రసాద్ లైవ్ షో..

హైదరాబాద్ మహానగరంలో ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ లైవ్‌షో పర్ఫార్మెన్స్ ఉంటుందని స్వయంగా ఆయనే ప్రకటించారు. జులై 14న రాక్‌స్టార్ డీఎస్‌పీ తన సోషల్ మీడియా ఖాతాలో డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ లో భాగంగా హైదరాబాద్‌లో ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశ వ్యాప్తంగా ఆయన మ్యూజిక్ ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా హైదరాబాద్ నుంచే ఈ వేడుక ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈప్రకటన చూసిన సంగీతప్రియుల ఆనందానికి అవధులులేవు. 25 సంవత్సరాలుగా తాను సంగీత ప్రపంచంలో ఎన్నో విజయాలు సాధించారు. అలాంటి మొదటి సారి హైదరాబాద్‌లో డీఎస్‌పీ లైవ్‌షో ఉంటుందంటే ఎలా ఉంటుందో అని అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇన్నాళ్లు సినీ ప్రపంచంలో సంగీత రారాజుగా ఉన్నాడు. తెలుగు, తమిళ్, హిందీ ఇతర భాషల్లో సైతం సంగీతం అందించి అందరిని ఉర్రూతలూగించారు. ఇప్పుడు లైవ్‌షో ద్వారా తన సొంత ప్రజల్ని, ఆయన్ని గుండెల్లో పెట్టుకున్న అభిమానులను అలరించడానికి సిద్ధం అయ్యారు. కళ్లు మిరుమిట్లు గొలిపే లైటింగ్, స్టేజ్ సెటప్, లైవ్ కంపోజిషన్‌లలో అద్యంతం అలరించే విధంగా ఈ ఉండబోతోంది. సంగీత ప్రియులు అభిరుచికి తగ్గట్టు ఉండే వాతావరణంలో అందరిలో జోష్ నింపే మ్యూజిక్‌తో ఈ కాన్సెర్ట్ ఓ మరుపు రాని అనుభూతిగా చరిత్రలో మిగిలి పోనుంది. యుఎస్, యుకె, యూరప్, ఆస్ట్రేలియా, యుఎఇలతో పాటు ఇతర దేశాలలో విజయవంతంగా ప్రదర్శనలు ఇచ్చి ఇప్పుడు స్వదేశం తిరిగి వచ్చారు. సొంతగడ్డపై సంగీత ప్రియులను మైకంలో పడేయ్యడానికి సిద్ధం అయ్యారు. డీఎస్‌పీ మ్యూజిక్, ఎనర్జీ గురించి అందరికీ తెలుసు. అంతర్జాతీయ వేదికలపై ఆయన చేసిన ఎన్నో ప్రొగ్రామ్స్ విపరీతమైన క్రేజ్‌ను సంపాదించుకున్నాయి. ఆయన మ్యూజిక్‌కు ప్రపంచమే ఊగిపోయింది. అలాంటి డీఎస్‌పీ ఇప్పుడు మనదేశంలో ప్రదర్శనలు ఇవ్వడానికి పూనుకున్నారు. అందులో భాగంగా సొంత గడ్డ హైదరాబాద్‌లో ఆయన మొదటి ప్రదర్శనతో ఈ డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ ప్రారంభించనున్నారు. డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ ప్రొగ్రామ్‌ను, ఎసిటిసి అనే ఈవెంట్ సంస్థ నిర్వహిస్తోంది. ఇది కేవలం సంగీత కచేరి మాత్రమే కాదు, డ్యాన్సులతో అలరించే ఓ అద్భుతమైన సందడి కలిగించే ఈవెంట్.



# సిద్ధార్థ్ 40వ మూవీ కోసం బ్లాక్ బస్టర్ టీంతో జత

హీరో సిద్ధార్థ్ తన 40వ సినిమా కోసం బ్లాక్ బస్టర్ టీంతో చేతులు కలిపారు. ఈ అప్ కమింగ్ ప్రాజెక్ట్‌కు '8 తొట్టక్కల్' ఫేం శ్రీ గణేష్ దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ మావీరన్ నిర్మాత అరుణ్ విశ్వ, శాంతి టాకీస్‌పై తెలుగు-తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి ఓ సర్‌ప్రైజింగ్ అనౌన్స్‌మెంట్ వచ్చింది. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ శరత్ కుమార్, యాక్ట్రెస్ దేవయాని కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. వీరి క్యారెక్టర్స్ కథలో చాలా క్రూషియల్‌గా ఉండబోతున్నారు. సిద్ధార్థ్40 కోసం డైరెక్టర్ శ్రీ గణేష్ పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు. హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా రూపొందబోతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలు మేకర్స్ త్వరలో తెలియచేస్తారు.



# 'బచ్చల మల్లి' ఫస్ట్ సింగిల్

హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. సోలో బతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైవరకోన వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన హీరో నరేష్ మాస్-అప్పీలింగ్ బర్త్ డే గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. 'బచ్చలమల్లి' ఫస్ట్ సింగిల్' ఫస్ట్ సింగిల్ మా ఊరి జాతరలో జులై 16న విడుదల కానుంది. సీతారామం ఫేం విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమా కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ మూవీలో నరేష్ ఇంతకు ముందు ఎన్నడూ చేయని మాస్ క్యారెక్టర్‌లో ఆదరగొట్టబోతున్నారు. డైరెక్టర్ సుబ్బు నరేష్‌ని మును పెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపిగా చేస్తున్నారు. ఛోటా కెప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, డైలాగ్స్ సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు.



నటీనటులు: అల్లరి నరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు. కథ, మాటలు, దర్శకత్వం: సుబ్బు మంగదేవి, నిర్మాతలు: రాజేష్ దండా, బాలాజీ గుత్తా, బ్యానర్: హాస్య మూవీస్, స్క్రీన్‌ప్లే: విప్పర్తి మధు, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే: విశ్వనేత్ర, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, డివోపి: రిచర్డ్ ఎం నాథన్, ఎడిటింగ్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: బ్రహ్మ కడలి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# మళ్లీ మరుగుతున్న 'కావేరి'




## నేడు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన సిఎం స్టాలిన్!

**చెన్నై, జులై15 :** తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదం మరోసారి ముదురుతున్నది. కావేరీ జలాల విదాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ విషయంలో కర్ణాటక అవలంభిస్తున్న వైఖరిపై తమిళనాడు సిఎం ఎంకే స్టాలిన్ విమర్శించారు. అంతరాష్ట్ర నదీజలాల వివాదంపై సంబంధించి ఈ నెల 16న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 15 నాటికి కర్ణాటకలోని నాలుగు ప్రధాన డ్యామ్‌లలో నీటి నిల్వ టీఎంసీ75.586 టిఎంసిలు ఉండగా.. తమిళనాడు మెట్టూరు రిజర్వాయర్‌లో నీటి మట్టం 13.808 టిఎంసిలు మాత్రమే ఉందని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఈ సారి తగిన వర్షాలు కురిసే అవకాశం ఉందని.. కావేరి జలాల నియంత్రణ కమిటీ సూచనల మేరకు కర్ణాటక నీటి విడుదలకు నిరాకరించడం తమిళనాడు రైతులకు ద్రోహం చేయడమేన న్నారు. దీన్ని తమిళనాడు ఎప్పటికీ సహించదని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడుకు కావేరి నది నుంచి ప్రతిరోజూ ఎనిమిది వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశించిన విషయం తెలిసిందే.

తమిళనాడుకు రాష్ట్ర అసెంబ్లీలోని అన్ని పార్టీల శాసనసభాపక్ష నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిఎం స్టాలిన్ పేర్కొన్నారు. భేటీలో వివాదంపై అనుసరించాల్సి న అంశాలపై చర్చించ నున్నారు. సమావేశం 16న ఉదయం 11 గం.లకు సచివాలయంలో జరుగునున్నది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం 140 ఏళ్లకు పైగా కొనసా గుతున్నది.

కర్ణాటక నదిపై ఆనకట్టు నిర్మించాలని నిర్ణయించగా ..దాన్ని తమిళనాడు వ్యతిరేకించింది. ఈ వివాదం చాలా సంవత్సరాలు కొనసాగగా.. బ్రిటిష్ ప్రభుత్వం జోక్యం చేసుకొని రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదుర్చింది. ఈ ఒప్పందం ప్రకారం .. 556 వేల మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని తమిళనాడుకు, 177 వేల మిలియన్ క్యూబిన్ అడుగుల నీరు కర్ణాటకకు మళ్లించాలని నిర్ణయించారు. కావేరి నది కర్ణాటకలోని కొడగు జిల్లాలో పుట్టి తమిళనాడు గుండా ప్రవహించి బంగాళా ఖాతంలో కలుస్తుంది. నదిలో కొంత భాగం కేరళ, పుదుచ్చేరి సైతం ఉన్నది.

1972లో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 1976లో నదీ జలాలకు సంబంధించి నాలుగు రాష్ట్రాల మధ్య ఒప్పందం చేసుకున్న ప్పటికీ నదీ జలాల విషయంలో ఇంకా విదాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ ఒప్పందం చేసుకున్నప్పటకీ నదీ జలాల విషయంలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ కాలంలో రిగిన ఒప్పందాన్ని కర్ణాటక పరిగణలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటిష్ కాలంలో జరిగిన ఒప్పందాన్ని కర్ణాటక పరిగణ లోకి తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. తమిళనాడుమాత్రం ఆ ఒప్పందమే సరైందన భావిస్తుంది.



పూరీలో సోమవారం జరిగిన 'బహుదాయాత్ర'లో జగన్నాథ రథాలు తిరిగి వస్తున్న దృశ్యం

## నాలుగోసారి నేపాల్ ప్రధానిగా
# కెపి శర్మ ఓలి ప్రమాణం



**ఖాట్మండ్, జులై 15:** అస్థిరతకు మారుపేరైన హిమాలయ దేశం నేపాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ప్రధానమంత్రిగా కెపి శర్మ ఓలి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 22 మంత్రులు ప్రమాణం చేశారు. కాగా, నేపాల్ ప్రధానిగా ఓలి బాధ్యతు చేపట్టడం ఇది నాలుగోసారి కావడం విశేషం. నేపాల్ ప్రధానిగా కెపి శర్మ మరోసారి నియ మితులైన విషయం తెలిసిందే. అంతకుముందు ప్రధానిగా ఉన్న పుష్పకమల్ దహల్ అలియాస్ ప్రచండ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవలె కుప్పకూలింది. ప్రజా ప్రతినిధుల సభలో విశ్వాస పరీక్షలో ప్రధాని పుష్పకుమార్ దహల్ ప్రచండ ఓడిపోయారు. 275 సీట్లున్న సభలో విశ్వాస తీర్మానం నెగ్గడానికి 138 సీట్లు కావాల్సి ఉండగా ప్రచండకు అనుకూలంగా 63 సీట్లు మాత్రమే వచ్చాయి. 194 ఓట్లు వ్యతిరేకంగా పడటంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. దీంతో నేపాల్, యునైటెడ్ మార్కిస్ట్ లెనినిస్ట్, నేపాల్ కాంగ్రెస్‌లతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో కొత్త ప్రధానిగా ఓలిని అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ నియ మించారు. మరోవైపు ఓలి నేతృత్వంలోని సిపిఎన్, యుఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్ కూటమి మధ్య కొన్ని రోజుల క్రితమే అధికారం పంచుకోవడంపై ఒప్పందం కుదుర్చు కున్న విషయం తెలిసిందే.

ఈ ఒప్పందం ప్రకారం తొలి 18 నెలలు ఓలి ప్రధానిగా ఉంటారు. ఆ తర్వాత పార్లమెంట్ గడువు ముగిసే వరకు దేవ్‌బా ప్రధానిగొ కొనసా గుతారు. ఓలి గతంలో మూడు సార్లు నేపాల్ ప్రధానిగా పనిచేశారు. 2015, 2016, 2018, 2021, ఆ తర్వాత కూడా కొన్ని రోజులు ప్రధానిగా పనిచేశారు. ఇప్పుడు నాలుగోసారి అధికారం చేపట్టారు.



### కాషాయ పాలకులు తప్పు చేసినా
# వేలెత్తి చూపుతాం
### స్వామి అవిముక్తేశ్వరానంద్

**ముంబై, జులై 15:** ప్రధాని నరేంద్రమోడీతో సమావేశంపై జ్యోతిర్మఠ్ శంకరాచార్యస్వామి అవిముక్తేశ్వరానంద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తన వద్దకు వచ్చి ప్రణామం చేశా రని అన్నారు. తమ దగ్గరికి వచ్చిన వారిని ఆశీర్వదించడం తమ బాధ్యత అని చెప్పారు. అవిముక్తేశ్వరానంద్ సోమవారం ముంబైలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మోడీ తమ శత్రువేమీ కాదని అన్నారు. తాము ఆయన మేలు కోరేవారమని చెప్పారు. మోడీ ఎలాంటి తప్పు చేసినా అప్పుడు కూడా తాము వారిని వేలెత్తి చూపుతామని స్పష్టం చేశారు.

కాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ వివాహ వేడుకల్లో పాల్గొనేం దుకు ప్రధాని మోడీ ముంబైకి వచ్చిన సంద ర్భంగా స్వామి అవిముక్తేశ్వరానంద్‌ను కలిశారు.



# రష్యా సైన్యానికి హాజీపూర్ బూట్లు
### భారత్ పాదరక్షలకు పెరుగుతున్న డిమాండ్

**వైశాలి, జులై 15:** రష్యా-ఉక్రెయిన్ మధ్య చాలాకాలంగా భీకర యుద్ధం కొనసాగుతోంది. అలాంటి రష్యాలో ఆ దేశ సైనికులు వేసుకునే బూట్లు భారత్‌లో తయారవుతాయన్న సంగతి అతికొద్ది మందికి మాత్రమే తెలుసు. రష్యా సైనికులు ధరించే ఈ బూట్లు బీహార్‌లోని హాజీపూర్‌లో తయారవుతున్నాయి. అసలు అయితే హాజీపూర్ నగరం.. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రసిద్ధి. అలాంటి నగరం రష్యా సైనికులకు బూట్లను తయారుచేయడం ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. హాజీపూర్ లోని కాంపిటెన్స్ ఎక్స్‌పోర్ట్సు సంస్థ జనరల్ మేనేజర్ సాహిబ్‌కుమార్ రాయ్ మాట్లాడుతూ.. 2018లో ఈసంస్థద్వారా బూట్లతయారీ ప్రారం భించామని తెలిపారు. తొలుత ఈ బూట్లను రష్యాకు ఎగుమతి చేశామని తెలిపారు. ఈ బూట్లను ఆ దేశ వాతావరణానికి అనుగుణంగా తయారు చేసినట్లు వెల్లడించారు. మైనస్ 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలను సైతం ఈ బూట్లు తట్టుకుంటాయని చెప్పారు. ఇక ఈ బూట్ల బరువు స్వల్పంగా ఉంటాయన్నారు. వీటిని ధరించడం వల్ల జారిపడే అవకాశం ఉండద న్నారు. ఈ బూట్లకు వాడే సోల్ సైతం ప్రత్యేకత కలిగి ఉంటుందన్నారు.కాంపిటెన్స్ ఎక్స్‌పోర్ట్సు.. బిహార్‌లో ప్రపంచ స్థాయి సంస్థగా ఖ్యాతికెక్కిందన్నారు. తమ సంస్థలో 300 మంది ఉద్యోగులు ఉంటే.. వారిలో 70 శాతం మంది మహిళలే ఉన్నారని తెలిపారు. గతేడాది రూ. 100 కోట్ల విలువైన 1.5 మిలియన్‌ల జతల బూట్లను ఎగుమతి చేశామన్నారు. వచ్చే యేడాది దీనిని 50 శాతం మేర పెంచే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.

# డికె శివకుమార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ!
## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు



**న్యూఢిల్లీ, జులై 15:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివ కుమార్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహా రంలో తనపై నమోదైన సిబిఐ కేసును కొట్టేయా లంటూ ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను అత్యు న్నత న్యాయాస్థానం తోసిపుచ్చింది. దీనిపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం వెల్లడించింది. డికె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 2013-18మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శివకుమార్ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో డికె సంపాదనలో రూ.74 కోట్లు లెక్కకు మించిన ఆదాయం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన నివాసం, ఆఫీసుల్లో ఐటి శాఖ సోదాలు జరిపి కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. అనంతరం ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణ ఆధారంగా 2020 సిబిఐ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ కేసును సవాల్ చేస్తూ శివకుమార్ 2021లో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

అప్పట్లో దీనిపై ఉన్నత న్యాయస్థానం కొంత కాలం మధ్యంతర స్టే విధించింది. ఈ క్రమంలోనే సిబిఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను గతేడాది అక్టోబరులో హైకోర్టు కొట్టేసింది. అంతేగాక.. దీనిపై దర్యాప్తు చేసి మూడు నెలల్లోగా నివేదిక అందివ్వాలని సీబీఐ ఆదేశించింది. ఈ తీర్పుపై డీకే సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. ఆయనకుప ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఆయన క్వాష్ పిటిషన్‌ను కోర్టు సోమవారం కొట్టివేసింది.

# జగన్నాధుడి ఆలయం రహస్య గదిలో పాములు?



**పూరీ, జులై 15:** పూరీ జగన్నాధ స్వామి ఆలయం రహస్య గదిలో పాములు కాపాలా ఉన్నాయంటూ జరిగిన ప్రచారంపై విశ్రాంతి జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ స్పందించారు. ఒడిశాలోని విశ్వప్రసిద్ధ శ్రీ క్షేత్రంలో పూరీ జగన్నాథుని రత్న భాండాగారాన్ని అధికారులు తెరిచిన విషయం తెలిసిందే. యావత్ దేశం ఉత్కంఠంగా ఎదురు చూస్తోన్న వేళ 46ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలోని రహస్య గది తలుపులు మెజిస్ట్రేట్ సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా స్వామి వారికి చెందినవిలువైన వస్తువుల్ని లెక్కించేం దుకు 11 మందితో ఏర్పాటు చేసిన బృందానికి సారథ్యం వహిస్తున్న ఒడిశా హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ మాట్లాడారు. మెజిస్ట్రేట్ సమక్షంలో గది తాళాలు పగులగొట్టిన తర్వాత తమ బృందం గదిలోకి ప్రవేశించిందని తెలి పారు. ఈ 'రహస్యగద్ది లోపల భాండాగారానికి పాములు కాపాలాగా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున జరిగినప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. తమ బృందంలో ఏడెనిమిది మంది ఆలయ మేనేజ్‌మెంట్ సభ్యులు ఉన్నారని.. వీరంతా బహుడా యాత్ర సన్నహాల్లో బిజీగా ఉన్నందున తనిఖీలకు, ఆభరణాల తరలింపు నకు తగిన సమయం లభించలేదని చెప్పారు. అందువల్ల దేవతా మూర్తుల ఆభరణాలు, విలు వైన రత్నాలను తరలింపునకు మరో తేదీని నిర్ణయిస్తామని తెలిపారు. శ్రీ జగన్నాథ్ ఆలయం పాలనాధికారి పాడిమాట్లాడుతూ.. అవుటర్ ట్రెజ రీలో భద్రపరిచిన ఆభరణాలను ఆలయం ప్రాంగణంలోపల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. ఆ తర్వాత దీనికి మెజిస్ట్రేట్ సమక్షంలో సీలు వేసినట్లువెల్లడించారు.

ఇదిలాఉండగా .. పెంచిన తల్లి సన్నిధిలో జగన్నాథుని లీలలు ముగియ డంతో సోమవారం బలభద్ర, సుభద్ర, సుదర్శ నులతో కలిసి స్వామి శ్రీక్షేత్రానికి బయల్దేరారు. నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాలపై చేరుకోనున్నారు. ఈ వేడుకనే బహదా యాత్రగా పేర్కొంటారు.

# నేనసలు చనిపోయాననే అనుకొన్నా! : ట్రంప్



**వాషింగ్టన్, జులై 15:** కాల్పుల ఘటన తర్వాత మళ్లీ ఇలా అందరి ముందుకు వస్తానని అనుకోలేదని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మృత్యువు నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రసంగిస్తుండగా ఓ వ్యక్తి కాల్పులు జరపడంతో చెవికి గాయమైన సంగతి తెలిసిందే. దీని గురించి తాజాగా ట్రంప్ స్పందించారు. ఆ దాడిలో తాను చనిపోయాననే అనుకున్నానని వ్యాఖ్యానించారు. ఈ మేరకు అమెరికన్ వార్తా సంస్థతో మాట్లాడారు.'అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడిని కాదు. కాల్పుల ఘటనలో చనిపోయాననే అనుకున్నా. ఇదొక చిత్రమైన పరిస్థితి అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు మీడియా సంస్థ వెల్లడించింది. ఆ సమయంలో ఆయన చెవికి బ్యాండేజ్ ఉన్నట్లు పేర్కొంది. రిపబ్లిక్ నేషనల్ కన్వెన్షన్‌లో పాల్గొనేందుకు విమానంలో ప్రయాణిస్తూ మాజీ అధ్యక్షుడు ఈ విధంగా స్పందించారు. 'ఇలాంటి చర్య మనదేశంలో జరగడం నమ్మశక్యంగా లేదు. కాల్పుల శబ్దాలు వినగానే ఏదో జరుగుతోందని అర్థమైంది. నా కుడి చెవి పైభాగం నుంచి బుల్లెట్ దూసుకెళ్లింద్ధి అని ట్రంప్ దాడి వెంటనే స్పందించిన సంగతి తెలిసిందే.

ఈ ఘటన తర్వాత అధ్యక్ష రేసు ఏకపక్షమవు తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తు న్నారు. తూటా తాకిన వెంటనే కిందకు వంగి..తర్వాత పిడికిలి బిగించి బలంగా పైకి లేచిన ట్రంప్ తీరు పలువురుని ఆకట్టుకొంది. 'అమెరికాకు కావాల్సింది ఇలాంటి యోధుడ్డే అంటూ రిపబ్లికన్లు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు ఆయన వ్యతిరేకులు కుట్ర సిద్ధాంతా లకు తెరతీశారని ఆరోపించారు. ఇదంతా సానుభూతి కోసమా..? ఇలాంటి నమ్మలేమని ఓ నెటిజన్లు పోస్టు పెట్టారు.

# శరద్‌పవార్‌ను కలిసిన అజిత్‌పవార్ అనుచరుడు



**ముంబై, జులై 15:** మహారాష్ట్ర మంత్రి, ఎన్సీపి చీఫ్ అజిత్‌పవార్ అనుచరుడు ఛగన్ భుజ్‌బల్ ఎన్సీపి(ఎస్పీ) చీఫ్ శరద్‌పవార్‌ను సోమవారం కలిశారు. ఆయన నివాసానికి వెళ్లిన భుజ్‌జల్ మరాఠా కోటా, ఒబిసి నిరసనలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి జోక్యం చేసుకో వాలని శరద్‌పవార్‌ను కోరారు. అనంతరం మంత్రి ఛగన్ భుజ్‌బల్ మీడియాతో మాటా ్లడారు. శరద్‌పవార్‌తో దాదాపు గంటన్నరసేపు సమావేశమైనట్లు తెలిపారు. మరాఠా కోటా, ఒబిసి నిరసనల నేపథ్యంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో పరిస్థితులు చాలా ఉద్రిక్తంగా ఉన్నాయ న్నారు. కాగా, శరద్‌పవార్ మహారాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని ఒబిసిల సమస్యలను పరిష్కరించారని ఛగన్‌భుజ్‌బల్ తెలిపారు. అందుకే ఇప్పుడు ఆయన జోక్యాన్ని కోరినట్లుచెప్పారు. సిఎం ఏక్‌నాథ్ షిండే, రాష్ట్రం లోని ముఖ్యనేతలతో చర్చించడానికి ఆయన అంగీకరించారన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగో లేదు కాబట్టి కోలుకోవడానికి రెండు రోజులు అవసరమని చెప్పారన్నారు. అలాగే శరద్‌పవార్ విశ్రాంతి తీసుకోవడంతో ఆయనను కలిసేందుకు సుమారు గంటన్నర వేచి ఉన్నానని అన్నారు. మరోవైపు శరద్‌పవార్‌ను ఛగన్‌భుజ్‌బల్ కల వడం ఎన్సీపిలో చర్చకు దారితీసింది. సీనియర్ నేత అయిన ఆయన అజిత్‌పవార్ ఎన్సీపిలో ఇమడలేకపోతున్నట్లు తెలుస్తున్నది. ఈ నేప థ్యంలో తిరిగి శరద్‌పవార్ వర్గంలో చేరేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి.

# జమ్మూ కాశ్మీర్ మాజీ సిఎం భార్యకు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 15:** జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌లో ఆయన భార్య పాయల్ అబ్దుల్లాకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో తన భార్యతో విడాకులు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిం చగా తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ అహ్సనుదిన్ ధర్మాసనం విచా రణ జరిపి ఆరు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆయన భార్యకు నోటీసులు జారీ చేసింది.

ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే 15 యేళ్ల నుంచి విడిగా ఉంటున్నారని ఆయన తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ కోర్టుకు తెలియజేశారు. ఇన్ని యేళ్లపాటు విడిగా ఉన్న వారి వివాహ బంధం సజీవంగా లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసు ఆర్టికల్ 142ను ఉపయోగించి తన క్లైంట్ ఒమర్ అబ్దుల్లాకి విడాకులు మంజూరు చేయాలని కోర్టును కోరారు.

2016తో తనకు తన భార్య నుంచి విడాకులు కావాలని ఒమర్ అబ్దుల్లా ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. ఆయన చెప్పిన కారణాలు సరైనవి కాదని, నిరూపించడానికి అవకాశం లేదని విడాకుల పిటిషన్‌ను తిరస్కరించింది. అనంతరం ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించడంతో ఒమర్ అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

# అసోం, ఉత్తరాదిలో భారీ వర్షాలు
## పలుచోట్ల విద్యాసంస్థలకు సెలవులు



**న్యూఢిల్లీ, జులై 15:** కేరళ, గోవా, మహారాష్ట్ర, ఒడిస్సా, మేఘాలయ, అస్సాం, పశ్చిమబెంగాల్, సిక్కిం, బీహార్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతో సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తడం, ఈదురుగాలుల కారణంగా చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరుగుతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారులు స్కూళ్లు, కాలేజీలు సహా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నారు. అంతేకాదు రానున్న రోజుల్లో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో మరింత అలర్ట్ అయ్యారు. భారీ వర్షాల దృష్ట్యా కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాల్లోవాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో పాఠశాలలు, కళాశాలలు సహా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాయి. గోవాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో జులై 15,16 తేదీల్లో విద్యాసంస్థలకు అక్కడి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. కేరళలోని మలప్పురం, కన్నూర్, కాసరగోడ్‌లకు సోమవారం రెడ్ అలర్ట్ ప్రకటిం చగా ఎర్నాకులం, త్రిసూర్, పాలక్కాడ్, కోజి కోడ్, వాయనాడ్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. త్రిసూర్, మలప్పురం,కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్, ఎర్నాకులం, వాయనాడ్‌తో సహా ఏడు జిల్లాల్లోని అన్ని పాఠశాలలు మూసివేశారు. ఉత్తర కన్నడ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కర్ణాటకలోని కార్వార్, అంకోలా, కుంటా, హోన్నావర్, భత్కల్, సిర్సి, సిద్ధాపూర్, ఎల్లాపూర్, దండేలి, జోయిడా తాలూకాలలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు.

# ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పిటిఐపై నిషేధం!

**ఇస్లామాబాద్, జులై 15:** జైలు శిక్ష అనుభవిస్తున్న తెహ్రీక్ - ఈ - ఇన్సాఫ్ చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం షాక్ ఇచ్చింది.జైలు శిక్ష అనుభవిస్తున్న తెహ్రీక్ -ఈ -ఇన్సాఫ్ చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇమ్రాన్ పార్టీ పిటీఐని నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ దేశ సమాచార, ప్రసార మంత్రి అత్తాపూర్ తరార్ సోమవారం ప్రకటించారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై పిటిఐని నిషే ధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడిం చినట్లు పాక్ మీడియా పేర్కొంది. పిటిఐని నిషేధించడానికి విదేశీ నిధుల కేసు, మే 9 అలర్లు, సైఫర్ ఎపిసోడ్ సహా పలు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తాము విశ్వసిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కాగా, రిజర్వ్‌డ్ సీట్ల విష యంలో పిటిఐకి, అక్రమం వివాహం కేసులో ఇమ్రాన్ ఖాన్‌కి ఇటీవలే సుప్రీంకోర్టులో ఉపశ మనం కలిగిన విషయం తెలిసిందే. సుప్రీం తీర్పు వెలువడిన రెండు రోజులకే ప్రభుత్వం ఈ నిర్ణయంతీసుకోవడం గమనార్హం. మహిళలు, మైనారిటీలకు రిజర్వు చేసిన సీట్లను కేటాయిం చేందుకు ఆ పార్టీకి అర్హత ఉందని ఆ దేశ సుప్రీం కోర్టు రెండు రోజుల క్రితం కీలక తీర్పు వెలువ రించిన విషయం తెలిసిందే. సుప్రీం తీర్పుతో జాతీయ అసెంబ్లీలో 23 రిజర్వ్‌డ్ స్థానాలను పీటీఐ దక్కించుకుంది. తద్వారా పార్టీ సీట్లు 86 నుంచి 109కి పెరిగాయి. దీంతో పిటిఐ ఆ దేశంలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరిం చింది. 71 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ 1996లో పీటీఐని స్థాపించారు. 2018లో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.



అన్నే రాధాకృష్ణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, తదితరులు

# టిడిపి గెలుపుకోసం రాధాకృష్ణ ఎనలేని కృషి

## మంత్రి కొల్లు రవీంద్ర నివాళి

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి గెలుపుకోసం అలుపెరుగక శ్రమించిన అన్నే రామకృష్ణ మరణం పార్టీకి తీరని లోటని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గొల్లపూడిలోని నివాసానికి వచ్చారు. రామకృష్ణ భౌతిక దేహానికి నివాళుల ర్పించారు. టిడిపి పోల్ మేనేజ్‌మెంట్ విభాగంలో అందించిన సేవల్ని కొనియాడారు. నిత్యం పార్టీ కోసం తపించే రామకృష్ణ లాంటి వ్యక్తి దూరం కావటం అత్యంత బాధాకరమని అన్నారు. పార్టీ గెలుపుకోసం నిరంతరం శ్రమించి, గెలుపు ఫలాలు ఆస్వాదించకుండా వెళ్లిపోవటం బాధగా ఉందన్నారు. రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ ఉండగా ఉంటుందని భరోసానిచ్చారు. రామకృష్ణ పవిత్రాత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.

**టిడిపి కేంద్ర కార్యాలయంలో**

రామకృష్ణ మృతికి టిడిపి జాతీయ ప్రధాన కార్యాలయంలో నాయకులు ఘనంగా నివాళుల ర్పించారు. టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఐఎఎస్ కృష్ణయ్య, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తేలపోల సూర్య (ఎన్నారై), చప్పిడి రాజశేఖర్, పార్టీ నేతలు ఏవి రమణ, పర్చూరి కృష్ణ, దేవినేని శంకర్‌నాయుడు, వీరయ్య, పార్టీ కార్యాలయ సిబ్బంది, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టుబడిన వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీ,
మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ ప్రశాంతి

# రూ.65వేలు లంచం తీసుకొని పట్టుబడ్డ తహశీల్దార్ మహమ్మద్ రఫీ

## మీడియాకు వివరాలు వెల్లడించిన ఏసీబీ తిరుపతి డీఎస్పీ జెస్సీ ప్రశాంతి

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త:** భూమి మ్యుటేషన్ కోసం రైతు నుండి 65 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా లంచం తీసుకొంటూ వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీ ఏబీసీ వలలో చిక్కారు. సోమవారం సాయంత్రం తిరుపతి ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి బృందం వజ్రకరూరు మండల తహశీల్దార్ కార్యాలయంపై దాడులు నిర్వహించి తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. దాడులకు సంబంధించి ఏసీబీ తిరుపతి (అనంతపురం ఇంచార్జ్) డీఎస్పీ జెస్సీ ప్రశాంతి మీడియాకు తెలిపిన మేరకు వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన వెంకటేష్ అనే రైతు అనంతపురం ఏసీబీ అధికారులను ఆశ్రయిం చాడన్నారు. గ్రామానికి చెందిన మల్లికార్జున (వెంకటేష్ మామ) అనే వ్యక్తి తన పేరుమీద గ్రామంలోవున్న 5.5 ఎకరాల భూమిని సరళ అనే మహిళ పేరు మీద మార్ట్‌గేజ్ చేసి రిజిస్ట్రేషన్ చేయించాడన్నారు. అయితే ఆన్‌లైన్‌లో భూమి సరళ పేరుమీద కనబడక పోవడంతో మ్యుటేషన్‌కై దరఖాస్తు చేసుకున్నామన్నారని తెలిపారు. ఈ క్రమంలోనే వెంకటేష్ మ్యుటేషన్ చేయాలని తహశీల్దార్ మహమ్మద్ రఫీను సంప్రదించగా నీ పని పూర్తీ కావాలంటే అందుకోసం లక్ష రూపాయలు లంచంగా ఇవ్వాలని తహశీల్దార్ డిమాండ్ చేశారన్నారు. ఈక్రమంలోనే 70వేల రూపాయలు ఇచ్చేలా ఒప్పందం కుదిరిందన్నారు. ఈ క్రమంలోనే రైతు తమను ఆశ్రయించాడన్నారు. తహశీల్దార్‌ను సోమవారం రైతు కలవగా ఆయన తన బంధువుకు చెందిన ఒక మొబైల్ నంబర్ ఇచ్చి ఫోన్ పే ద్వారా 65వేల రూపాయలు లంచం డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయించాడన్నారు. ఈ క్రమంలోనే కార్యాలయంపై దాడి చేసి తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు.




జలశక్తి అభయాన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సృజన

# ఎన్‌టిఆర్ జిల్లాలో జలశక్తి పథకం విజయవంతంగా అమలు : కలెక్టర్ సృజన

**విజయవాడ, జులై 15, ప్రభాతవార్త :** నీటిసంరక్షణ, నీటిపారుదల సామర్థ్యాన్ని ప్రోత్సహించేందుకు చేపడుతున్న జలశక్తి అభియాన్ పథకాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లాకలెక్టర్ సృజన తెలిపారు. జలశక్తి అభియాన దా ్వరా జిల్లాలో చేపడుతున్న కార్యక్ర మాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ డైరెక్టర్, జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి బి.మాధవరావుకు, సిఎస్ఆర్ శాస్త్రవేత్త రేస్మా ఎస్ రామన్ పిళ్ళైకు విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవరం ఉదయం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని రెండు దశల్లో చేపట్టినట్లు తెలిపారు. తొలిసారిగా 2019 జులై నుండి అక్టోబర్ వరకు మొదటి దశలోనూ, నవంబర్, డిసెంబర్ నెలల్లో రెండవ దశలోనూ నిర్వహించామన్నారు. ఈకార్య క్రమం లో బాగంగా నీటిసంరక్షణ, భూగర్బజలాల పెంపుకు ఫార్మ్‌పాండ్‌లు, చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. రైతుల పొల్లాలో పంట కుంటలు, ఊటకుంటల తవ్వకంతోపాటు. కాలు వలు. నదీపరివాహక ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు నిర్మించినట్లు చెప్పారు. ఇళ్ళలో ఇంకుడుగుంటలు ఏర్పాటు చేయటంతోపాటు, బోర్‌వెల్ రీచార్జిల నిర్మాణాలు చెరువులు, కాలువల్లో పూడికతీయటం, చెరువు గట్ట వెంట మొక్కలు నాటటం, వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జల సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా చేపట్టిన కార్యక్ర మాలను వివరించారు. ఈకార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జే.సునీత, జిల్లావ్యవసాయాధికారి ఎస్.నాగ మణెమ్మ, ఉద్యానశాఖాధికారి పి.బాలాజీకుమార్, డిఆర్డీఏ పిడి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల వివాదాల పరిష్కారం కేసు ఆగస్టు 28, 29కు వాయిదా

**హైదరబాద్, జులై 15, ప్రభాతవార్త:** కృషా జలాల వివాదాల పరిష్కారం కేసును ఆగస్టు 28,29కి కెడబ్ల్యుడిటి-2 వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ కౌంటర్ దాఖలు చేయడానికి ఇటీవల జరిగిన ఎన్నికలు దాని తదనంతరం రాష్ట్రప్రభుత్వంలో వచ్చిన మార్పులు అవకాశం కల్పించలేదని మరో నాలుగువారాలు వాయిదా వేయాలని కోరింది. జస్టిస్ బ్రిజేష్‌కుమార్, మెంబర్లు జస్టిస్‌లు రామ్‌మోహన్‌రెడ్డి, తాళపత్ర మాత్రం రెండు వారాలు గడువను ఇచ్చింది. మరోవైపు తెలంగాణ మాత్రం ఆంధ్రప్రదేశ్ తమ కేస్‌ఆఫ్ స్టడికి వివరణ ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ ఉద్దేశ్య పూర్వకంగా ఉదాసీనత వ్యవహరిస్తుందని ఆరోపించింది. సుప్రీంకోర్టులో తెలంగాణకు వ్యతిరేకంగా కృష్ణానది జలాల కేసులకు హాజరవుతూ ఇక్కడకు రాకపోవడం తీవ్ర అభ్యంతరం తెలిపింది.

# 'మీ కోసం'లో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

## గన్నవరంలో భారీ స్పందన


**గన్నవరం(కృష్ణా), జులై 15, ప్రభాతవార్త :** ప్రజసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో వచ్చిన వినతులు, ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ అధికారులను ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి సోమవారం ఉదయం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్‌యం కన్వెషన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం మండలం నుండి 975, బాపులపాడు-342, ఉంగుటూరు-353 వెరసి మొత్తం 1670 అర్జీలు వచ్చాయి. గత ఐదేళ్ళుగా పరిపాలన సక్రమంగా లేకపోవటంతో గ్రామాల్లో సమస్యలు తిష్టవేసాయి. వీటి పరిష్కారం కోసం గ్రామస్తులు అర్జీలు సమర్పించారు. వీటిలో వ్యక్తిగత అర్జీలు, రహదారులు అభివృద్ది కోరుతూ, తాగునీటి సమస్యలు, ఇళ్ళస్థలాలు కోరుతూ తదితర అర్జీలు వచ్చాయి. వీటిని ఎమ్మెల్యే వెంకట్రావ్, కలెక్టర్ బాలాజీలు స్వయంగా తీసుకుని అర్జీదారులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వటంతోపాటు చిన్న చిన్న సమస్యలకు స్పాట్‌లోనే పరిష్కారించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఈకార్యక్రమం నిర్వహించామని, ప్రజల నుండి పెద్దసంఖ్యలో అర్జీలు వచ్చాయన్నారు. వీటిని సత్వరమే పరిష్కరించాల్సిన బాద్యత అధికారులపై ఉందన్నారు. పించన్‌లు, ఇళ్లస్థలాలు కోరుతూ ఎక్కువ సంఖ్యలో అర్జీలు వచ్చాయని తెలిపారు. గన్నవరం అభివృద్దికి చిత్తశుద్దితో కృషి చేస్తున్నట్లు వివరించారు. పారిశ్రామికంగా అభివృద్ది చేసేందుకు ఇప్పటికే పలు దఫాలు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించానని తెలిపారు. త్వరలో మల్లవల్లిలో అశోక్‌లేలాండ్ ప్లాంట్ ప్రారంభం కానుందని తెలిపారు. గత ప్రభుత్వ వేధింపుల వల్ల అశోక్‌లేలాండ్ పరిశ్రమ నిర్మాణం పూర్తయినా ఐదేళ్ళుగా ఉత్పత్తిని ప్రారంబించలేదని మరో 20రోజుల్లో ఇక్కడ ఉత్పత్తి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. మీకోసం అర్జీల పరిష్కార వివరాలను ఎప్పటికప్పుడు తనకు అందించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దాసరి బాలవర్ధనరావు, మూల్పూరి బాలకృష్ణ, మాజీ ఎయంసి ఛైర్మన్ కోటగిరి వరప్రసాదరావు, పలువురు టిడిపి. జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ బాలాజి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

# సిఎంను కలిసిన సమాచార డైరెక్టర్

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు కుమార్ శుక్లా సంచాలకునిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంలో సోమవారం ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. మరో వైపు హిమాన్షు కుమార్ శుక్లాను ఈ రోజు విజయవాడలోని ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో పలు పాత్రికేయ సంఘాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఎపీడబ్ల్యుయుజె నాయకులు చందు హర్షవర్దన్, కె.జయరాజు, చావా రవికుమార్, శివ, దారం వెంకటేశ్వరరావు, ఇతర పాత్రికేయ సంఘాల నాయకులు పి.శ్రీరామ్‌యాదవ్, కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ), కుర్రాసురేష్. ఢిల్లీబాబురెడ్డి తదితరులు ఉన్నారు.



సీఎం చంద్రబాబుతో సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షుకుమార్ శుక్లా

# తప్పిదాలు చేసిన వారిని ఉపేక్షించం: సిఎం

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులందరిని మార్చుకుంటూ పోతే ఎలా రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాల వెనుక అధికారుల ప్రమేయం ఉందనే విషయాన్ని తాను కాదనలేనని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. దాదాపు ఆర్ధిక, పరిపాలన వ్యవస్థలు మందగించడానికి పలువురు అధికారులు పరోక్షంగానూ. కొందరు ప్రత్యక్షంగా సహకరించారు. వారందరిపైన తగిన చర్యలు తీసుకున్నాం, కొందరిని పద్దతి మార్చుకోమని ఆదేశించామన్నారు. కొందరు అధికారు సాధారణ పరిపాలన శాఖ పరిధిలో ఉన్నా రన్నారు. ఇంకా అధికారులను మార్చడమంటే ఎలా కుదురుతుంది, వాళ్ళతోనే పనిచేయించుకోవాలి, మన దారిలోకి తీసుకుని రావాలన్నారు. తాను ఎవ్వ రిపైనా చర్యలు ,కక్షసాధింపు పద్దతులు తీసుకోనన్నారు. తీవ్ర తప్పిదాలు చేసిన వారిని మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. ఆయన సహజవనరులపై శ్వేత పత్రం విడుదల సందర్భంలో ఈ విష యాన్ని ప్రస్తావించారు. బోగాపురం ఎయిర్‌పోర్టు సమీపంలో ఇటీవల పదవి విరమణ చేసిన కీలకాధికారి ప్రమేయాన్ని గురించి కొందరు మాట్లాడుతున్నారని, తాము ఈ అంశంపై వాస్తవాలు తెలియకుండా మాట్లాడనన్నారు. గత ప్రభుత్వంపై వచ్చిన అభియోగాలన్నింటిని దృవీకరించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆడపిల్లల జోలికి ఎవ్వరైనా రావాలంటే భయపడే విధంగా చేస్తాం**

రాష్ట్రంలో ఎవ్వరైనా సరే ఆడపిల్లల జోలికి వస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. దుష్టులను చూస్తూ ఊరుకోమన్నారు. మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి, హత్య ఘటనను ఆయన ప్రస్తావిస్తూ, ఇది తన హృదయాన్ని కలిచివేసిందన్నారు. ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. నిందితులు మైనర్లు అయినంత మాత్రాన జాలి చూపించేది లేదన్నారు. ఇటువంటి పరిస్దితులు రాష్ట్రంలోకి వచ్చాయంటే ఇందుకు కారణం గత ప్రభుత్వ విధానాలన్నారు. గంజాయి. మాదక ద్రవ్యాలు మైనర్లును నాశనం చేసే రీతిలో గత ప్రభుత్వం ప్రోత్స హించిందన్నారు.

# కేంద్ర మంత్రి 'పెమ్మసాని' జోక్యంతో రద్దయిన రైళ్ల పునరుద్ధరణ

## స్పందించిన దక్షిణ మధ్య రైల్వే



**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రైల్వేప్రయాణికుల ఇక్కట్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక్క లేఖతో పరిష్కరించారు. గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా ప్రయాణించే రెండు రైళ్ల రాకపోకల రద్దుపై రైల్వే అధికారులుతో మాట్లాడి తక్షణమే అందుబాటులోకి వచ్చేలా చేశారు. నూతన రైల్వే లైన్ నిర్మాణం, రైల్వే సిగ్నలింగ్ ఆధునీకరణ నేపథ్యంలో ఇటీవల 25 ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దుచేస్తున్నట్టుగా రైల్వేశాఖ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా రాకపోకలు సాగించే రెండు రైళ్లను కూడా దక్షిణమధ్య రైల్వే అధికారులు తాత్కాలికంగా రద్దుచేశారు. దీంతో ఒంగోలు-బాపట్ల-తెనాలి మీదుగా విజయవాడకు నిత్యం ప్రయాణించే కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రయాణికుల సమస్యను దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు కేంద్ర మంత్రి పెమ్మసాని సోమవారం లేఖ రాశారు. డాక్టర్ పెమ్మసాని జోక్యంతో రైల్వే జీఎం తక్షణమే స్పందించారు. విజయవాడ-గూడూరు, గూడూరు-విజయవాడ మార్గం గుండా ప్రయాణించే 12734, 12733 రైళ్లను పునరుద్ధరిస్తూ సోమవారం సాయంత్రానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ రెండు రైళ్ల రద్దుతో స్తంభించిన ప్రయాణాలు ఈ ఆదేశాలతో మళ్లీ ముందుకు కదటంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.

# కేదార్‌నాథ్ ఆలయం నుంచి 228 కిలోల బంగారం మాయం?

**ముంబయి, జులై 15:** దేశంలోని పన్నెండు జ్యోతిర్లింగ పీఠాల్లో ఒకటైన ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి 228 కిలోల బంగారం మాయమైందని జ్యోతిర్మఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద్ తెలిపారు. కేదార్‌నాథ్‌లో గోల్డ్ కుంభకోణం జరిగిందని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కేదార్‌నాథ్‌లో గోల్డ్ స్కామ్ జరిగింది. ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించడం లేదు? అక్కడ ఒక కుంభకోణం జరిగిన తర్వాత ఇప్పుడు ఢిల్లీలో కేదార్‌నాథ్ నిర్మిస్తామని అంటున్నారు. అప్పుడు మరో స్కామ్ జరుగుతుంది. కేదార్‌నాథ్ నుంచి 288 కిలోల బంగారం మాయమైంది. దానిపై ఎలాంటి ఎంక్వయిరీ ప్రారంభం కాలేదు. దీనికి కారణం ఏమిటి? ఇప్పుడు ఢిల్లీలో మరో కేదార్‌నాథ్ నిర్మిస్తామంటున్నారు. ఇది జరక్కూడదు అని అవిముక్తేశ్వరానంద్ సరస్వతి అన్నారు. ఢిల్లీలో మరో కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తమవు తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసనల్లో కేదార్‌నాథ్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు. ఢిల్లీలో జులై 10న జరిగిన ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి హాజరయ్యారు.

# వారాహి నవరాత్రుల పూర్ణాహుతి

## జోరు వర్షంలోనూ ఆషాడమాస సారె

## 19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు ప్రవచనామృతం

**ఇంద్రకీలాద్రి, జూలై 15, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న వారాహి నవరాత్రోత్సవాలకు సోమవారం పూర్ణాహుతి నిర్వహించారు. రుద్రహోమం నిర్వహించే యాగశాల ప్రాంగణంలో ఈ పూర్ణాహుతి నిర్వహించగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ఇఓ కెఎస్ రామారావు, ఆయన సతీమణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జోరున వర్షం- వెల్లువలా భక్తబృందాల ఆషాడం సారె:** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం సోమవారం జోరుగా కురుస్తున్న వానలోనూ అదే భక్తితో సారెను సమర్పించారు. దుర్గమ్మ ఆలయంలోని కేశఖండనశాల విభాగం వారు తమ కుటుంబాలతో కలిసి దుర్గమ్మకు సోమవారం ఆషాడం సారెను అందజేశారు. ఆలయ మర్యాదలతో ఇఓ కెఎస్ రామారావు ఎదురేగి వారికి మంగళ స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనానికి తోడ్కొనివెళ్ళారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశఖండనశాల విభాగంలోని అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనాలు అందించారు. అలాగే దుర్గమ్మకు సోమవారంనాడు సాయంత్రం 5 గంటలవరకు కేశఖండనశాల సిబ్బంది 150 మంది, విజయవాడకు చెందిన శ్రీకరి సేవా సమితి వారు 150 మంది బృందం, వాసవి క్లబల్ ఆదర్ష మహిళా సంఘం బృందం 100 మంది, కె మల్లికార్జునరావు బృందం 45 మంది, రామకృష్ణ కోలాటసంగం బృందం 30 మంది, గుడివాడ నుండి మురళి కృష్ణ కోలాటం వారి బృందం 45 మంది, నూజివీడు నుండి దుర్గా బృందం 35 మంది, గుంటూరు నుండి బాలాజీ సేవాసమితి 50 మంది బృందం, సాయినందం భక్తిబృందం 60 మంది, ఉండవల్లి సెంటర్ నుండి టి లక్ష్మి బృందం 50 మంది, శ్రీ రామభక్తబృందం 35 మంది, మరియు వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 23 భక్తబృందాలు వారు కలిపి 1030 మంది సభ్యులు దుర్గమ్మ కు ఆషాడం పవిత్ర సారెను అందించారు. ఆషాడం సారె ను తీసుకొచ్చిన బృందాలకు , సభ్యులకు ఇఓ కెఎస్ రామారావు, అధికారులు మంగళకర స్వాగతాలు పలికి దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు తమ సారెను 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్ద వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తబృందాలకు వేదాశీర్వచనాన్ని అందించారు.



పూజలందుకుంటున్న వారాహి మాత, వారాహి నవరాత్రుల పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

**19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు ప్రవచనామృతం**

ఈనెల 19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు అంశంపై బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ తమ దివ్య ప్రవచనామృతాని ్న అందజేస్తారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. సాయంత్రం 6 నుండి 8 వరకు జరిగే ఈ ప్రవచన కార్యక్రమ ఏర్పాట్లను ఇఓ సోమవారం సమీక్షించారు. అధికారులనడిగి ఏర్పాట్ల వివరాలను తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తులు ఈ ప్రవచనానికి విశేషంగా హాజరై దుర్గమ్మవారి ఆశీస్సులు అందుకోవాలన్నారు.

# ఫ్యాన్సీ నంబర్లతో తెలంగాణ రవాణా శాఖకు భారీగా ఆదాయం

## ఆన్‌లైన్ వేలంలో రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు

## అదృష్టసంఖ్య, క్రేజ్ పేరుతో ఎంతైనా వెచ్చిస్తున్న వాహనదారులు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నెంబర్లు భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. అదృష్ట సంఖ్య అని కొందరు వాహనదారులు, క్రేజ్ పేరుతో మరికొందరు ఫ్యాన్సీ నంబర్లను ఎంత భారీ మొత్తమైనా చెల్లించి కొనుగోలు చేయడానికి వెనుకాడటం లేదు. ఈ ట్రెండ్ ఇప్పటిది కాకపోయినప్పటికీ ఈమధ్య కాలంలో బాగా పెరిగింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గత పదేళ్లుగా రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్ టీఎస్ పేరుతో ఆన్‌లైన్ విక్రయంలో అమ్మకాలు జరిగాయి. అయితే, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పేరును టీజీగా మార్చాలని నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్ర మంత్రివర్గ తీర్మానాన్ని కేంద్ర రవాణా శాఖ ఆమోదించింది. దీంతో రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో టీఎస్ పేరును టీజీగా మార్చడానికి మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో టీజీ పేరుతో రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. దీంతో ఆదాయంపై కన్నేసిన రాష్ట్ర రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్లను వేలం వేయడం ద్వారా భారీగా ఆదాయాన్ని రాబట్టాలని నిర్ణయించింది. గత మార్చి నెలలో ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో మొట్టమొదటి టిజి 09 0001 నంబర్‌కు రవాణా శాఖ వేలం నిర్వహించగా, రూ.9.61 లక్షలకు ఓ వాహనదారుడు కొనుగోలు చేశాడు. అలాగే, టిజి 09 0909, టిజి 09 0005, టిజి 09 0369, టిజి 09 0007, వరుసగా రూ.2,30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.07 లక్షలకు అమ్ముడుపోయాయి. తాజాగా, సికింద్రాబాద్ ఆర్టీవో కార్యాలయంలో ఓ ఫ్యాన్సీ నంబరు రవాణా శాఖకు కాసుల పంట పండిం చింది. టీజీ 10 9999 నంబరును వేలం వేయగా, రూ.6,00,999కి అమ్ముడు పోయింది . ఈ నంబరును చేజిక్కించుకోవడానికి మరో ఐదుగురు పోటీ పడ్డారు. చివరగా అత్యధికంగా రూ.6,00, 999 రికార్డు స్థాయి లో అమ్ముడు పోయింది. ఆ తరువాత 10ఎ 0001 అలాగే, 10ఎ 0009 నంబర్లు వరుసగా రూ.3,60,000, రూ.2,61,000 ఆదాయాన్ని రవా ణా శాఖకు తెచ్చిపెట్టాయి. చివరగా టీజీ 10ఎ 0005 నంబరు కేవలం రూ.51,500కు అమ్ముడు పోయింది. టిజి 09 0909, 09 0005, 09 0002, 09 09369, 09 0007 నంబర్లు వరుసగా రూ.2.30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.20 లక్షలుతో పాటు రూ.1.07 లక్షలకు వేలంలో అమ్ముడు పోయాయి. కాగా, వేలం ఫ్యాన్సీ నంబర్ల విక్రయంతో మొత్తంగా తెలంగాణ రవాణా శాఖకు రూ.30,49,589 రూపాయల ఆదాయం సమకూరిందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

16-7P□g7exHMNWJQE.qxd:16-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:40 AM Page 1



## డ్రగ్స్‌రహిత తెలంగాణ లక్ష్యంగా
## ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు ముమ్మరం
### భారీగా మత్తుమందు పౌడర్ పట్టివేత

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త :** తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం ముమ్మర చర్యలు చేపట్టింది. డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఎక్కడికక్కడ పట్టుకుంటూ అమ్మకందార్లు, వినియోగదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నది. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌టిఎఫ్ బృందాలు నిరంతరం నిఘాతో ఉక్కుపాదం మోపుతున్నాయి. ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాలతో తాజాగా మెదక్ జిల్లాలో మత్తుమందుగా వినియోగించే పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. మెదక్ జిల్లా కొకోలే టోల్‌గేట్ వద్ద ఎక్సైజ్, ఎన్‌పోర్స్‌మెంట్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు రాజస్థాన్ నుంచి మత్తుమందుగా వినియోగించే 609 గ్రాముల పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. సంగారెడ్డిలో మరో కేసులో మరో 300 గ్రాముల పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. ఈ రెండు కేసుల్లో రాజస్థాన్‌కు చెందిన అనిల్ కుమార్, మిశ్రారాం అనే వ్యక్తులను అరెస్టు చేశారు. మెదక్ ఎక్సైజ్ డిటిఎఫ్, సంగారెడ్డి టీంలు దాడి చేసి పట్టుకున్నాయి. మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ దాడిలో డీపీఈవో డా.నవీన్ చంద్రా, ఏఈఎస్ మణెమ్మ, సంగారెడ్డి ఏఈఎస్ శ్రీనివాసరావు, సీఐలు గాంధీ నాయక్, శంకర్‌తో పాటు ఎస్సైలు హన్మంతు, యాదయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎత్తరి మారయ్య, ప్రభాకర్ తదితరులు

## వడ్డెర కులస్తులకు
## ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
### రాష్ట్ర వడ్డెర సంఘం డిమాండ్

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర వడ్డెర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎత్తరి మారయ్య, ప్రభాకర్‌లు మాట్లాడుతూ .వడ్డెర కులస్తులు వెనకబడిన తరగతులకు చెంది కాయకష్టం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న కష్టజీవులని వారిపై ప్రభుత్వం చిన్నచూపు తగదన్నారు. తమజాతి బిడ్డలు ఎంతోమంది వృత్తిచేసుకుంటూ మరణించిన సంఘటనలు సైతం ఉంటాయన్నారు. కావున వడ్డెరుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ అవసరమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి స్పందించి మరణించిన వడ్డెర కులస్తులకు 25లక్షల భీమా అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గతప్రభుత్వం ఇచ్చిన ఎకరా భూమి ,కోటి రూపాయలను భవన నిర్మాణం కోసం ఈప్రభుత్వం 5కోట్లకు పెంచాలని ఆ భవనానికి స్వాతంత్ర్య సమర యోధుదు వడ్డే ఓబన్న పేరు పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు గండయ్య, శివరాత్రి వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్-2024 వెబ్‌ఆప్షన్లకు గడువు పెంపు
### 17 వరకు అవకాశం..19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా సోమవారంతో ముగిసిన వెబ్ ఆప్షన్ల గడువును పొడిగించారు. ఈ నెల 17 వరకు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పిస్తున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు సీట్ల కేటాయింపు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా.. హైదరాబాద్‌లో మాత్రం ఆదివారం కూడా కొనసాగించారు. గడువు ముగిసే నాటికి సుమారు 91వేల మందికి పైగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినట్టు తెలుస్తోంది. కౌన్సెలింగ్‌లో భాగంగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి శుక్రవారంతో గడువు ముగిసింది. గడువు ముగిసే సమయానికి 99,170 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్‌బుక్ చేసుకున్నారు. ఈ నెల 8 నుంచి వెబ్‌ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. ఇప్పటి వరకు 93,167 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్ల గడువును ఈ నెల 17 వరకు కొనసాగించనున్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకి ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## అందుబాటులోకి 8 కొత్త వంగడాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సృష్టించిన 8 కొత్త వంగడాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ నాణ్యమైన వంగడాల్లో వరి, మొక్కజొన్న, రాగి, జొన్న రకాలకు చెందిన వంగడాలు ఉన్నాయి. సెంట్రల్ వెరైటర్ రిలీజ్ కమిటీ, రాష్ట్రా స్థాయి వెరైటర్ రిలీజ్ కమిటీ ఆమోదంతో వీటిని యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. వీటిలో తెగుళ్లను నిరోధించగలిగే ఆర్‌ఎన్‌ఆర్ 28361, కేఎన్‌ఎం 7037, డబ్ల్యూజీఎల్ 1289, ఉల్లికోడును తట్టుకోగలిగే వరంగల్ 119 వరి వంగడాలతో పాటు, మొక్కజొన్నలో హైబ్రీడ్ డీహెచ్‌ఎం 206, జొన్నలో మాల్దండి రకానికి ధీటుగా తాండూర్ పరిశోధనా స్థానం తయారు చేసిన ఎస్‌వీటీ 55, సజ్జలో హైబ్రిడ్ పీబీహెచ్ 1625, కాల్షియం అధికంగా ఉండే పీఆర్‌ఎస్ 38 రాగి వంగడాలు ఉన్నాయి.

## మహిళపై సామూహిక అత్యాచారం ఘటనలో
## పోలీసుల అదుపులో ఉబెర్ డ్రైవర్.. పరారీలో ఇద్దరు

**హైదరాబాద్ (అల్వాల్), జులై 15, ప్రభాతవార్త:** మహిళపై సామూహిక అత్యాచారం ఘటనలో ఉబెర్ డ్రైవర్ పోలీసులు అదుపులో ఉండగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు జవహర్‌నగర్‌లోని యువతి (29) బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళతో పాటుగా ఉబెర్ డ్రైవర్ అదేరోజు రాత్రి మచ్చబొల్లారం లోని ఓ కంపౌండ్‌లో కల్లు సేవించినట్లు తేలింది. యాప్రాల్‌లో ఆటో బుక్ చేసుకుని అల్వాల్ పోలీసు స్టేషన్‌కు వచ్చి భర్తపై ఫిర్యాదు చేసిన మాట కూడా వాస్తవం. ఫిర్యాదు చేసి ఇంటికి వెళుతున్న క్రమంలోనే అత్యాచార ఘటన జరిగిందని బాధితురాలు పేర్కొన్నారు. పరారీలో ఉన్న వారుగా పేర్కొంటున్న ఇద్దరు వ్యక్తులు కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.

## తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన
## అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి
### ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమితి అధ్యక్షుడు సుల్తాన్ యాదగిరి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వపరంగా గుర్తించి చిన్న కుటుంబాలను ఆదుకున్నారని, అమరుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని కోరింది. తెలంగాణ సమరయోధుల విస్తృత కమిటీని అధికారికంగా వెంటనే ఏర్పాటు చేయాలని, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులకు గుర్తింపుపత్రాలు ఇవ్వాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిన దాని ప్రకారం ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలంతోపాటు 4 గదుల ఇంటిని నిర్మించి ఇవ్వాలి తదితర డిమాండ్లతోపాటు అమరవీరుల స్మృతి వనం 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# షాద్‌నగర్ అభివృద్ధి ఇక శరవేగం

### రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
### పక్షం రోజుల్లో చటాన్‌పల్లి ఆర్‌ఓబి ప్రారంభం

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త:** 44వ జాతీయ రహదారిపై ఉన్న షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఇక శరవేగంగా జరగనున్నదని, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు మరో 15 రోజుల్లో ప్రారంభం కాబోతున్నాయని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించే క్రమంలో హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ మీదుగా వెలుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారెడ్డిలకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ బైపాస్‌లోని పారడైస్ హోటల్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి పూలమాల శాలువ వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న చటాన్‌పల్లి ఆర్వోబీ బ్రిడ్జి పనులు మరో 15 రోజుల్లో ప్రారంభం కాబోతున్నాయని ఆయన షాద్‌నగర్ ప్రజలకు శుభావార్త తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి గతంలో 90 కోట్ల వ్యయంతో సిద్ధం చేసేందుకు ప్రణాళికలు చేశారని ఆ నిధులు సరిపోవని మీ ఎమ్మెల్యే శంకర్ చొరవతో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 190 కోట్లకు పెంచడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా 4 కోట్ల నిధులతో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌ను నిర్మించబోతున్నామని ఆయన మీడియాకు తెలిపారు. హైద రాబాద్ నుంచి కర్నూల్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం కేంద్ర మంత్రిని కలవడం జరిగిందని తెలిపారు. ఈ పనులకు 5వేల కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించబడ్డాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ... షాద్‌నగర్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్దే తమ ధ్యేయమని, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంత్రి వెంట జడ్చర్ల నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి తరలి వెళ్లారు.


మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే శంకర్ తదితరులు

## నిరుద్యోగుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం అవసరం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 15, ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యల సాధన కోసం నిరుద్యోగులు ఉద్యమించడం సమంజసమేనని, వాటిని పరిష్కరించడానికి సిఎం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని రాజ్య సభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి సోమవారం ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ప్రభుత్వం నిరుద్యోగుల ఉద్యమాలపై నిర్బంధం విధించడం సరికాదన్నారు. గ్రూప్-1లో మెయిన్స్‌కు పరీక్షలకు 1:100 మంది కోరుతున్నారని, బిసి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు అమలులో అన్యాయం జరిగిందని, దీనిపైన చర్చించాలని, గ్రూప్-1లో 563 నుంచి 1600ల కు పోస్టులను పెంచాలని, గ్రూప్-2లో 780 నుంచి 2 వేల వరకు పోస్టులు పెంచాలని, గ్రూప్-3 పోస్టులను 1100 నుంచి 3 వేలవరకు పెంచాలని నిరుద్యోగులు కోరుతున్నారని, టీచర్ పోస్టులు 11 వేల నుంచి 25 వేలకు పెంచాలని, డిఎస్సీ రెండు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లతో ఉద్యమాలు చేస్తున్న నిరుద్యోగులతో చర్చిద్దామన్నారు. పార్లమెంట్ లోనూ 25 వేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్ర విద్యామంత్రి గురు చేశారని ఆర్.కృష్ణయ్య తెలిపారు. పైడిమాండ్లపై సిఎం, మంత్రులు నిరుద్యోగుల నోరునొక్కే ప్రయత్నం చేయడం సరైనది కాదన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాల మెరుగుదలకు కృషి

### ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ


సోమవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాల కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ తదితరులు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకా శాలను మెరుగుపర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతోందని ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహ్మద్ అలీషబ్బీర్ అన్నారు. సోమవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాలు నగరంలోని బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అలీషబ్బీర్ జ్యోతిని వెలిగించి కార్య క్రమాన్ని ప్రారం భించి ప్రసంగిం చారు.

సెట్విన్ ఎండి కె. వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో సెట్విన్, పర్యా వరణ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను అతిథులు తిలకించారు. సెట్విన్ సంస్థను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందన్నారు. యువత సంస్కృతిని ప్రతిబింబిం చడానికి కృషి చేయడానికి తోడుగా క్రీడలు ఇతర రంగాలలో దృష్టిని సారిస్తే ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడలను అభివృద్ధి చేయడానికి క్రీడలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉత్తమమైన అవకాశాలను అందించ డానికి ముందుకు సాగుతోందన్నారు. శాసనసభమండలి సభ్యురాలు సురభివాణి దేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు అధునాతన కోర్సులను ప్రవేశపెట్టి శిక్షణ ఇవ్వడం విశేషమన్నారు. రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్ మాట్లాడుతూ యువతీ యువకుల్లో నైపుణ్యత పెంచుకోవడానికి సెట్విన్ లాంటి సంస్థలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మీరా రెహ్మత్ అలీబేగ్ ఖాద్రీ,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కె.శివరాంరెడ్డి మాట్లాడారు. తెలంగాణ చేనేత వస్త్రాలు పోచంపల్లి, గద్వాల్, నారాయణపేట, గొల్లభామ చీరలను ఉపయోగించి సెట్విన్‌కు చెందిన ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులు సంప్రదాయ ఫ్యాషన్ షోతో పాటు సంస్థ బ్యూటీషియన్ విద్యార్థులచే బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షో కూడా అద్భుతంగా సాగింది.

ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేశ్‌బాబు, తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూ టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్మోహన్‌రెడ్డి, జువ్వాడి శ్రీచరణ్, కోశాధికారి ఐలిరెడ్డి పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన నకిలీ విద్యుత్‌వైర్లు

### వ్యాపారి అరెస్టు.. బడా కంపెనీల పేరిట కల్తీ సరుకు అమ్మకాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు నకిలీ కరెంటు వైర్లు అమ్ముతున్న ఓ వ్యాపారి పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద పేరెన్నిక గల బడా కంపెనీల పేరిట వున్న 77 లక్షల రూపాయల నకిలీ కరెంటు వైర్లు పట్టుబడ్డాయ. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజ స్తాన్‌కు చెందన దయారాం చౌదరి (21) కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి గౌలిగూడ ప్రాంతంలో పవన్ ఎంటర్ ప్రైజెస్ పేరిట ఒక దుకాణం తెరిచి కరెంటు వైర్లు అమ్మసాగాడు. మొదట్లో నాణ్యమైన వస్తువులు అమ్మిన ఇతను ఇందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో దారి తప్పి నకిలీ ఉత్పత్తులు అమ్మసాగాడు. ఈ క్రమం లో ఇతని బావమరిది నరేంద్ర చౌదరి వెంట వుండే వాడు. గుజరాత్, ఢిల్లీ సహా మరికొన్ని ప్రాం తాల నుంచి ఫినొలెక్స్, వి గార్డ్, పా లికాబ్, అంకూర్, గోల్డ్‌మెడల్, జీఎం కంపెనీ వంటి బడా కంపె నీలకు చెందిన ఉత్పత్తులుగా నమ్మిస్తూ దొంగ సరుకును మార్కెట్లో తనకు తెలిసిన వారి ద్వారా అమ్మించసాగాడు. ఈ గోల్‌మాల్‌లో ఇతని బావ మరిది ఇతని బావమరిది నరేంద్ర చౌదరి వెంట వుండేవాడు. కాగా ఈ గోల్‌మాల్ వ్యవ హారాలపై పక్కా సమాచారం అందు కున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం రాత్రి గౌలిగూడలోని దయారాం చౌదరి దుకాణంపై దాడిచేయగా 77 లక్షల నకిలీ కరెంటు వైర్లు పట్టు బడ్డాయి. ఈ కేసులో ఇతని బావమరిని నరేందర్‌చౌదరి పారిపోయాడు. ఇతని కోసం గాలిస్తు న్నారు. పట్టుబడ్డ వ్యాపారిని నకిలీ సరుకును తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

## రచయితల స్పర్ధతోనే సాహిత్య వికాసం

### సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి
### వైభవంగా ఉత్తమ గ్రంథాలకు సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి పురస్కారాలు ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 15, ప్రభాతవార్త :** ఉత్తమ సాహిత్యం, సాహిత్య వికాసం పరిఢ విల్లాలంటే రచయితల్లో పోటీతత్వం ఎంతో అవస రమని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు, సారస్వత పరిషత్తు అధ్య క్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. పోటీ తత్వంతో సృజనశక్తిని పెంచుకుంటూ ముందుకు సాగితే తప్పక బహుమతి రావడమేకాక పాఠకుల్లో ఆదరణ పెరుగుతుందని స్పష్టం చేశారు. తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో వెలువడిన ఉత్తమ గ్రంథాలకు తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి పురస్కారాలను అందించింది. ఈ మేరకు బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామాను జరావు కళామందిరంలో సోమవారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతోప న్యాసంలో పురస్కారాల నేపథ్యాన్ని, స్వీకర్తల విశేషాలను వివరించారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోప న్యాసంలో ఎంతో పారదర్శకంగా మూల్యాంకన ప్రకారం ప్రామాణికంగా పురస్కారాలకు ఎంపిక జరిగిం దని, ఎవ్వరూ అసంతృప్తితో లేరని తెలుపుతూ అందుకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పరిషత్తు ఆర్థిక స్తోమతకు, నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కార్య క్రమాలకు అనుగుణంగా సహాయ సహకారాలు అందిం చడానికి మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చినందుకు ఆనందాన్ని, కృతజ్ఞతలు వెల్లడించారు. అనంతరం పరిషత్తు కార్యవర్గ సభ్యుడు రింగు రామమూర్తి నిర్వహణలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా. జె.చెన్నయ్యలు పద్య/గేయ కవిత్వంలో రాచాలపల్లి బాబు దేవిదాసశర్మ; వచన కవిత్వంలో గోట నిర్మలారాణి; నవలలో డా. మెన్నం ఉపేందర్; సాహిత్య విమర్శలో బండారి రాజ్‌కుమార్; కథలో డా. పసునూరి రవీందర్; ఇతరాల విభాగంలో రావుల పుల్లాచారిలను ఘనంగా సత్కరించి ఉత్తమగ్రంథ పురస్కారాలను; పోలీస్ భూమేష్ రచించిన స్వేచ్ఛకు సంకెళ్లు కవితా సంపుటికిగాను యువ పురస్కారం; పుస్తకాలతో నిమిత్తం లేకుండా సాహిత్యరంగంలో సమగ్ర కృషిని గుర్తిస్తూ ప్రతీయేటా నలుగురు ప్రముఖులకు పరిషత్తు అందజేస్తున్న వరిష్ట పురస్కారాలను సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య; కవి, రచయిత జింబో; ప్రజాకవి జయరాజు; కథా నవలా రచయిత బోరి మురళీధర్‌లకు అంద జేశారు. ఉత్తమ గ్రంథ రచనలు, వరిష్ట పురస్కారాల గ్రహీతలకు పుర స్కారంతోపాటు ఒక్కొక్కరికి 20వేల రూపాయల నగదు, యువ పురస్కారానికి 10వేలతోపాటు జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. చివరిగా పురస్కార గ్రహీతలు తమ స్పందన తెలిపారు.


సభలో ప్రసంగిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, రామమూర్తి, పురస్కారగ్రహీతలు

## దివ్యాంగులకు తప్పని సదరం కష్టాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** సదరం స్లాట్ల బుకింగ్‌కై వికలాంగులు ప్రధానంగా దివ్యాంగులు అష్టకష్టాలు పడుతున్నారు. గతంలో స్లాట్ల రిజిస్ట్రేషన్ల కోసం మీ సేవ చుట్టూ నెలల తరబడి తిరిగినా బుక్ కావడంలేదు. ప్రస్తుతం ప్రభుత్వం స్లాట్ బుకింగ్‌ను నిరంతర ప్రక్రియగా చేసినా ఫలితం లేకుండా పోయింది. స్లాట్ బుక్ అయినా ఫోన్‌కు మెసేజ్ రాకపోవడంతో తాము ఎప్పుడు హాస్పిటల్‌కు వెళ్లి టెస్టులు చేయించుకోవాలో తెలియడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ డేట్ ఎప్పుడని ఆసుపత్రులు, డీఆర్‌డీవో, డీఎంహెచ్‌వో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు సదరం క్యాంపుల్లో డాక్టర్ల కొరత వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది సదరం సర్టిఫికెట్ల కోసం ఎదురు చూస్తుండగా, ప్రతీ నెలా 200 నుండి 250 స్లాట్లు కూడా ఉండని పరిస్థితి ఏర్పడింది.

## ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి
### బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. రేషన్‌కార్డు అనే నిబంధన పెట్టి చాలా మందికి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఒకే రేషన్ కార్డులో ఉన్న అన్నదమ్ములు భూములు పంచుకుని విడివిడిగా లోన్ తీసుకుంటే వారి పరిస్థితి ఏమిటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఎనిమిది నెలలు అవుతున్నా, ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, కానీ ఇప్పుడు రుణమాఫీఇ మాత్రమే రేషన్‌కార్డును లింక్ చేస్తోందని విమర్శించారు. ఇంటో ఒకే రేషన్‌కార్డు మీద చాలా మంది ఉన్నారని అందులో నలుగురి మీద లోన్ ఉంటే ఒక్కరికి చిన్న ఉద్యోగం ఉన్నా కుటుంబం మొత్తానికి తెల్ల రేషన్ కార్డు తీసేస్తామని చెప్పారన్నారు.

## విమాన ఇంధన పన్ను 10 శాతానికి పెంపు!
### సర్కార్ యోచన

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** ఆదాయన్ని పెంచుకునే మార్గాలను తెలంగాణ సర్కార్ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా విమానాలకు వినియోగించే ఇంధనం (ఏటీఎఫ్) పన్నుపై దృష్టి సారించింది. విమానాల ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ప్రస్తుతం 5 శాతం ఉండగా, దాన్ని రెట్టింపు అంటే 10 శాతానికి పెంచాలని ఆలోచన చేస్తోంది. ఇందువల్ల రాష్ట్ర ఖజానాకు ఏడాదికి 300 కోట్ల రూపాయల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తోంది.

## 8 జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎనిమిది జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూలమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందించింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యాంగా కలిగి ఉంది. తెలంగాణలో అధికారులు నిర్ధారించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, కొత్తగూడెంలో 11 వేల ఎకరాలు, నల్లగొండలో 6,700 ఎకరాలు, మహబూబాబాద్‌ల 5,000 ఎకరాలు, సిద్ధిపేట్‌లో 4,800 ఎకరాలు, సూర్యాపేట్‌లో 4,800 ఎకరాలు, నిర్మల్‌లో 4,200 ఎకరాలు, జగిత్యాలలలో 3,850 ఎకరాలు, వరంగల్‌లో 3,800 ఎకరాలు, భువనగిరిలో 3,500 ఎకరాలు, జనగామ్‌లో 3,400 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,000 ఎకరాల్లోనూ ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని లక్ష్యాలను నిర్ణయించింది.


16-7pg10.qxd:16-7pg10.qxd 01/01/01 6:49 AM Page 1



ఆట

# మీరు రాకుంటే.. మేమూ రాలేం

## ఛాంపియన్ ట్రోఫీకి భారత్ నిరాకరిస్తే.. శ్రీలంక టి 20 వరల్డ్ కప్‌కు రానన్న పాక్



### భారత్‌కు స్పష్టం చేసిన పాకిస్థాన్

### ఈ ట్రోఫీకి టీమిండియా ఇక దూరమే

**ఢిల్లీ:** తమ దేశంలో జరగబోయే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్ ట్రోఫీ-2025లో పాల్గొనేందుకు భారత్ నిరాకరించడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిబిసి) తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ టోర్నీలో ఆడేందుకు భారత్ జట్టు పాకిస్థాన్‌కు రాకపోయినట్లయితే తాము కూడా అది పద్ధతిని అవలంబిస్తామన తెలిపింది. ఇందులో భాగంగా ప్రధానంగా భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యం ఇచ్చే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో తాము అక్కడి వచ్చి ఆడబోమని హెచ్చరించింది. అంతేకాకుండా ఛాంపియన్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించిన టోర్నీ మొత్తం మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోనే జరగాలని పాక్ క్రికెట్ బోర్డు పట్టుపడుతోంది. కాగా ఛాంపియన్ ట్రోఫీపై భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులను ఏ విధంగా సమన్వ యం చేసుకోవాలనేదానిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మల్లగ ుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇక ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకూ శ్రీలంక వేదికగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వార్షిక సమావేశం జరగనుంది. ఈ సమా వేశంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్ ట్రోఫీ మ్యా చ్‌ల సమస్యకు ఒక పరిస్కారం దొరికే అవకాశం ఉంది. కాగా పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీకి పంపిన ఛాంపియన్ ట్రోఫీ ముసాయిదా షెడ్యూల్ ప్రకారం భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రెండు జట్ల మధ్య 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండో పాక్ మ్యాచ్‌కు జరిగే ఈ మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ,రావల్పిండిలో జరుగుతాయి. ఈ మేరకు ఈ ట్రోఫీకి సంబంధించి పిసిబి ప్రణాళికను రూపొందించింది. ఇందులో లాహోల్‌లో 7మ్యాచ్‌లు, కరాచీలో 3 మ్యాచ్‌లు, రావల్సిండిలో 5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు అందులో ప్రతిపాదించింది. ఈ ఇండో పాక్ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌లోని లాహోర్ ఆతిధ్యం ఇవ్వనుంది. ఓపెనింగ్‌తో పాటు, రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు కరాచీ, రావాల్సిండిలో జరుగుతాయి. ఫైనల్ మాత్రం లాహోర్‌లో నిర్వహించనుంది. ఇక పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిధ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సి న ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. అప్పుడు కూడా టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. అయితే తాజాగా పాక్ హైబ్రిడ్ మోడల్‌ను వ్యతిరేకించడంతో ఇక భారత్ ఈ టర్నీకి దూరంగా ఉండే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.



## కోపా అమెరికా కప్ విజేత అర్జెంటీనా

**ఢిల్లీ:** కోపా అమెరికా ఫుట్ బాల్ టోర్నీ-2024 విజేతగా అర్జెంటీన నిలిచింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం జరిగిన ఫైనల్లో కొలంబియాను 1-0 తేడాతో ఓడించిన అర్జెంటీనా, 16వ సారి కోపా అమెరికా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగింది. నిర్ణీత సమయంలో మ్యాచ్ ఫలితం తేలకపోవడంతో 30 నిముషాలు అదనపు సమయం కేటాయించారు. ఎక్స్‌ట్రా సమయం కూడా ముగుస్తుండడంతో ఈ మ్యాచ్ పెనాల్టీ షూట్ అవుట్‌కు దారి తీస్తుందని అందరూ భావించారు. సరిగ్గా ఇదే సమయంలో అర్జెంటీనా సబ్‌స్టిట్యూట్ స్ట్రైకర్ లౌటారో మార్టినెజ్ అద్భుతం చేశాడు. 112వ నిముషంలో గోల్ కొట్టిన మార్టినెజ్ తన జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మిగిలిన 8 నిముషాల్లో కొలంబియా గోల్ సాధించలేకపోవడంతో అర్జెంటీనా టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. కాగా అర్జెంటీనా ఫుట్ బాల్ స్టార్, కెప్టెన్ లియోనెల్ మెస్సీకి ఇదే ఆఖరి కోపా అమెరికా కావడం గమనార్హం. దీంతో అతడికి తన సహచరులు అద్భుతమైన విజయంతో వీడ్కోలు పలికారు. ఈ మ్యాచ్‌లో గాయపడిన మెస్సీ మ్యాచ్ మధ్యలోనే మైదానాన్ని వీడాడు. అనంతరం కన్నీరు పెట్టుకున్నాడు.

## ఇంగ్లండ్, స్కాట్లాండ్ టూర్‌కు ఆసిస్ రెఢీ

### జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా



**ఢిల్లీ:** ఇంగ్లండ్, స్కాట్లాండ్‌తో పరిమితి ఓవర్ల సిరీస్‌లకు ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. ఇందుకలో భాగంగా ఈ రెండు దేశాలతో తలపడే జట్లను ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ మేరకు వీటికి సంబంధించి రెండు వేర్వేరు జట్లను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఓవరాల్‌గా యునైటెడ్ కింగ్‌డమ్ టూర్‌కు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ దూరమయ్యాడు. అతడికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. కంగారులు యూకె పర్యటనలో భాగంగా తొలుత స్కాట్లాండ్‌తో 3 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడనుంది. సెప్టెంబరు 2వ తేదీన ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఆసిస్ ఇంగ్లండ్‌తో 3 టీ 20లు, 5 వన్డేల సిరీస్ ఆడనుంది. ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లండ పర్యటన సెప్టెంబరు 11న ప్రారంభం కానుంది. కాగా ఇరు జట్లతో టీ 20 సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు మిచెల్ స్టార్క్, గైన్ మాక్స్‌వెల్, స్టీవ్ స్మిత్‌కు ఆసిస్ సెలక్టర్లు రెస్ట్ ఇచ్చారు. అయితే వీరు ముగ్గుర వన్డే జట్టులో భాగమయ్యారు. ఈ టూర్‌కు ఆసిస్ వన్డే, టీ 20 జట్టుకు స్టార్ ఆల్ రౌండర్ మిచిల్ మార్ష్ సారధ్యం వహించనున్నాడు. కాగా యువ ఆటగాడు కూపర్ కొన్నోలీకి తొలిసారి ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కింది. అదేవిధంగా యువ సంచలనం ఫ్రైజర్ మెక్‌గర్క్‌కు వన్డే, టీ 20 జట్టులో చోటు దొరికింది. కాగా స్కాట్లాండ్, ఇంగ్లండ్‌తో టీ 20లకుగాను ప్రకటించిన ఆస్ట్రేలియా టీమ్‌లో మిచిల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నే లీ, టీమ్ డేవిడ్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రెజర్-మెక్‌గుర్క్, కామెరాన్ గ్రీన్, ఆరోన్ హార్డీ, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా ఉన్నారు. ఇక ఇంగ్లండ్‌తో వన్డేలకు ప్రకటించిన ఆస్ట్రేలియా జట్టులో మిచ్ మార్ష (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్కస్ లాబుస్చగ్నే-గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా ఉన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు మహిళా టీమ్ ఖరారు

### భారత్ జట్టులో తెలుగు ప్లేయర్స్ షబ్నమ్, యశశ్రీ

ఢిల్లీ: వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో పర్యటించనున్న టీమిండియా మహిళల ఎ జట్టు ఖరారైయింది. ఆస్ట్రేలియా ఎ మహిళల క్రికెట్ జట్టుతో సిరీస్‌లో పాల్గొనే భారత్ మహిళల ఎ జట్టును భారత్ క్రికెట్








కంట్రోల్ బోర్డుకు చెందిన సెలక్టర్లు ప్రకటించారు. 18 మంది సభ్యులతో కూడిన భారత్ ఎ జట్టుకు కేరళకు చెందిన ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి కెప్టెన్‌గా వ్యవహరించనుంది.

ఈ ఎ జట్టులో హైదరాబాద్ అమ్మాయి సొప్పదండి యశశ్రీ, ఆంధ్రప్రదేశ్ పేస్ బౌలర్ షబ్నమ్ షకీల్‌కు స్థానం కల్పించారు. అగస్టు 7వ తేదీ నుండి 25వ తేదీ వరకూ జరిగే ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా మహిళల ఎ జట్టుతో టీమిండియా మహిళల ఎ జట్టు 3 టీ 20లు, 3 వన్డేలు, 1 నాలుగు రోజుల మ్యాచ్ ఆడనుంది. భారత ఎ మహిళల జట్టులో మిన్న మణి (కెప్టెన్), శ్వేత సెహ్రావత్ (వైస్ కెప్టెన్), ప్రియా పూనియా, శుభ సతీశ్, తేజల్ హసబ్‌నస, కిరణ్ నవ్‌గిరే, సజన, ఉమా చెత్రి (వికెట్ కీపర్), శిప్రా గిరి (వికెట్ కీపర్), రాఘవి బిష్త్, సైకా ఇషాక్, మన్నత్ కశ్యప్, తనుజా కన్వర్, ప్రియా మిశ్రా, మేఘన సింగ్, సయాలీ సట్గరే, షబ్నమ్ షకీల్, యశశ్రీ ఉన్నారు.



## యూరో ఛాంపియన్స్‌గా స్పెయిన్

### నాల్గోసారి ముద్దాడిన ట్రోఫీ.. 2-1 తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక యూరో ఫుట్ బాల్ కప్-2024 ఛాంపియన్స్‌గా స్పెయిన్ జట్టు నిలిచింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్స్‌లో ఇంగ్లండ్‌ను 2-1 తేడాతో స్పెయిన్ జట్టు ఓడించింది. దీంతో నాలుగో సారి యూరో కప్ టోర్నీని ముద్దాడిన టీమ్‌గా స్పెయిన్ నిలిచింది. ఈ విజయంలో ప్రధానంగా మైకెల్ ఓయర్జాబల్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరి నిముషం వరకూ హై ఓల్టేజ్ స్థాయిలో సాగిన ఫైనల్ పోరులో 86వ నిముషంలో గోల్ కొట్టిన ఓయర్జాటల్ స్పెయిన్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఫైనల్ మ్యాచ్ ఫస్ట్ హాఫ్ నీవా నేనా అన్నట్లు సాగింది. ఇరు జట్లు కూడా తొలి అర్థ భాగంలో ఒక్క గోల్ కూడా సాధించ లేకపోయాయి. ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి స్పెయిన్, ఇంగ్లండ్ జట్లు 0-0గా నిలిచాయి.ఆ తర్వాత సెకండహాఫ్‌లో 46వ నిముషంలో నికో విలియమ్స్ అద్భుత మైన గోల్‌తో స్పెయిన్ ఖాతా తెరిచాడు. ఇంగ్లండ్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ గోల్ సాధించడంలో విఫమైంది. ఈ క్రమంలో మ్యాచ్ 60వ నిముషంలో ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ కేన్ బయటకు వెళ్లిపోయాడు. అతడి స్థానంలో ఎమీ ఫైనల్ హీరో వాట్కిన్స్ వచ్చాడు. అతడు వచినా కూడా ఫలితం మాత్రం మారలేదు. ఇంగ్లీష్ జట్టు నిరాశలో కూరుకుపోయిన వేళ మిడ్ ఫీల్డర్ కోల్ పామర్ 73వ నిముషంలో సంచలన గోల్‌తో తమ జట్టుకు తొలి గోల్‌ను అందించాడు. దంతో ఇరు జట్ల స్కోర్లు 1-1తో సమమయ్యాయి. మళ్లీ ఇంగ్లండ్ కమ్‌బ్యాక్ ఇవ్వడంతో స్పెయిన్ కాస్త ఒత్తిడికి గురైంది. అయితే సెకెండ్ హాఫ్ సమయం ముగుస్తున్నప్పటికీ గోల్ మాత్రం ఇరు జట్లు సాధించ లేకపోయాయి. దీంతో పెనాల్టీ షూటౌట్ తప్పదని అంతా భావించారు. కానీ మ్యాచ్ 86వ నిముషంలో ఓయర్జాబల్ సూపర్ గోల్‌తో స్పెయిన్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. స్పెయిన్‌కు ఇది నాలుగో యూరో కప్ టైటిల్ కావడం విశేషం. కాగా 1964, 2008, 2012 యూరో కప్ టైటిల్స్‌ను స్పెయిన్ సొంతం చేసుకుంది.

## రుణ వడ్డీరేట్లు పెంచిన ఎస్‌బిఐ




**న్యూఢిల్లీ, జులై 15:** దేశీయ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిధుల వ్యయం ఆధారిత రుణ వడ్డీరేట్లను పెంచుతున్నట్లు సోమవారం వెల్లడించింది. కొన్ని కాలపరిమితులపై ఎంసిఎల్‌ఆర్‌ను 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. సవరించిన రేట్లు సోమవారం నుంచే అమలయ్యాయి. యేడాది కాలవ్యవధి గత ఎంసిఎల్‌ఆర్‌ను 8.75శాతం నుంచి 8.85శాతానికి, ఆరు నెలల కాలవ్యవధికి 8.65 శాతం నుంచి 8.75 శాతానికి, రెండేళ్లకు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి 8.95శాతం నుంచి 9 శాతానికి ఎస్‌బిఐ పెంచింది. దీంతో ఎంసిఎల్‌ఆర్ ఆధారిత లోన్ల ఇఎంఐలు మరింత భారం కానున్నాయి. ఎస్‌బిఐ ఆటో రుణాలు ఒక సంవత్సరం, వ్యక్తిగత రుణాలు 2 సంవత్సరాల ఎంసిఎల్‌ఆర్‌కు అనుసంధానించి ఉన్నాయి. ఎంసిఎల్‌ఆర్ అనేది ప్రామాణిక రుణ రేటు. నిధుల సేకరణకు బ్యాంకులకు అయ్యే వ్యయం, నిర్వహణ వ్యయం, క్యాష్ రిజర్వు రేషియో (సిఆర్‌ఆర్), కాలపరిమితి, ప్రీమియంలను పరిగణలోకి తీసుకుని ఎంసిఎల్‌ఆర్‌ను లెక్కిస్తారు. బ్యాంకులు ఎంసిఎల్‌ఆర్ కంటే తక్కువకు రుణం అందించే అవకాశం ఉండదు. వివిధ కాలపరిమితులకు ఎంసిఎల్‌ఆర్ వేర్వేరుగా ఉంటుంది. ఎస్‌బిఐ ప్రస్తుతం గృహ రుణాలను ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్స్ ఆధారంగా ఇస్తోంది. దీంట్లో మాత్రం ఎలాంటి సవరణలు చేయలేదు. ప్రస్తుతం ఈ ఇబిఎల్‌ఆర్ 9.15శాతం ప్లస్ సిఆర్‌పి ప్లస్ బిఎస్‌పి వద్ద స్థిరంగా ఉంచింది. ప్రస్తుతం ఎస్‌బిఐ హోంలోన్ వడ్డీరేటు 8.50శాతం నుంచి 9.65శాతం మధ్య కొనసాగుతోంది. సిబిల్ స్కోర్ సహా ఇతర అర్హతలను బట్టి ఇది మారుతుంది.

## బడ్జెట్‌పైనే వేతన జీవుల ఆశలు..

**న్యూఢిల్లీ, జులై 15:** ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్10 (13ఎ) ప్రకా రం వేతన జీవులు మునుపటి సంవత్సరంలో చెల్లించిన ఇంటి అద్దెపై పన్ను మినహాయింపును కోరే అవకాశం ఉంది. వేతనంలో హెచ్‌ఆర్‌ఎ భాగమై ఉంటేనే దీనికి అర్హులు. ఆదాయపు పన్ను నిబంధనలు 1962 లోని రూల్ 2ఎ ప్రకారం హెచ్‌ఆర్‌ఎ మినహాయింపు మొత్తాన్ని నిర్ణయిస్తారు. ప్రస్తుత హెచ్‌ఆర్‌ఎ మినహాయింపు పరిమితిని చాలా కాలం క్రితం నిర్ణయించారు. మెట్రో, మెట్రోయేతర నగరాల్లో అద్దె చెల్లింపులు విపరీతంగా పెరగడం వల్ల ఈ మినహాయింపును ఈ సారి కేంద్ర బడ్జెట్లో క్రమబద్ధీకరించాలని వేతన జీవులు కోరుతున్నారు. ప్రస్తుతం మెట్రో నగరాలైన చెన్నై, ముంబై, కోల్‌కతా, ఢిల్లీలో మూల వేతనంలో 50 శాతంపై హెచ్‌ఆర్‌ఎ మినహాయింపు కోరవచ్చు. బెంగళూరు, అహ్మదాబాద్, పుణె వంటి ఇతర పెద్ద నగరాల్లో ఇది 40శాతంగా కొనసాగుతోంది. అద్దె భారం భారీగా పెరిగిన నేపథ్యంలో 50శాతం పరిమితిని అన్ని నగరాలకు వర్తింపచేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరోవైపు అద్దె చెల్లింపుల నుంచి మూల వేతనంలో 10శాతాన్ని తీసివేయగా వచ్చిన మొత్తాన్ని మినహాయింపు వర్తించే మొత్తం పెరుగుతుంది. వీటితో పాటు కొత్త పన్ను విధానంలోనూ హెచ్‌ఆర్‌ఎ మినహాయింపును అనుమతించాలని కోరుతున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 22న ఆర్థిక సర్వేను సభకు సమర్పిస్తారు. ఈ యేడాది ఎన్నికల సంవత్సరం కావడంతో ఫిబ్రవరి 1న 2024-25కి సంబంధించిన ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. భారత్‌ను ప్రపంచ దేశాలతో పోటీపడేలా ముందుకు నడిపించడమే ఈ సారి తన లక్ష్యమని ప్రధాని మోడీ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో కొత్త బడ్జెట్‌పై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది.




## వాణిజ్యం

### జొమాటో, స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు

**న్యూఢిల్లీ, జులై 15:** ఫుడ్ డెలివరీ యాప్‌లు జొమాటో, స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచాయి. ఢిల్లీ, బెంగళూరు వంటి డిమాండ్ ఉన్న నగరాల్లో ఇకపై రూ.6వసూరు చేయనున్నాయి. ఇప్పటి వరకూ ఈ ఫీజు రూ.5గా ఉంది. దీంతో 20శాతం పెంచినట్లయింది. బెంగళూరులో ప్లాట్‌ఫామ్ ఫీజును స్విగ్గీ రూ.7గా పేర్కొంది. రాయితీ తర్వాత దాన్ని రూ.6కు తగ్గించింది. జొమాటో, స్విగ్గీ ఇలా ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచడం ఇది తొలిసారేమీ కాదు. ఈ రెండు కంపెనీలు ఈ తరహా ఫీజును 2023లో ప్రవేశపెట్టాయి. రూ.2తో దీన్ని ప్రారంభించాయి. క్రమంగా పెంచుతూ వచ్చాయి. ఏప్రిల్‌లో జొమాటో 25శాతం పెంచి రూ.5 చేసింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబై, హైదరాబాద్, లక్నో నగరాలకు ఈ పెంపును




వర్తింపచేసింది. వేగవంతమైన డెలివరీ కోసం ప్రియారిటీ ఫీజు పేరిట జొమాటో ప్రత్యేక రుసుమును కూడా వసూలు చేస్తోంది. ఒక్కో ఆర్డర్‌పై పొందే ఆదాయాన్ని పెంచుకోవడం కోసం ఫుడ్ డెలివరీ యాప్‌లు ఈ ఫీజును ప్రవేశపెట్టాయి. ప్రస్తుతం మార్కెట్లో జొమాటో, స్విగ్గీలదే పైచేయి. ఈ నేపథ్యంలో క్రమపద్ధతిలో ఫీజును పెంచుతూ మార్కెట్ వర్గాల స్పందనను పసిగడుతున్నాయి. తద్వారా ఆదాయంతో పాటు లాభాలను పెంచుకునేందుకు యత్నిస్తున్నాయి. జొమాటో, స్విగ్గీలకు చెందిన క్విక్ కామర్స్ వేదికలైన బ్లింకిట్, ఇన్‌స్టామార్ట్ కూడా హ్యాండ్లింగ్ ఛార్జీల పేరిట ఫీజు వసూలు చేస్తున్నాయి. బెంగళూరులో బ్లింకిట్ ఒక్కో ఆర్డర్‌పై రూ.4, ఇన్‌స్టామార్ట్ రూ.5 వసూలు చేస్తోంది. ఢిల్లీలో ఈ ఛార్జీలు వరుసగా రూ.16, రూ.5గా ఉన్నాయి.

## రిటైల్ డిజిటల్ చెల్లింపులు రూ.584 లక్షల కోట్లు!




**న్యూఢిల్లీ, జులై 15:** దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రిటైల్ డిజిటల్ చెల్లింపు 2030 నాటికి ప్రస్తుతం కంటే రెట్టింపు స్థాయిలో ఏడు లక్షల కోట్ల డాలర్లు అంటే రూ.584.6 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని కెయిర్నె, అమెజాన్ పే సంయుక్త అధ్యయనం పేర్కొంది. 'హౌ అర్బన్ ఇండియాపేస్' పేరుతో విడుదల చేసిన నివేదికలో డిజిటల్ చెల్లింపుల అవకాశాలు వినియోగదారుల కొనుగోళ్ల ధోరణిలో సమగ్ర మార్పులకు ఎలా దారి తీశాయనే అంశాలను పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల పెరుగుదల కారణంగా ఇ-కామర్స్ రంగం 2022లో రూ.6.3 లక్షల కోట్ల నుంచి 2030 నాటికి రూ.6.7 లక్షల కోట్లకు చేరనుంది. డిజిటల్ చెల్లింపుల మద్దతుతో ఈ రంగం యేటా 21 శాతం పెరుగుతుందని అంచనా. గడచిన ఐదేళ్లలోనూ రిటైల్ డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పుంజుకున్నాయి. 2012-18లో రూ.25 లక్షల కోట్ల నుంచి 2023-24లో రూ.300 లక్షల కోట్లకు పెరగడం విశేషం. 2030 నాటికి ఇది రూ.584 లక్షల కోట్లను దాటనుందని నివేదిక అంచనా వేస్తోంది. దీనికి యుపిఐ వ్యవస్థ కీలక మద్దతుగా ఉండనుంది. ముఖ్యంగా కార్డులు, డిజిటల్ వ్యాలెట్ సహా ఇతర సాధనాలు ఎక్కువ వినియోగంలోకి రానున్నాయి. ప్రస్తుతం ఇవి డిజిటల్ లావాదేవీల్లో 10శాతం వాటా కలిగి ఉన్నాయి. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు చిన్న పట్టణాలకు కూడా విస్తరించాయి. ఈ పట్టణాల్లోని ప్రజలు తమ రోజువారీ లావాదేవీల్లో 65శాతం డిజిటల్‌గానే జరుగుతున్నాయని చెబుతున్నారు. పెద్ద నగరాల్లో ఇది 75శాతం వరకు ఉంది.

## శాన్‌స్టార్ రూ.510 కోట్ల సమీకరణ..

**ముంబై, జులై 15:** శాన్‌స్టార్ లిమిటెడ్ ఐపిఒ ఈ నెల 19-23 తేదీల్లో జరగనుంది. రూ.510.15 కోట్లు సమీకరించాలన్నది లక్ష్యం. 4.18 కోట్ల కొత్త షేర్ల జారీ ద్వారా రూ.397.10 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో 1.19 కోట్ల షేర్ల విక్రయం ద్వారా రూ.113.05 కోట్లు సేకరించనుంది. ఈ ఇష్యూకు ధరల శ్రేణి రూ.90-05. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,250తో కనీసం 150 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ.181.55 కోట్లు కంపెనీ తయారీ సామర్థ్యం పెంపునకు కావాల్సి న మూలధన వ్యయం కింద ఉపయోగించుకోనున్నట్లు శాన్‌స్టార్ లిమిటెడ్ తెలిపింది. మరో రూ.100 కోట్లు రుణ చెల్లింపులకు వినియోగించుకోనుంది. మరికొన్ని నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వాడుకోనుంది. అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ మొక్కల ఆధారిత ప్రత్యేక ఉత్పత్తులను తయారుచేస్తోంది. ఆహార పదార్థాల్లో అదనపు రుచి, పోషకాల కోసం కావాల్సి న స్టెబిలైజర్లు, స్వీటెనర్లు, థికెనింగ్ ఏజెంట్లు సహా వివిధ రకాల వస్తువులను అంద చేస్తుంటుంది. మహారాష్ట్రలోని ధూలె, గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో శాన్‌స్టార్ లిమిటెడ్‌కు తయారీ కేంద్రాలున్నాయి. రోజు 1100 టన్నుల తయారీ సామ ర్థ్యం ఉంది. కంపెనీ తమ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా 49 దేశాలకు ఎగుమతి చేస్తోంది. భారత్‌లో 22 రాష్ట్రాల్లో పంపిణీ చేస్తోంది. 2021-22లో రూ.504.40 కోట్లుగా ఉన్న కంపెనీ కార్యకలాపాల ఆదాయం 2023-24 నాటికి రూ.1067.27 కోట్లకు పెరిగింది. అదే సమయంలో పన్నేతర లాభం రూ.15.92 కోట్ల నుంచి రూ.66.77 కోట్లకు చేరింది. ఈ కంపెనీ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ ఎక్స్ఛేంజీల్లో నమోదు కానున్నాయి.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 15:** దేశీయ స్టాక్ మార్కె ట్లు వరుసగా రెండో సెషన్‌లో లాభాలను దక్కించుకున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు, దిగ్గజ రంగాల షేర్లలో కొనుగోళ్లతో సోమవారం ఆద్యంతం సూచీలు లాభాల్లోనే కదలాడాయి. అయితే త్రైమాసిక ఫలితాల సీజను మొదలు కావడంతో పాటు టోకు ద్రవ్యోల్బణ గణాంకాలపై దృష్టిపెట్టిన ఇన్వెస్టర్లు కొంత అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 145.52 పాయింట్ల లాభంతో 80,664.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.50 పాయింట్లు పెరిగి 24,586.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9 పైసలు తగ్గి రూ.83.60గా ముగిసింది. ఐటి మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు రాణించాయి. నిఫ్టీలో ఓఎన్‌జిసి, శ్రీరామ్‌ఫైనాన్స్, ఎస్‌బిఐలైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఏసియన్ పెయింట్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14